వనిత గత వారంరోజుల్లో విశేషాలు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

అమరావతి

: fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR,VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

18-8-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 199, పేజీలు : 12 వెల : 6.50


## మహారాష్ట్రలో ప్యాసింజర్, గూడ్స్ రైలు ఢీ, 50 మందికి గాయాలు

9లో

## బీహార్ మంత్రుల్లో 72% నేరచరితులే



## హామీలిచ్చినా గెలవని నేతలు


### 'ఉచితా'లపై సుప్రీం సిజె ఎన్వీ రమణ ఆసక్తికర వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** రాజకీయ పార్టీలు ఇచ్చే ఉచిత హామీల కిందకు ఏం వస్తాయి, ఏం రావో తేల్చడం చాలా కష్టంగా మారుతోందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు హామీలు ఇవ్వకుండా అడ్డుకోలేమని తెలిపింది. ఈ ఉచిత హామీల అంశాన్ని తేల్చేందుకు ఓ కమిటీ వేయాలనుకుంటున్నట్లు వెల్లడించింది. ఎన్నికల ప్రయోజనాల కోసం ఓటర్లకు ఉచితాలను పంపిణీ చేయడానికి పార్టీలు చేస్తున్న ప్రయత్నాలను నియంత్రించాలంటూ న్యాయవాది అశ్వినీకుమార్ ఉపాధ్యాయ్ వేసిన పిటిషన్‌పై సిజెఐ జస్టిస్ ఎన్.వి.రమణ నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రాజకీయ పార్టీలు ఉచిత హామీలు ఇవ్వకుండా మేం అడ్డుకోలేం. అయితే ఉచిత హామీలు ≫2

## వ్యవసాయ రుణాలపై వడ్డీరాయితీ

### కేంద్ర కేబినెట్ నిర్ణయం

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** స్వల్పకాలిక వ్యవసాయ రుణాలపై వడ్డీరాయితీ పునరుద్ధరించాలని కేంద్ర కేబినెట్‌నిర్ణయించింది. రూ.3 లక్షల వరకూ ఉన్న రుణాలపై 1.5 శాతం చొప్పున రాయితీ ఇవ్వనున్నారు. ఈ రాయితీ మొత్తాన్ని రుణాలు జారీచేసే ఆర్థికసంస్థలకు కేంద్రం చెల్లిస్తుంది. ప్రధానిమోడీ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈమేరకు నిర్ణయించారు. కేంద్ర మంత్రి అనురాగ్‌ఠాకూర్ కేబినెట్ నిర్ణయాలను వివరించారు. వడ్డీరాయితీ నిర్ణయం వల్ల వ్యవసాయ రంగానికి రుణలభ్యత పెరుగుతుందని కేంద్రం వివరించింది. 2022:23నుంచి 2024:25 ఆర్థికసంవత్సరాలకుగాను ఈస్కీం వర్తిస్తుందని తెలిపింది. దీనివల్ల రూ.34,856 కోట్లు కేంద్రంపై భారం పడుతుందని వెల్లడించింది. ప్రభుత్వ, ప్రైవేటురంగ బ్యాంకులు స్మాల్‌ఫైనాన్స్ రీజినల్‌రూరల్ బ్యాంకులు, సహకార ప్రాథమిక పరపతి సంఘాలకు ఈ వడ్డీరాయితీ వరిస్తుందని కేంద్రం వెల్లడించింది. రైతులు తీసుకునే స్వల్పకాలిక రుణాలకు ఎప్పటిలాగనే నాలుగుశాతం వడ్డీ వర్తిస్తుంది. ఇక కొవిడ్‌కారణంగా దెబ్బతిన్న ఆతిథ్య రంగానికి ఊతమిచ్చేందుకు కేబినెట్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆతిథ్యం అనుబంధ రంగాల్లో సేవలందిస్తున్న సంస్థలకు అత్యవసర రుణహామీ స్కీం ప్రకటించింది. ఇసిఎల్‌జిఎస్‌గా ఉన్న ఈస్కీంకింద అందిస్తున్న రూ.4.5 లక్షల కోట్లకు మరో రూ.50 వేలకోట్లు అదనంగా కేటాయించింది. ఈ మొత్తం కేవలం ఆతిథ్య రంగానికే కేటాయించింది. ఇప్పటివరకూ అత్యవసర రుణపథకం కింద రూ.3.67 లక్షలకోట్లు మంజూరుచేసినట్లు కేంద్రం తెలిపింది.



## కరోనా సమాచారం

| | |
|---|---|
| **ప్రపంచంలో** | |
| మొత్తం బాధితులు | 59.73 కోట్లు |
| మరణాలు | 64.60 లక్షలు |
| **దేశంలో** | |
| తాజా కేసులు | 9,062 |
| మరణాలు | 36 |
| **తెలంగాణలో** | |
| తాజా కేసులు | 507 |
| మృతులు | 0 |

## ఆరోగ్యశ్రీ పరిధిలోకి

# మరో 754 చికిత్సలు

- వైద్యఆరోగ్య శాఖపై సమీక్ష నిర్వహించిన సిఎం జగన్
- ప్రస్తుతం ఆరోగ్యశ్రీ పరిధిలో 3,118 చికిత్సా విధానాలు
- గ్రామాల్లో ఇంటి ముంగిటకే వైద్య సేవలు

**విజయవాడ,ఆగస్టు 17.ప్రభాతవార్త ప్రతినిధి:** ఆరోగ్యశ్రీపరిధిలోకి కొత్తగా 754 ప్రొసీజర్లు (చికిత్సా విధానాలు) అదనంగా చేరుస్తున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.దీంతో మొత్తంగా ఆరోగ్యశ్రీ కింద 3,118 చికిత్సా విధానాలు అందుబాటులోకి వస్తాయన్నారు.ఇకపై కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్లు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు వ్యవహరించాలన్నారు. బుధవారం వైద్యఆరోగ్యశాఖపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తాడేపల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయంలో కీలక సమీక్షను నిర్వహించారు..ఆరోగ్యశ్రీ నమునా శిబిరాలను సీఎం జగన్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థలో ఫ్యామిలీ డాక్టర్ విధానం అమలులో ఉంది కాబట్టి క్యాన్సర్‌ను గుర్తించడం సులువు అవుతుందన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసే 16 వైద్యకళాశాలతో కలిపి మొత్తం 27 మెడికల్ కాలేజీల్లోను క్యాన్సర్ నివారణరు రెండేసీ చొప్పున లైనాక్ మిషన్ ఉండే విధంగా ఉండేలా బ్లూప్రింట్ సిద్ధం చేయాలన్నారు.వీటితో పాటుగా పార్వతీపురం మన్యం జిల్లాలో వైద్య కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా కార్యక్రమాలతో పాటుగా గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి ముంగిటికి వైద్యసేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.చరిత్రలో ఎన్నడులేని రీతిలో ఆరోగ్యశ్రీ కార్యక్రమం కింద ఏడాదికి రూ.నాలుగువేల కోట్లు వ్యయం చేసి వైద్యరంగంలో అనుహ్యామార్పులు తీసుకుని వచ్చామన్నారు. ఆరోగ్యశ్రీ కింద ప్రతి నెలా రూ.270 కోట్లు వరకు వ్యయం చేస్తున్నామన్నారు.

ఆరోగ్య ఆసరా కింద నెలకు కనీసంగా రూ.37కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు,ఆరోగ్యశ్రీ పరిధిలో ఆరోగ్యమిత్రలు బాధ్యతగా వ్యవహరించాలన్నారు, నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో వారికి కేటాయించిన శిబిరాల్లో కచ్చితంగా ఉండి పథకం పరిధిలో నమోదులు సరిగ్గా చేయాలన్నారు.సేవల అందుతున్న తీరు పరిశీలన చేయాలన్నారు. ఆస్పత్రుల్లో జరిగే ఈ ఏ ప్రసవానికైనా తల్లికి రూ.5వేలు ఆరోగ్య ఆసరా కింద ఇస్తామన్నారు.సహజ ప్రసవమైనా, సిజెరియనైనా తల్లి సంరక్షణ కోసం ఈ మొత్తం ఇస్తామన్నారు. నాడు,నేడు కార్యక్రమం కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బోధనాస్పత్రుల వరకు అభివృద్ధి చేపట్టామన్నారు. దాదాపు 13వేల గ్రామీణ/పట్టణ ప్రాంత క్లినిక్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ఈ విలేజీ/అర్బన్ క్లినిక్ ప్రతి ఇంటికి కూతవేటు దూరంలో ఉంటాయన్నారు. అవసరమైన అన్ని వైద్యపరీక్షలు జరుగుతాయన్నారు. 24గంటలు పాటు పనిచేసే ఈ క్లినిక్‌లో అత్యవసర మందులు అందుబాటులో ఉంటాయన్నారు. అత్యవసర సమయాల్లో సైతం ముందస్తు ప్రాథమిక వైద్యం లభించడమే కాకుండా ఇవి రిఫరల్ ఆస్పత్రులుగా ఉంటాయన్నారు.

సమీప ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు(పిహెచ్‌సి) వైద్యులు నిరంతరం వీటిని పర్యవేక్షిస్తారన్నారు. ఆరోగ్యశ్రీలో మరింత సులువుగా వైద్యసేవలు పొందడం గురించి ఎక్కడిక్కడ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఆరోగ్యశ్రీ కింద చికిత్సల సంఖ్యను గణనీయంగా పెంచామన్నారు. ≫2



## వాసవి 'రియల్'పై ఐటి దాడులు

### ఎపి, తెలంగాణలో 40 బృందాలతో సోదాలు

### తెల్లవారు జామునుంచే రంగంలోకి అధికారులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు17:** వాసవి రియల్ ఎస్టేట్ గ్రూప్‌పై ఆదాయ పన్ను శాఖ దాడులు నిర్వహించింది. ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలలో ఏకకాలంలో 40 చోట్ల సోదాలు చేశారు. బంజారాహిల్స్‌లోని వాసవి గ్రూప్ ప్రధాన కార్యాలయంతో పాటు నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఐటీ దాడులు కొనసాగాయి. వాసవి కన్‌స్ట్రక్షన్స్, వాసవి గ్రూప్ ఆఫ్ వెంచర్స్ ప్రధాన కార్యాలయాల్లో 20 మంది ఐటీ అధికారులు సోదాల్లో పొల్గొన్నట్టు అధికారులు తెలిపారు. వాసవి గ్రూప్ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ల ఇళ్లలో, సంస్థ ప్రధాన కార్యాలయం, అనుబంధ కార్యాలయాల్లోనూ ఆదాయపన్ను శాఖ సోదాలు చేసింది. వాసవి రియాలిటీ, వాసవి నిర్మాణ్, వాసవి ఇన్‌ఫ్రా,శ్రీముఖ సంస్థల కార్యాలయాల్లో తెల్లవారుజామున 5 గంటల నుంచే ఐటీ శాఖ దాడులు జరిపింది. వాసవీ గ్రూప్ భారీగా నిర్మాణాలు చేపడుతూ పన్నులు ఎగవేసినట్లు ఐటీశాఖ అను ≫2



బుధవారం నెల్లూరు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రసంగిస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

## రైతులకు అండగా జగన్ సర్కార్

### వైఎస్ కుటుంబానికి వ్యవసాయంతో విడదీయరాని బంధం: మంత్రి కె గోవర్ధన్ రెడ్డి

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా వుంటోందని.. వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతోందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్‌ప్రాసెసింగ్‌శాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ వ్యవసాయ కళాశాలలు..వ్యవసాయ పరిశోధనాకేంద్రాలు..కృషి విజ్ఞానకేంద్రాలలో రూ. 36 కోట్ల రూపాయలతో నిర్మించిన 13 నూతన భవనాలను మంత్రి బుధవారం నెల్లూరులోని వ్యవసాయ పరిశోధనాస్థానంనుండి వర్చువల్ విధానంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ కుటుంబానికి వ్యవసాయ రంగానికి విడదీయరాని అనుబంధం వుందన్నారు. నాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి..నేటి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు.

రాజశేఖర్‌రెడ్డి అమలులోకి తీసుకొచ్చిన జలయజ్ఞం సత్ఫలితాలిస్తోందన్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి రాజు మంచివాడైతే ప్రకృతి సహకరిస్తుందనికి నేటి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వమే నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి తీసుకున్న విధానపరమైన నిర్ణయాల వల్ల దేశంలో 31వ స్థానంలో వున్న ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నేడు 11వ స్థానానికి చేరుకుందన్న మంత్రి ≫2

## వ్యాపారులపై పెరిగిన వేధింపులు

### రాష్ట్రంలో వాణిజ్యం కుదేలు

### జగరోనా వైరస్‌కి త్వరలో వ్యాక్సిన్: లోకేష్



బుధవారం టిడిపి వాణిజ్యవిభాగం ఆత్మీయ సమావేశంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు లోకేష్

**అమరావతి, ఆగస్టు 17, ప్రభాతవార్త:** సిఎం జగన్‌రెడ్డి పాలనలో ప్రజలపై బాదుడే బాదుడని, అలాగే వ్యాపారస్తులపై వీరబాధుడు బాదారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు..బుధవారం విజయవాడలో టిడిపి వాణిజ్య విభాగం ప్రధాన సమావేశం నిర్వహించారు.. ఈసందర్భంగా అనూహ్యంగా హాజరైన వ్యాపారుల నుద్దేశించి నారా లోకేష్ మాట్లాడారు. రాష్ట్రంలో వ్యాపారులు కరోనాను తట్టుకుని నిలబడ్డారని అయితే, జగరోనాకి దొరికిపోయారన్నారు.. రాష్ట్రంలో జగరోనా వైరస్ దెబ్బకు వ్యాపారాలు అన్నీదెబ్బతిన్నాయన్నారు. చంద్రబాబు సిఎంగా ఉన్న కాలంలో వ్యాపారస్థులకు రెడ్ కార్పెట్ వేశారని అన్నారు.. ప్రస్తుతం సిఎం జగన్‌రెడ్డి పాలన ఎంటో తెలుసా అని పేర్కొంటే ఆయన మాత్రమే బాగుండాలి ఆయన చుట్టూ ఉన్ననలుగురు బాగుపడాలని.. విజయసాయిరెడ్డి, సజ్జలరెడ్డి, పెద్దిరెడ్డి, సుబ్బారెడ్డి బాగుంటే చాలు అని అనుకుంటున్నారని దుయ్యబట్టారు.. రాష్ట్రంలో టిడిఎ పాలనలో 39,450 పరిశ్రమలు వాటిద్వారా 5,13,351 ఉద్యోగాలు, ఐటి శాఖ ద్వారా 30,428 ఉద్యోగాలు వచ్చాయన్నారు.. అడ్వాన్స్ స్టేజ్‌లో ఉన్న 137 కంపెనీల ద్వారా 2,78,586 ఉద్యోగాలు రాబోతున్నాయని వైఎస్సార్సీ ప్రభుత్వమే శాసన మండలిలో అధికారికంగా చెప్పిందన్నారు. ప్రెసిడెంట్ మెడల్, బూమ్‌బూమ్, గోల్డ్‌మెడల్ కంపెనీలు జగన్ బ్రాండ్‌లు అయితే, ఐటి కంపెనీలు, ఆటో మొబైల్ కంపెనీలు చంద్రబాబు బ్రాండ్లు అని అన్నారు.. మేం బాగుండాలి, అందరూ బాగుండాలి అనేదే తమ పాలసీ అన్నారు. జగన్‌రెడ్డి టెన్త్‌పాస్, డిగ్రీ ఫెయిల్ ఆ తెలివితేటలు తట్టుకోలేక కంపెనీలు అన్ని ఇతర రాష్ట్రాలకే క్యూకడుతున్నాయని అన్నారు.. ఇక రాష్ట్రంలో వ్యాపారస్థుల పరిస్థితి దారుణంగా ఉందని, వైఎస్సార్సీ నేతల బెదిరింపులు, వేధింపులు, వాటాల దెబ్బకి వ్యాపారస్తులు అందూ ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారని అన్నారు.. సిఎం జగన్ ముఖంచూసి రాష్ట్రానికి ఒక్క కంపెనీ కూడ రాలేదని, ఇపుడు ఆయన రిబ్బన్ కటింగ్ చేస్తున్న వన్నీ టిడిపి పాలన హయాంలో వచ్చినవే అన్నారు.. విద్యుత్ చార్జీలపై వీరబాదుడు, చెత్తపన్ను వీరబాదుడు, బోర్డు పన్ను, బాత్‌రూమ్ పన్ను, పైగా వేధింపులు ఇక వ్యాపారాలు చేసేది ఎలా అన్నారు.. వైఎస్సార్సీ పాలనలో అన్నిరంగాలు దెబ్బతిన్నాయన్నారు..

చిరువ్యాపారులు, ఆక్వా, పౌల్ట్రీ, ఆటోనగర్లు, బెల్లం వ్యాపారులు, నిర్మాణ రంగం ఇలా చెప్పుకుంటూ పోతే ఎవరూ మిగలలేదని అందరూ జగన్‌రెడ్డి బాధితులే అన్నారు.. ఇసుక పాలసీని మార్చి భవన నిర్మాణ రంగాన్ని, దానికి అనుబంధంగా ఉన్న 130కి పైగా వ్యావస్థలను అస్తవ్యస్థం చేసేశారని విమర్శించారు.. అనాలోచిత విధానాలతో విద్యుత్: కోతలు ఆరంభించి పరిశ్రమలకు పవర్‌హాలిడే ప్రకటించేసేలా చేశారన్నారు. టిడిపి పాలనలో ఆక్వారంగం నెంబర్ 1 స్థానంలో ఉందని, ఇపుడు వైఎస్సార్సీ పాలనలో ఆక్వారంగం కూడ సంక్షోభంలో పడిందన్నారు.. విద్యుత్ చార్జీల పెంపు, ఫీడ్ ధర అధికం కావటం రొయ్యల ధర తగ్గిపోవటంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఆక్వా హాలిడే ప్రకటించే పరిస్థితి దుస్థితి వచ్చిందన్నారు.. కాగా చంద్రబాబుపాలనలో ఆక్వా రంగాన్ని ఆదుకునేందుకు విద్యుత్ సబ్సిడీలు ఇచ్చారని, ఉచితంగా ట్రాన్స్‌ఫార్మర్లు అందజేశారని అన్నారు.. వేలాది మందికి ఉపాధి కల్పించే ఆటోనగర్లను కొట్టేయటానికి వైఎస్సార్సీ నేతలు స్కెచ్ వేశారని అన్నారు. దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన ఇండస్ట్రియల్ ఎస్టేట్స్, ఆటోనగర్లు, ప్రస్తుతం జనావాసాల మధ్యలోకి వచ్చి కాలుష్య కారకాలుగా మారాయని, వాటిని ఊరికి దూరంగా తరలిస్తామనటంలో పెద్ద కుట్ర ఉందన్నారు. ఆభూములను ఉడా పరిధిలోకి తెచ్చి ఆవాస ప్రాంతాలుగా, వాణిజ్య సముదాయాలుగా అభివృద్ధి ≫2

# విశాఖలో ఆగని హత్యలు

- సైకో కిల్లర్ దారుణాలు మరువక ముందే మరో హత్య
- ఉషోదయ జంక్షన్ వద్ద రౌడీషీటర్ హతం
- హతుడు కాకినాడ రౌడీషీటర్ అనిల్‌గా గుర్తింపు
- పోలీసుల అదుపులో నిందితుడు శ్యామ్!
- మరో ముగ్గురి ప్రమేయం? ఎంవిపి పోలీసుల దర్యాప్తు



హత్యకు గురైన రౌడీషీటర్ అనిల్ (ఫైల్)



నేరస్తుడు శ్యామ్ (ఫైల్)

**విశాఖ క్రైమ్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** అందమైన నగరం.. ప్రశాంతతకు నిలయంగా చెప్పుకొనే విశాఖకు ఒక్కసారైనా రావాలని అభిలాషించే వాళ్ల ప్రస్తుత పరిస్థితుల నేపధ్యంలో వారి అభిప్రాయాన్ని మార్చుకొంటున్నారు. హత్యలతో ప్రతిరోజు రక్తం ఏరులై పారడంతో విశాఖలో భయానక వాతావరణం నెలకొంటుంది. పోలీసుల ఆలోచనలకు అందకుండా నేరస్తులు ఇట్టే నేరాలకు పాల్పడుతూ ఖాకీలకు నిద్ర లేకుండా చేస్తున్నారు. కొన్ని రోజులుగా జరిగిన సైకో హత్యలను పోలీసులు చేధించిన కొన్ని గంటల వ్యవధిలోనే నగరంలో ఓ రౌడీ షీటర్‌ను అత్యంత దారుణంగా కత్తులతో గొంతు కోసి హత్య చేశారు. దీంతో మరో సారి పోలీసులు ఉరుకులు పరుగులు పెట్టారు. స్థానికుల సమాచారం మేరకు ఎంవిపి పోలీస్‌స్టేషన్ పరిధి, ఉషోదయ జంక్షన్, అనుపమ బార్‌కు బుధవారం మధ్యాహ్నం అప్పుఘర్‌కు చెందిన ఓ వ్యక్తితో పాటుగా మరో నలుగురు కలిసి మద్యం సేవించారు. అప్పటివరకు బాగానే ఉన్న వాళ్ళ మధ్య ఏం జరిగిందో తెలియదు గానీ అందరూ మద్యం సేవించి బయటకు వచ్చిన తర్వాత వారిలో నలుగురు కలిసి అప్పుఘర్‌కి చెందిన వ్యక్తిపై కత్తులతో దాడి చేసి గొంతు కోసి పరారయ్యారు. రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతూ ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.

సమాచారం అందుకొన్న పోలీసులు క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌తో సంఘటన స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు. ఇదిలా వుండగా హతుడు కాకినాడలో రౌడీషీట్ కల్గిన అనిల్‌గా గుర్తించారు. ప్రధాన నిందితుడు శ్యామ్‌గా కనుగొన్నారు? మిగిలిన ముగ్గురు నిందితుల వివరాలతోపాటుగా హత్యకు గల కారణా ≫2

## పిల్లల అక్రమ రవాణాపై విచారణ సెప్టెంబర్ 14కు వాయిదా 2లో



ప్రకాశం బ్యారేజీ వద్ద పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ

## 'ప్రకాశం'వద్ద కృష్ణమ్మ పరవళ్లు

### పులిచింతల నుంచి దిగువకు నీరు

**విజయవాడ,ఆగస్టు 17,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణా నది వరద ప్రవాహ ఉధృతి బుధవారం కుడా కొనసాగుతుంది. ప్రకాశం బ్యారేజీ ఇన్‌ఫ్లో 3.15లక్షల క్యూసెక్కులుగా నమోదైంది.దీంతో బ్యారేజీ వద్ద నిండుకుండలా కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతొంది.పులిచింతల ప్రాజెక్టుకు వరద ప్రవాహం పెరుగుతొంది. నాగార్జునసాగర్ నుంచి 3.42 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.

ప్రాజెక్ట్ దిగువ ప్రాంతా ప్రజలను అధికారులు అప్రమత్తం చేసారు,పల్నాడు జిల్లా అచ్చంపేట వద్ద పులిచింతల ప్రాజెక్టుకు వరద ప్రవాహం పెరిగింది. ఎగువ నుంచి భారీ స్థాయిలో వరద వచ్చి చేరుతుంది. ఎగువన నాగార్జునసాగర్ నుంచి 3.42లక్షల క్యూసెక్కుల వరద పులిచింతల ప్రాజెక్టుకు వచ్చి చేరుతుంది.

దీంతో 13 గేట్లు ఎత్తి దిగువకు నీరు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్ దిగువన నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసారు.దీంతో ప్రకాశం బ్యారేజీ వద్దకు వరద నీరు వచ్చి చేరుతుంది.ప్రాజెక్ట్ గేట్లు నీరు దిగువకు విడుదలకు వీలుగా ఎత్తి ఉంచు తున్నారు. ఇరిగేషన్ అధికారుల సమాచారాన్ని అనుసరించి వంశధార-నాగవళి నదుల వరద ప్రవాహం పెరిగింది, గోట్టా బ్యారేజీ వద్ద జౌట్ ఫ్లో 30,712 క్యూసెక్కులుగా ఉంది.




బుధవారం న్యూఢిల్లీలో భారత్ వ్యాక్సిన్ పురోగతిపై అంతర్జాతీయ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

# స్థానిక సంస్థలకు రూ.379కోట్లు విడుదల

**విజయవాడ, ఆగస్టు17, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.379 కోట్ల నిదుల మంజూరయ్యాయి. కేంద్రం నుంచి 2021-22 సంవత్సరానికి రెండో విడుతలో వచ్చిన ఈ నిధులు వారం.పది రోజుల్లో పంచాయతీల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.379 కోట్లు వచ్చాయి. ఇందులో నుంచి జిల్లా, మండల పరిషత్‌లకు చెరో 15శాతం,మిగిలిన 70శాతం నిధులను జనభా ఆధారంగా గ్రామపంచాయతీలకు కేటాయించారు. కేంద్రంనుంచి 2021-22 ఆర్థిక సంవత్సరానికి రెండో విడుతలో వచ్చిన ఈ నిధులన్ని నేరుగా ఆయా పంచాయతీ బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని అధికారులకు తెలిపారు. ఆర్థిక సంఘం నిధులకుసంబంధించి పంచాయతీల పేరిట ప్రత్యేకంగా బ్యాంకు ఖాతాలు తెరిచాక నిధులు జమ కావడం ఇదే మొదటిసారి అవుతుంది. గతంలో 14,15 ఆర్థిక సంఘాల నిధుల్లో నుంచి రెండు విడుతల్లో దాదాపు రూ.1,245 కోట్లును రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు బకాయిలు కింద డిస్కంలకు సర్దుబాటు చేసినట్లు సమాచారం. ఇంతకు ముందు పంచాయతీఖాతాలు రాష్ట్ర ఆర్థికశాఖ ఆధ్వర్యంలోని సమగ్ర ఆర్థిక నిర్వహణ వ్యవస్థకి అనుసంధానించి ఉండేవి. దాంతో గ్రామాల్లో ఆర్థిక సంఘం నిధులతో పూర్తి చేసిన పనులకు బిల్లులు ఇవ్వడానికి ఎదురు చూడాల్సి వచ్చేది.ఇకపై ఆసమస్య తలెత్తేఅవకాశం ఉండదంటున్నారు.

# బిజెపి పార్లమెంటరీ బోర్డుప్రక్షాళన

## గడ్కరీ, యోగి ఔట్, యెడియూరప్ప ఇన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** బిజెపి పార్లమెంటరీ పార్టీ బోర్డును అధ్యక్షుడు జెపినడ్డా ప్రక్షాళన చేసారు. ప్రధాని నరేంద్రమోడీ, అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్‌లు బోర్డులో యధాతథంగా కొనసాగుతుంటే బుధవారం జరిగినప్రక్షాళనలో కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యెడియూరప్పను తీసుకున్నారు. ఇప్పటివరకూ పార్లమెంటరీ బోర్డులో ఉన్న నితిన్‌గడ్కరీ స్థానంలో కర్ణాటక మాజీ సిఎంను తీసుకున్నారు. మధ్యప్రదేశ్‌ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్‌ను కూడా తప్పించారు. గడ్కరీని తొలగించేందుకు ప్రత్యేకకారణం కూడా ఉంది. ఆయన అంతకుముందు పార్టీ అధ్యక్షుడుగా కూడా పనిచేసారు. మరో ఇద్దరు మాజీ అధ్యక్షులు హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌లు కూడా సభ్యులుగాకొనసాగుతున్నారు. బోర్డులో ఐదు ఖాళీలున్నాయి. సీనియర్ నాయకులు అరుణ్‌జైట్లీ, సుష్మ స్వరాజ్, అనంత్‌కుమార్‌లు మృతిచెందడం, వెంకయ్యనాయుడిని దేశ ఉపరాష్ట్రపతిగా ఎన్నుకోవడం,కర్ణాటక గవర్నర్‌గా తావర్‌చంద్ గెహ్లోత్‌ను నియమించడంతో ఐదు ఖాళీలు వచ్చాయి. 11 మంది సభ్యులున్న పార్లమెంటరీ బోర్డు 2014నుంచి పునరుద్ధరణజరగలేదు.

# మరో 754 చికిత్సలు

≫వైద్య ఆరోగ్య సేవల విషయంలో క్షేత్రస్థాయి సిబ్బంది కూడా ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తే సత్ఫలితాలు సాధించొచ్చన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది ఆరోగ్యశ్రీ రోగులకు అందుతున్న వైద్యంపై ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటూండాలన్నారు. పూర్తిస్థాయిలో పర్యవేక్షణ కొనసాగించాలని చెప్పారు. దీనివల్ల పేద రోగులకు మెరుగైన వైద్యం అందే అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. ఆరోగ్యశ్రీ పథకం కోసం దరఖాస్తు చేసుకున్న ఆసుపత్రులకు అనుమతులు ఇచ్చే విషయంలో చాలా జాగ్రత్తగా వుండాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని సౌకర్యాలు, సిబ్బంది ఉంటేనే అనుమతులు ఇవ్వాలని చెప్పారు. ఆరోగ్యశ్రీ కేసులకు చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నాయో లేదో చూసే ఆడిట్ కూడా ఎప్పటికప్పుడు పూర్తిస్థాయిలో జరగాలని చెప్పారు. ఆరోగ్యశ్రీ పథకంలో ఇబ్బందులు ఎదురయితే ప్రభుత్వం దృష్టికి రోగులు తీసుకొచ్చేలా మనం టోల్ ఫ్రీ నంబరును అందుబాటులోకి తీసుకొచ్చామని, ఈ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్న ఆసుపత్రుల ఆవరణలో అక్కడ అందే ఆరోగ్యశ్రీ వైద్య సేవల వివరాలను అందరికి కనిపించేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఇవే బోర్డులు ఆ ఆసుపత్రి పరిధిలోని సచివాలయంలో కూడా కనిపించేలా ఏర్పాట్లు చేయాలన్నారు.

అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. సహజ కాన్పులను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, కాన్పులకు కూడా ఆరోగ్యశ్రీ వర్తిస్తోంది. కాబట్టి ప్రభుత్వ వైద్యశాలలకు ఇది ఎంతగానో దోహదం అవుతుందని తెలిపారు. ఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందాక రికవరీ పిరియడ్ లోపే మళ్లీ అనారోగ్య సమస్య వస్తే ఆ రోగికి ఆరోగ్యశ్రీ కిందే మళ్లీ వైద్యం అందాలని చెప్పారు. సిబ్బంది మొత్తం చిత్తశుద్ధితో పనిచేస్తేనే ప్రభుత్వ ఆశయాలు నెరవేరతాయని పేర్కొన్నారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో జీఎంసీ, డబ్ల్యూహెచ్‌ఓ ప్రమాణాలున్న మందులు ఇస్తున్నామన్నారు.భారీ మార్పులను ఆశించి,దానికి అనుగుణంగా లక్ష్యాలు పెట్టుకున్నామన్నారు.అందుకే విద్య,వైద్య సహ కీలకరంగాలను అత్యంత సీరియస్‌గా తీసుకుంటున్నాన్నారు. అనుభవం.సమర్థత ఉన్న అధికారులకు ఆయా శాఖలను అప్పగించామన్నారు.ఒర ముఖ్యమంత్రిగా తాను లక్ష్యాలను నిర్దేశిస్తానన్నారువాటిని సీరియస్‌గా తీసుకుని ఆ లక్ష్యాలను అందుకునేందుకు యజ్ఞంలా అధికారులు పనిచేయాలన్నారు.శాఖాధిపతులు వారి కింద పనిచేస్తున్న సిబ్బంది లక్ష్యాలను సవాళ్ళుగా స్వీకరించాలన్నారు.

ఆశించిన మార్పుల సాధనకు లక్ష్యాలు చేరుకోవడాని అధికారులతో పాటు సిబ్బంది సీరియస్‌గా పనిచేయాలన్నారు.ఆస్పత్రుల్లో నాడు,నేడు కార్యక్రమం కింద మనం చేస్తున్న అబివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా పూర్తి కావాలన్నారు.రూ.16000కోట్లుతో చేపట్టిన ఈ పనులన్ని వేగవంతంగా ముందుకు సాగాలన్నారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న 16 వైద్యకళాశాలలకుగాను 8 కళాశాలలకు భూసేకరణ పూర్తయిందని అధికారులు సీఎం జగన్‌కు ఈ సమావేశంలో వివరించారు.ఆరు చోట్ల వైద్యకళాశాలల నిర్మాణం జోరుగా జరుగుతున్నట్లు అధికారుల సమాచారాన్ని అనుసరించి సీఎం జగన్మోహనరెడ్డి వెల్లడించారు.రాష్ట్రంలో విలేజ్ క్లినిక్కులన్ని నిర్మాణం పూర్తి చేసుకుని అందుబాటులోకి రావాలన్నారు..వైఎస్ ్ఆర్ హెల్త్ క్లినిక్కుల వైపు చూడగానే ఇది ఆస్పత్రి అనే భావన కలగాలన్నారు.ఈ క్లినిక్కులకు అవసరమైన నిధులన్నింటిని వెంటనే విడుదల చేయాలన్నారు.గతంలో ప్రభుత్వాస్పత్రుల్లో మందులు తీసుకోవాలంటే భయంగా ఉండేదని సీఎం జగన్ అన్నారు.అవి నాసిరకంగా ఉండేవన్నారు, అప్పట్లో 230 రకాల మందులు నాసి రకానికి ఉండేవన్నారు. అయితే గుడ్ మానుఫాక్చరింగ్ ప్రాక్టీస్ ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలకు అనుగుణంగా వాటిని అందుబాటులో ఉంచామన్నారు.

నాకే కాదు,ప్రధాని స్థానంలో ఉన్న వారు సైతం మన ప్రభుత్వాస్పత్రికి వస్తే మంచి మందులు దొరుకుతాయని గర్వంగా చెబుతానన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రజలు ధైర్యంగా ప్రభుత్వాస్పత్రికి వెళ్ళవచ్చునన్నారు. ఇప్పుడున్న ఎన్ఈబీఎల్ ల్యాబులు నాలుగు నుంచి ఆరుకు పెంచామన్నారు,.మూడు ప్రాంతీయ డ్రగ్‌స్టోర్లు ఏర్పాటుకు నిధులు మంజూరు చేసామన్నారు. ప్రస్తుతం అవి నిర్మాణంలో ఉన్నాయన్నారు. విశాఖ, తిరుపతి,గుంటూరులో క్యాన్సర్ నివారణపై సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పెట్టాలన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని తమ ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు.అందులో భాగంగానే దేశంలోనే ఎక్కడా లేని రీతిలో వైద్యఆరోగ్యంలో విప్లవాత్మక మార్పులను తీసుకుని వచ్చామన్నాంఈ సమీక్షా సమావేశానికి వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజనీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమీర్‌శర్మ, ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి ఎంటీ కృష్ణబాబు ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి జీఎస్ నవీన్‌కుమార్,వైద్య ఆరోగ్యశాఖ డ్రగ్స్ డైరెక్టర్ రవిశంకర్,వైద్యవిధాన పరిషత్ కమీషనర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్,డాక్టర్ వైఎస్సార్ ఏహెచ్‌సీటీ అడిషనల్ సీఈవో ఎంఎన్ హరీంద్రప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




ఆరోగ్యశ్రీ నమూనా శిబిరాలను పరిశీలిస్తున్న సీఎం జగన్

# ఆగని హత్యలు

≫లపై ఎంవిపి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**పాత కక్షలే కారణాలు!**

ఎంవిపి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం హత్యకు గురైన రౌడీషీటర్ అనిల్‌ను పాతకక్షల కారణంగా హత్య చేసినట్టు తెలుస్తోంది. హతుడు అనిల్ కాకినాడలో డ్రైవర్‌గా పనిచేస్తూ కొన్నాళ్ల క్రితం భార్య ఇద్దరు పిల్లలతో విశాఖలోని అప్పుగర్ ప్రాంతానికి వచ్చాడు. కాకినాడలో అనిల్‌పై రౌడీ షీట్ ఉంది. ఇదిలా వుండగా రెండేళ్ల క్రితం అదే ప్రాంతానికి చెందిన ఓ స్కూల్ బస్‌కి డ్రైవర్‌గా పనిచేస్తున్న శ్యామ్‌కి అనిల్‌కి మధ్య గొడవలు జరిగినట్టు తెలిసింది. దాంతో శ్యామ్ పాత కక్షల కారణంగా అనిల్‌కళ్ళల్లో కారం కొట్టి హత్యాయత్నానికి పాల్పడినట్టు తెలిసింది. ఆ తర్వాత పాత గొడవలు మరిచిపోయి తనతో కలిసిపోవాలని అనిల్‌ను శ్యామ్ కోరగా ఇద్దరు స్నేహితులుగా చెట్టాపట్టాల్ వేసుకొని తిరిగినట్టు సమాచారం. ఇదిలా వుండగా మంగళవారం శ్యామ్ స్నేహితులతో అనిల్ గొడవ పడి వాళ్లను కొట్టినట్టు తెలుస్తోంది. దీంతో అనిల్‌తో తనకున్న పాత గొడవలను ఆపై తన స్నేహితులపై జరిపిన దాడిని దృష్టిలో పెట్టుకొన్న శ్యామ్ పథకం ప్రకారం బుధవారం ఉషోదయ జంక్షన్ వద్ద అనిల్‌ను హత్య చేసినట్టు తెలుస్తోంది. అన్నీ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని ద్వారకా ఏసీపీ మూర్తి వీడియాకు తెలిపారు. అనిల్‌ను ఏ కారణాలతో హత్య చేశారన్నదిపోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

**పోలీసుల అదుపులో ప్రధాన నిందితుడు?**

రౌడీషీటర్ అనిల్‌ను కత్తులతో గొంతు కోసి హత మార్చిన నిందితుల్లో ప్రధాన నిందితుడు శ్యామ్‌ను టాస్క్‌ఫోర్స్ పోలీసులు చాకచక్యంగా గాలించి అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. ఈహత్యలో శ్యామ్ తోపాటుగా మరోముగ్గురు ప్రమేయం ఉన్నట్టు తెలుస్తోంది. వాళ్లను కూడా కనిపెట్టే పనిలో ప్రత్యేక బృందాలు కృషి చేస్తున్నాయి.

# వేధింపులు

≫ చేస్తామని, అందులో సంగం తమకివ్వాలని ప్రభుత్వం ఏకంగా జీఓ నెంబర్5ను జారీచేసిందన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా 160కిపైగా ఆటోనగర్లు, ఇండిస్ట్రియల్ ఎస్టేట్‌లు ఉన్నాయన్నారు.. ఒక్క జీవోతో వేల కోట్లు కొట్టేయాలని జగన్‌రెడ్డి ఆటోనగర్లపై పడ్డారని దుయ్యబట్టారు. మరోవైపు మద్యపాన నిషేధంఅని అక్రమమద్యం, విషపూరితమైన మద్యం అమ్ముతోంది జగన్‌రెడ్డే అని, ఒకవేళ అరెస్టు చేయాల్సివస్తే ముందుగా జగన్‌రెడ్డిని అరెస్టుచేయాలన్నారు. బెల్లం వ్యాపారులపై ప్రభుత్వ కక్షసాధింపుధోరణి అవలంభిస్తోందని లోకేష్ ఆరోపించారు. ప్రభుత్వ దుర్మార్గపు ఆలోచనలతో నిర్మాణరంగం, రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. ఇసుకను బంగారం చేశారని, ఈరోజుకి ఇసుక సమస్య అలాగే ఉందని, లక్షలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోయారన్నారు. నిర్మాణ రంగాన్ని నమ్ముకున్నవారంతా అప్పుల పాలయ్యారని అన్నారు.

అంతేకాకుండా రాష్ట్రంలో రేషన్ డీలర్ల వ్యవస్థను వైఎస్సార్సీ ప్రభుత్వం సర్వనాశనం చేసిందన్నారు. బ్రాండ్ గురించి మాట్లాడుతున్న మంత్రి అమరనాథ్ జగన్ ముఖం చూసి వచ్చిన కంపెనీల వివరాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని అన్నారు.. జగరోనా వైరస్‌కి త్వరలోనే వ్యాక్సిన్ వస్తుందన్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:17/08/22

DAY - SINGAM SERIES Dr No:148
1st Prize Rs.100000/- 963713
2nd Prize Rs.7000/- 60276
3rd Prize Rs.3500/-
34846 36728 41889 48373 51013
82713 87805 96884 98764 98814
4th Prize Rs.200/-
0094 1131 1871 3810 4469 5530 7777
8041 8875 9304
5th Prize Rs.100/-
0035 1694 3153 4479 4606 5786 6480
6736 6992 9386
6th Prize Rs.50/-
0315 2267 3356 4896 6229 7603 8559
0439 2294 3363 4992 6357 7627 8566
0469 2373 3377 5021 6511 7641 8580
0597 2741 3471 5062 6512 7680 9080
0642 2758 3672 5138 6565 7726 9102
0667 2774 3744 5176 6585 7783 9405
1196 3020 3960 5239 6622 8040 9600
1612 3082 4106 5247 6684 8044 9799
1619 3110 4184 5313 6740 8045 9953
1664 3122 4222 5599 6916 8062 9975
1688 3157 4355 5624 6963 8144
1856 3260 4451 5936 7057 8365
1967 3272 4485 6017 7385 8409
2067 3276 4667 6064 7452 8449
2227 3320 4802 6122 7516 8459

DAY - KUIL SERIES Dr No:148
1st Prize Rs.100000/- 485632
2nd Prize Rs.7000/- 52489
3rd Prize Rs.3500/-
30984 31271 34639 38803 43027
53362 72196 73127 93930 97002
4th Prize Rs.200/-
1244 1939 2312 4387 5399 6850 7372
8425 9468 9714
5th Prize Rs.100/-
1584 1697 1850 2667 2907 3582 4124
6452 7023 7107
6th Prize Rs.50/-
0012 1707 2766 4021 5796 7621 9352
0108 1720 2770 4033 6187 7817 9364
0213 1734 2856 4095 6215 7986 9430
0371 2010 3092 4248 6225 8060 9480
0402 2214 3155 4377 6279 8260 9522
0738 2235 3339 4524 6481 8305 9738
0823 2266 3399 4647 6537 8341 9867
0863 2270 3405 4655 6544 8415 9886
1024 2364 3416 4657 6597 8537 9914
1064 2376 3520 4684 6649 8600 9961
1072 2485 3651 4721 6707 8834
1204 2538 3721 4833 6732 8909
1216 2540 3791 4917 6993 9051
1299 2561 3799 5021 7012 9131
1526 2569 3804 5447 7433 9323

ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:17/08/22

DAY - ROSA SERIES Dr No:148
1st Prize Rs.100000/- 818947
2nd Prize Rs.7000/- 76096
3rd Prize Rs.3500/-
19716 32640 43028 43160 43679
67364 72288 73414 83144 84577
4th Prize Rs.200/-
0084 1740 3890 5484 5592 6341 6438
8125 8502 9404
5th Prize Rs.100/-
1167 3191 3233 3302 5819 6059 7043
7366 7733 9990
6th Prize Rs.50/-
0053 2062 3472 4818 5997 7810 8982
0388 2074 3477 4833 6101 7992 9017
0715 2114 3602 4992 6213 8120 9018
0885 2216 3628 5069 6239 8150 9087
0931 2236 3709 5072 6277 8279 9183
0980 2341 3834 5294 6310 8283 9701
0994 2449 4152 5334 6326 8484 9813
1157 2508 4283 5371 6428 8524 9922
1445 2570 4284 5586 6798 8682 9932
1546 2616 4393 5605 6804 8708 9956
1587 2709 4422 5622 7147 8842
1633 2743 4526 5726 7255 8902
1704 3263 4662 5880 7342 8913
1961 3287 4667 5886 7387 8935
2002 3342 4804 5953 7694 8977

DAY - DEER SERIES Dr No:148
1st Prize Rs.100000/- 546189
2nd Prize Rs.7000/- 04191
3rd Prize Rs.3500/-
09974 42775 56633 58816 61564
65351 76419 80181 84941 93586
4th Prize Rs.200/-
0562 0972 1421 2654 2873 2938 3651
4328 5122 5741
5th Prize Rs.100/-
1512 1599 1854 2468 3133 3415 3699
6206 8364 9375
6th Prize Rs.50/-
0027 1313 3545 5372 6702 7961 9404
0101 1609 3692 5531 6795 8050 9420
0131 1867 3891 5573 6849 8114 9497
0154 1960 4039 5808 6898 8397 9519
0415 2170 4161 5954 7035 8420 9709
0443 2209 4203 6203 7395 8535 9780
0451 2255 4467 6289 7521 8600 9928
0473 2343 4591 6364 7524 8702 9943
0535 2733 4724 6376 7559 8715 9953
0584 2765 4748 6466 7561 8811 9978
0593 2959 4847 6489 7605 8919
0676 2972 4921 6548 7619 8953
1064 3230 5055 6549 7638 8985
1153 3269 5108 6641 7686 9188
1273 3463 5318 6662 7957 9371

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:17/08/22

DAY - THANGAM SERIES Dr No:148
1st Prize Rs.100000/- 645624
2nd Prize Rs.7000/- 70327
3rd Prize Rs.3500/-
06853 07464 07870 24680 33354
39333 47681 47721 83703 95495
4th Prize Rs.200/-
1637 2066 2826 3848 4353 4475 7252
7311 8098 8853
5th Prize Rs.100/-
0597 2967 3388 3949 4529 4959 6380
7189 8553 9897
6th Prize Rs.50/-
0193 1780 3583 5013 6749 8063 9331
0250 1805 3783 5020 6980 8087 9441
0301 1915 3993 5050 7000 8182 9513
0531 2103 4022 5207 7140 8326 9537
0588 2196 4091 5404 7293 8401 9651
0776 2427 4255 5464 7335 8428 9682
0948 2450 4322 5518 7450 8445 9869
1000 2470 4383 5810 7472 8447 9931
1213 2681 4433 5871 7588 8531 9936
1279 2702 4656 5942 7606 8905 9975
1369 2704 4800 6042 7688 8913
1404 2982 4835 6097 7726 8961
1513 3441 4962 6144 7753 9099
1609 3469 4997 6269 7941 9119
1675 3513 5011 6717 8000 9260

DAY - VAIRAM SERIES Dr No:7
1st Prize Rs.50000/- 334985
2nd Prize Rs.7000/- 22957
3rd Prize Rs.3500/-
10636 13121 33760 49336 52988
53460 69913 86849 97069 98482
4th Prize Rs.200/-
0013 0156 0203 1019 3906 4789 6168
6887 7530 7904
5th Prize Rs.100/-
0177 1467 1581 1949 5539 5902 6378
7056 8446 8791
6th Prize Rs.50/-
0054 1163 2218 3888 5413 6532 9028
0057 1164 2248 4021 5555 6613 9110
0155 1196 2294 4149 5597 6686 9134
0260 1210 2331 4216 5661 6988 9152
0344 1439 2464 4279 5712 7309 9227
0462 1530 2686 4300 5810 7445 9337
0657 1563 2911 4456 5869 7534 9479
0680 1637 2946 4473 5971 7546 9522
0745 1787 3076 4623 6115 7581 9703
0770 1894 3222 4829 6166 7614 9910
0790 1911 3317 5075 6175 8228
0796 1917 3433 5078 6231 8493
0860 1966 3507 5160 6254 8589
1006 2038 3520 5176 6383 8595
1137 2099 3605 5268 6528 8865

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:17/08/22

DAY - NALLANERAM SERIES Dr No:148
1st Prize Rs.50000/- 738915
2nd Prize Rs.7000/- 89030
3rd Prize Rs.3500/-
08949 18885 62096 69097 69586
70606 77167 81343 86740 92748
4th Prize Rs.200/-
2277 2639 3035 3437 3679 3980 5244
7636 7896 8752
5th Prize Rs.100/-
2453 2477 2546 2836 3251 4271 5994
6198 7178 9128
6th Prize Rs.50/-
0047 1906 3551 5038 6603 7464 9248
0137 1997 3572 5123 6671 7469 9296
0262 2084 3582 5186 6684 7558 9362
0504 2127 3652 5261 6859 7727 9421
0549 2222 3719 5321 6973 7819 9482
0656 2613 3725 5504 6995 7868 9522
0720 2624 3741 5804 7058 8014 9537
0852 2761 4040 5813 7149 8048 9597
0966 2908 4128 6043 7172 8203 9688
1370 3032 4154 6110 7334 8346 9785
1603 3115 4182 6159 7365 8457
1631 3397 4495 6306 7396 8608
1783 3417 4517 6361 7401 8714
1801 3532 4590 6395 7431 8795
1894 3540 4673 6471 7432 9233

DAY - MANI SERIES Dr No:7
1st Prize Rs.50000/- 373810
2nd Prize Rs.7000/- 16548
3rd Prize Rs.3500/-
05505 17549 17603 17659 36556
47445 74497 85296 85913 99784
4th Prize Rs.200/-
2377 2596 4151 4388 7602 7889 8578
9020 9594 9658
5th Prize Rs.100/-
1317 1390 3745 3899 5835 5903 7834
8174 8228 9582
6th Prize Rs.50/-
0066 1772 3219 4738 6494 7434 8676
0110 1812 3334 4992 6613 7497 8698
0240 1871 3378 5257 6716 7498 8831
0242 1923 3723 5362 6756 7630 8875
0322 2153 3941 5516 6757 7757 8876
0367 2249 4112 5602 6760 7758 8895
0576 2364 4148 5618 6800 8355 9180
0622 2440 4196 5719 6802 8438 9269
0727 2476 4472 6098 6817 8482 9466
0744 2611 4499 6149 6868 8506 9614
0919 2677 4526 6385 7062 8549
0951 2724 4530 6415 7186 8570
1068 3009 4583 6442 7266 8600
1586 3033 4593 6449 7366 8640
1631 3171 4595 6453 7389 8669

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:17/08/22

DAY - KUMARAN SERIES Dr No:148
1st Prize Rs.50000/- 176760
2nd Prize Rs.7000/- 49592
3rd Prize Rs.3500/-
03485 08229 08318 12353 22757
29903 53471 57966 77779 80367
4th Prize Rs.200/-
1876 2125 5084 5854 6240 7677 8348
8589 8784 9743
5th Prize Rs.100/-
0632 0943 2924 6632 7253 8521 8740
8760 9366 9790
6th Prize Rs.50/-
0034 1579 3145 4890 6681 8345 9485
0044 1627 3484 4954 6733 8350 9516
0090 1655 3644 5152 6762 8376 9526
0106 1713 3682 5168 6783 8508 9577
0443 1886 3722 5328 6927 8566 9702
0507 2724 3829 5577 6944 8568 9709
0513 2753 3988 5824 7018 8640 9741
0557 2828 4131 5834 7026 8709 9748
0685 2851 4289 5906 7036 8731 9906
0706 2855 4489 6065 7142 8828 9986
0815 2949 4528 6389 7206 8872
1065 2999 4714 6416 7312 8986
1141 3012 4734 6552 7399 9025
1283 3120 4874 6657 7509 9092
1367 3129 4884 6669 8171 9265

DAY - VISHNU SERIES Dr No:148
1st Prize Rs.50000/- 682781
2nd Prize Rs.7000/- 75534
3rd Prize Rs.3500/-
12747 20066 22604 24546 26010
36425 41610 62112 64745 66786
4th Prize Rs.200/-
0001 1979 2328 3244 3512 3652 3704
5292 8173 9620
5th Prize Rs.100/-
1513 2724 3218 3612 3736 4879 5978
7089 8704 9432
6th Prize Rs.50/-
0053 2573 3655 4939 5793 6906 9108
0133 2613 3857 4972 5822 6922 9161
0489 2616 3859 4999 5938 7034 9243
0562 2808 3878 5015 6103 7191 9465
0665 2875 3897 5022 6142 7356 9523
0736 2990 3932 5044 6248 7390 9576
0795 2995 4020 5077 6256 7449 9679
1165 3142 4164 5114 6369 8082 9814
1231 3333 4272 5202 6428 8123 9846
1637 3457 4372 5450 6470 8254 9982
1778 3506 4515 5526 6527 8292
2098 3520 4629 5612 6658 8328
2128 3534 4830 5632 6700 8539
2243 3552 4868 5716 6815 8557
2468 3564 4871 5724 6905 8757

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:17/08/22

SWARNALAXMI SERIES Dr No:148
1st Prize Rs.50000/- 262447
2nd Prize Rs.7000/- 95456
3rd Prize Rs.3500/-
16136 27365 38406 49639 51802
62703 73406 84554 84992 95607
4th Prize Rs.200/-
0520 1202 1410 1470 3279 3619 5424
6525 7358 9257
5th Prize Rs.100/-
0888 2044 3239 3298 4144 6048 8101
8647 9594 9969
6th Prize Rs.50/-
0053 1637 2895 4371 5984 7725 9275
0062 1722 2955 4413 6487 7852 9355
0483 1966 3381 4490 6536 7968 9536
0547 1988 3466 4631 6655 7988 9542
0690 2035 3489 4729 6713 8126 9544
0763 2046 3517 4993 6749 8167 9571
0772 2188 3640 5075 6806 8346 9580
0773 2454 3665 5084 6870 8484 9713
0831 2501 3667 5093 6981 8543 9783
0978 2512 3909 5344 6982 8549 9797
0998 2527 3945 5377 7019 8774
1092 2543 3959 5491 7426 8784
1436 2592 4009 5506 7523 8851
1532 2665 4083 5935 7556 8924
1550 2750 4322 5981 7696 9255

DAY - LION SERIES Dr No:7
1st Prize Rs.50000/- 672840
2nd Prize Rs.7000/- 59137
3rd Prize Rs.3500/-
15259 26420 37887 48649 59790
61603 72396 83234 83509 94140
4th Prize Rs.200/-
0468 0533 0658 1177 1215 2829 3919
4543 4574 9873
5th Prize Rs.100/-
0437 2146 2423 3999 4001 5075 5811
6112 6380 8889
6th Prize Rs.50/-
0058 1265 3158 4226 5648 7175 8966
0064 1347 3159 4241 5794 7313 9573
0115 1460 3246 4320 5977 7330 9577
0197 1524 3256 4364 6174 7393 9705
0318 1633 3337 4445 6354 7426 9734
0422 1693 3412 4651 6473 7552 9735
0524 1723 3434 4683 6523 7689 9768
0622 2019 3500 4795 6533 7791 9780
0735 2058 3536 4835 6666 7886 9898
0794 2161 3572 4881 6706 7967 9937
0878 2348 3599 4924 6734 8018
1033 2579 3912 4932 6843 8189
1118 2782 3930 5130 6909 8724
1157 2914 3943 5482 6911 8810
1201 3092 4034 5499 6989 8877

# ఐటి దాడులు

≫ మానిస్తోంది. 2020 నుంచి ఈ గ్రూప్ సంస్థల ఐటీ రిటర్న్స్ పట్ల సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ఈ దాడులు నిర్వహించినట్లు సమాచారం. వాసవి రియల్ ఎస్టేట్ సంస్థల్లో ఐటీ సోదాల నేపథ్యంలో రియల్ బూమ్‌పై కలకలం రేగింది. ఈసంస్థ తమకు వస్తున్న ఆదాయానికి,ప్రభుత్వానికి చెల్లిస్తున్న ఆదాయ పన్నుకు వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించి కేసు నమోదు చేసినట్లు ఐటీ అధికారులు తెలిపారు. వాస్తవ ఆదాయం చూపడం లేదన్న ఆరోపణలపై ఐటీ సోదాలు చేస్తున్నట్లు ఐటీ అధికారులు తెలిపారు. ఇప్పటికే ఆ సంస్థకు చెందిన విలువైన పత్రాలు,ఎలక్ట్రానిక్ వస్తువులు స్వాదీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. వేల కోట్లు పనులు చేస్తూ ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లించడంలో అవకతవకలకు పాల్పడ్డారనే ఆరోపణలుఉన్నాయి.

కంపెనీ అక్రమ లావాదేవీలపై ఐటీ అధికా రులు ఆరా తీశారు. వాసవీ గ్రూప్స్ ఇప్పటివరకు పూర్తి చేసిన ప్రాజెక్టుల నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల గురించి సమాచారం సేకరించారు. ఈ సోదాల్లో సంస్థకు అక్రమాలకు సంబంధించి పలు కీలకఫైళ్లను,సమాచారాన్ని సేకరించినట్లు తెలుస్తోంది.

# జగన్ సర్కార్

≫ రానున్న రోజులలో మొదటిస్థానానికి చేరుకొనేందుకు కృషిచేయడం జరుగుతోందన్నారు. పరిశోధన. బోధనపై తమ ప్రభుత్వం ప్రత్యేకదృష్టి సారించిందనన కాకాణి తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించేలా రైతులను ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. రైతులకు అండగా వుంటూ ఆధునిక సాంకేతిక పద్ధతులు.. పరిశోధనలు వారికి అందుబాటులోకి తీసుకువ స్తున్నామన్నారు. ధాన్యం కొనుగోళ్లు..గిట్టుబాటు ధరల విషయంలో వున్న కొద్దిపాటి లోపాలను సరిదిద్ది రైతులకు మేలు చేసే కార్యక్రమాలను ప్రభుత్వం త్రికరణశుద్ధిగా అమలుచేస్తోందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా సాగునీటి కొరత లేకుండా చూస్తున్నామన్న కాకాణి చిరుధాన్యాల సాగుకు ప్రత్యేకచర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇక రైతులకు గిట్టుబాటు ధర అందించేందుకై రూ. 400 నుండి రూ. 500 కోట్ల మేర భారం పడుతున్నప్పటికీ ప్రభుత్వం రైతుల నుండి మద్దతు ధరలకు ఉత్పత్తులను కొనుగోలు చేయడం జరుగుతోందన్నారు. ఓవైపు వినియోగదారుడిపై భారం పడకుండా..మరోవైపు రైతు నష్టపోకుండా చూస్తున్నామన్నారు. రైతు సంక్షేమ పథకాలలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోందన్న ఆయన ఇందులో భాగంగానే డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను తిరిగి 70 శాతం సబ్సిడీతో ప్రారభించామన్నారు. అలాగే రాష్ట్రంలోని ప్రతి రైతుభరోసాకేంద్రానికి అనుసంధానంగా ఒక గోడవున్ నిర్మించనున్నామన్నారు. ఇక రైతుల కట్టాల్సిన భీమా ప్రీమియమ్‌ను ప్రభుత్వమే భరిస్తోందన్న మంత్రి ప్రకృతి వైపరీత్యాలు సంభవించి రైతులు పంట నష్టపోతే తిరిగి పంటలను సాగుచేసుకొనేందుకు సబ్సిడీతో విత్తనాలు ఇవ్వడంతోపాటు ఆ పంట సీజన్‌లోనే నష్టపరిహారం అందజేస్తున్నామన్నారు. ఇక నూతన వంగడాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు దృష్టిసారించాలన్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి పంట మార్పిడి విధానం రైతుకు.. పొలాలకు శ్రేయస్సు అయిన నేపథ్యంలో ఈ విషయమై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కాగా ఈ కార్యక్రమంలో ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు, కృషివిజ్ఞానకేంద్రం డైరక్టర్ డాక్టర్ ఎల్‌ప్రశాంతి. జిల్లా వ్యవసాయ పరిశోధనాస్థానం అధిపతి యు.వినీత, వ్యవసాయశాఖ జేడీ సుధాకర్‌రాజు, పశుసంవర్ధకశాఖ జేడీ డాక్టర్ మహేశ్వరుడు, మార్కెటింగ్ ఏడి అనిత, హార్టికల్చర్ ఏడి సుబ్బారెడ్డి, ఏపిఎంఐపీ పీడీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# గెలవని నేతలు

≫ ఒక్కటే ఎన్నికల్లో గెలుపును నిర్ణయిస్తాయని చెప్పడం సరికాదు. కొన్ని పార్టీలు అనేక వాగ్దానాలు చేసినప్పటికీ, ఎన్నికల్లో గెలువలేకపోతున్నాయి. అంతేకాకుండా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ వంటి పథకాలు పౌరులు గౌరవంగా జీవించేందుకు దోహదపడుతున్నాయి అని చీఫ్ జస్టిస్ ఎన్‌వి రమణ అభిప్రాయపడ్డారు. అయితే ఏది సరైన హామీ అనేనే ఇక్కడ ప్రశ్న. ఉచిత విద్య, వైద్యం, తాగు నీరు అందించడం వంటి వాటిని ఉచితాలుగా పరిగణించాలా? కన్స్యూమర్ ఉత్పత్తులు, ఉచిత ఎలక్ట్రానిక్ వస్తువులను సంక్షేమ పథకాలుగా అభివర్ణించాలా? ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని కొందరు అంటున్నారు. మరికొందరేమో అవన్నీ సంక్షేమ పథకాలని చెబుతున్నారు. దీంతో ఈ అంశం సంక్లిష్టంగా మారుతోంది. అందుకే ఉచితాలపై చర్చించి సూచనలు చేసేందుకు ఓ కమిటీని ఏర్పాటు చేయాలనుకుంటున్నాం. దీనిపై మీ సలహాలు ఇవ్వండి అని సిజెఐ జస్టిస్ ఎన్.వి.రమణ వ్యాజ్యదారులకు సూచించారు. అనంతరం ఈ కేసులో తదుపరి విచారణను ఆగస్టు 22వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు వెల్లడించారు.

# పిల్లల అక్రమ రవాణాపై విచారణ సెప్టెంబర్ 14కు వాయిదా

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఇద్దరు పిల్లలు అక్రమ రవాణా గురించి వివిధ పత్రికల్లో వచ్చిన కథనాలను ఏపీ హైకోర్టు సుమోటో ఫిల్‌గా స్వీకరించి విచారణ చేపట్టింది.పిల్లల దత్తత చట్ట నిబంధనలను సులభతరం చేస్తూనే చిన్నారుల అక్రమ రవాణా, అమ్మకాలు వంటి వాటిని నివారించేందుకు వీలవుతుందని హైకోర్టుకు సహయకారిగా నియమితులైన న్యాయవాది (అమిస్‌క్యూరీ) పి.శ్రీరఘురామ్ తెలిపారు.

పిల్లలులేని తల్లి దండ్రులకు ఇప్పుడున్న నిబంధనలు సంక్లిష్టంగా ఉన్నాయన్నారు. పిల్లల అదృశ్యం కేసు వచ్చిన వెంటనే పోలీసులు స్పందిస్తే అక్రమ రవాణా చాలావరకు అరికట్టవచ్చునన్నారు. పేదరికం, ఆడపిల్లల బారం వంటి వాటి పేరు చేయకుండా చైతన్యం చేయాలన్నారు.

శిశు విక్ర యాలు, మానవ అక్రమ రవాణాపై ఎన్‌జివోలతో మాట్లాడి వివరాలు వివరించేందుకు గడువు కావాలని కోరడంతో ఫిల్‌పై విచారణను సెప్టెంబరు 14కు వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ప్రశాంత కుమార్ మిశ్రా, జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులుతో కూడిన డివిజన్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది.

## వారం - వర్జ్యం

18-8-2022 గురువారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె మఖ

సప్తమి రా.11-47; భరణి రా.2-53

వర్జ్యం ఉ.11-53 ల 1-33

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వృధా కాలక్షేపం చేస్తారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి బాగుంటుంది.

**వృషభం:** ఆకస్మిక సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.వాహన ప్రాప్తి.

**మిథునం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. సంతానాభివృద్ధి బాగుంటుంది.

**కర్కాటకం:** వివాదాలకు దూరంగా ఉండడం మంచిది. స్త్రీలకు శుభ యోగం.

**సింహం:** కుటుంబంలో ఐకమత్యం బలపడుతుంది. కళాకారులకు బాగుంటుంది.

**కన్య:** శుభ వార్తలు వింటారు. చిరకాల కోరిక నెరవేర్చుకుంటారు. గృహ ప్రాప్తి.

**తుల:** ఎదురు చూస్తున్న సమాచారం మరింత ఆలస్యమయ్యే సూచనలున్నాయి.

**వృశ్చికం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**ధనుస్సు:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**మకరం:** ఆరోగ్య సమస్యలుంటాయి. భాగస్వామ్య వ్యాపారులకు సామాన్యం.

**కుంభం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. సోదరుల మధ్య ఐకమత్యం లోపిస్తుంది.

**మీనం:** శత్రువులు మిత్రులవుతారు. గతంలో ఆగిపోయిన పనులు తిరిగి ప్రారంభం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రూ.కోటి విరాళాల దాతలకు ఆహ్వానం

## సిఎస్ఆర్ ద్వారా విరాళమిస్తే శ్రీవారి ఉదయాస్తమానసేవ టిక్కెట్



**తిరుమల, ఆగస్టు 17, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం సుమారు 300కోట్ల రూపాయల అంచనాతో అధునాతన వైద్యసదుపాయాలతో నిర్మించతలపెట్టిన చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రికి దాతల నుంచి విరాళాలు ఆహ్వానిస్తోంది. ఇప్పటికే ఈ ఆస్పత్రి నిర్మాణానికి సంబంధించి భూమిపూజ పూర్తికావడం, టెండర్లప్రక్రియ ముగియడంతో రెండేళ్లలో ఆస్పత్రి భవనాలు నిర్మించేలా టిటిడి ప్రణాళికలు సిద్ధంచేసింది. ఇప్పటికే ఈ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి కోసం కోటి రూపాయలు, 1.50 కోట్ల రూపాయలు విరాళాలిచ్చిన దాతలకు టిటిడి ఉదయాస్తమానసేవా (శుక్రవారం రోజు) టిక్కెట్ దర్శన భాగ్యం కల్పించిన విషయం విదితమే. ఈ పథకం క్రింద 130మంది దాతలు కోటిరూపాయలు, కోటిన్నర రూపాయలు విరాళాలిచ్చి దర్శన అవకాశాన్ని వినియోగించుకున్నారు. ఇంకా ఈ టిక్కెట్లు అవసరమైన దాతలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సిఎస్ఆర్)ద్వారా విరాళాలందించినా ఈ అవకాశం లభిస్తుంది. దాతలు విరివిగా విరాళాలందించి శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు అందుకోవాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.

టిటిడి వద్ద 500వరకు ఉదయాస్తమాన సేవ టిక్కెట్లు అందుబాటులో వుండగా ఇప్పటికే 130 సేవా టిక్కెట్లు దాతలు బుక్‌చేసుకుని ఆయా రోజుల్లో తిరుమలకు చేరుకుని తమ ఇష్టదైవాన్ని దర్శించుకుంటున్నారు. ఈ సేవా టిక్కెట్ల విక్రయాల ద్వారా టిటిడికి సుమారుగా 600కోట్ల రూపాయలు ఆదాయం అదనంగా సమకూరుతుంది. ఈ సేవా టిక్కెట్లు పొందిన భక్తులను 25 సంవత్సరాలుపాటు అనుమతించి, ఏడాదిలో ఒకరోజు ఆరుమంది భక్తులను అనుమతిస్తారు. తిరుమల ఆలయంలో ఏడుకొండలస్వామికి తెల్లవారు జామున 2.30 గంటలకు జరిగే సుప్రభాత సేవ నుంచి తోమాల, అర్చన, కల్యాణోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవ, డోలోత్సవం, వసంతోత్సవం, సహస్రదీపాలంకరణసేవ ఇలా అన్ని సేవలతోబాటు అర్ధరాత్రి జరిగే ఏకాంతసేవ వరకు రోజంతా అన్ని సేవలకు ఈ టిక్కెట్లుకలిగిన భక్తులను అనుమతిస్తారు. చాలావరకు ఈ సేవా టిక్కెట్లు టిటిడి నిలుపుదలచేసింది. ప్రస్తుతం టిటిడి యాజమాన్యం అవసరాల దృష్ట్యా శ్రీపద్మావతి చిన్నపిల్లల హృదాలయం వైద్యశాలను సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిగా తీర్చిదిద్దడానికి నిధుల సేకరణలో ముందుకొచ్చింది. శుక్రవారం రోజు మాత్రం దేవదేవుడు ఏడుకొండలస్వామివారికి అభిషేకం జరుగుతుంది. ఈ సేవను వీక్షించడానికి ఎంతోమంది భక్తులు ఉవ్విళ్లూరుతుంటారు. నిజంగా ఏడుకొండలవాని అభిషేకసేవలో తరిస్తే మరో భాగ్యం వుండదనే విశ్వాసం భక్తుల్లో వుంది.

**చిన్నపిల్లల కోసం అధునాతన వైద్యసేవలు**

ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యంత అధునాతన వైద్యసేవలను చిన్నపిల్లలకు ఉచితంగా అందించే సదుద్దేశ్యంతో టిటిడి ఈ నిర్ణయం తీసుకుంది. ఇందుకుగాను తిరుపతిలో పద్మావతి చిన్నపిల్లల గుండె శస్త్రచికిత్సల వైద్యశాలను టిటిడి ఆధ్వర్యంలో గత ఏడాది అక్టోబర్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఇప్పటివరకు సుమారు 500మంది చిన్నపిల్లలకు పుట్టుకతో ఏర్పడిన గుండె సమస్యలకు సంబంధించి ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించారు. లక్షలాదిరూపాయలు వ్యయమయ్యే చిన్నపిల్లల గుండె వ్యాధులకు సంబంధించిన శస్త్రచికిత్సలను టిటిడి సహకారంతో ఉచితంగా చేస్తోంది. అనేక సేవా ధార్మిక కార్యక్రమాలకు, వివిధ రకాల ట్రస్టులకు భారీమొత్తంలో విరాళాలు స్వీకరిస్తున్న టిటిడి ప్రస్తుతం సిఎస్ఆర్ ద్వారా కోటి రూపాయలు విరాళాల సేకరణపై దృష్టి పెట్టింది.



## గోవును జాతీయప్రాణిగా ప్రకటించాలి

### అఖిలభారత గోసేవ మహాపాదయాత్ర

**తిరుపతి,ఆగస్టు 17ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ సనాతనధర్మంలో 16వేల దేవతలు కొలువైన గోమాతను పవిత్రంగా పూజించి ,ఆరాధించే గోవును జాతీయప్రాణిగా గుర్తించాలని టిటిడి పాలకమండలి తీర్మానం చేసింది. ఈతీర్మానాన్ని బలపరుస్తూ అఖిల భారత గోసేవ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బాలకృష్ణ గురుస్వామి, యుగతులసీ వ్యవస్థాపకుడు శివకుమార్, టిటిడి బోర్డు సభ్యుడు మూరంశెట్టిరాములు 40మంది రైతులతో చేపట్టిన గోమహాపాదయాత్ర బుధవారం రాత్రి తిరుపతికి చేరింది. తిరుపతిలో టిటిడి బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్ సాదర స్వాగతం పలికారు. గోవును జాతీయప్రాణిగా ప్రకటించేందుకు అందరూ కలసి కృషి చేద్దామన్నారు. గోవులను రక్షించాలని, గో ఉత్పత్తులు, గో ఆధారిత వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని హైదరా బాద్ నుంచి మహాపాదయాత్ర 20 రోజులు 565 కిలోమీటర్లు సాగి తిరుపతికి చేరింది. గురువారం ఉదయం ఈ మహాపాదయాత్ర తిరుమలకు చేరుకుంటుంది.

## పారిశ్రామికవేత్తల చూపు ఎపి వైపు

### వైఎస్సార్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి



**విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో పరిశ్రమలకు ఇస్తున్న ప్రోత్సాహం ఫలితంగా పారిశ్రామిక దిగ్గజ కంపెనీల చూపు ఇప్పుడు ఎపి వైపు మళ్లిందని వైఎస్సార్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా బుధవారం పలు అంశాలు వెల్లడించారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లో జపాన్ టైర్ల తయారీ కంపెనీ యెకహోమా నెలకొల్పిన అలయన్స్ టైర్స్ మొదటి దశ ప్లాంట్లో ఉత్పత్తిని ప్రారంభించి రెండో దశ ప్లాంట్‌కు సీఎం జగన్ శంకుస్థాపన చేశారు. మరో ఎనిమిది పరిశ్రమలకు కూడా శంకుస్థాపన చేశారనిచెప్పారు. సెజ్‌లో పీడీలైట్స్, మేఘా ఫ్రూట్ ప్రాసెసింగ్, ఇనాక్స్ ఎయిర్ ప్రోడక్ట్స్, ఆప్టిమస్ డ్రగ్స్, విన్ విన్ స్పెషాలిటీ ఇన్సులేటర్, సైనాప్టిక్స్ ల్యాబ్స్, స్టెరాక్స్ లైఫ్ సైన్స్, ఇషా రిసోర్సెస్ తదితరకంపెనీలకు ప్రభుత్వం భూములు కేటాయించిందని పేర్కొన్నారు. వందల కోట్లు పెట్టుబడులతో ఆయా కంపెనీలు వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించనున్నాయని ఆయన తెలిపారు.

**చంద్రబాబు, లోకేష్‌ల శకం ముగిసినట్టే**

పచ్చకుల మీడియా ఎంతగా ప్రాకులాడుతున్నా ఫలితం శూన్యమని విజయసాయిరెడ్డి ఎద్దేవా చేశారు. జాకీలు, క్రేన్లు, భజనలన్నీ వేస్ట్ అని, ఇక చంద్రబాబు, లోకేష్‌బాబుల శకం ముగిసినట్లేనని ఆయన పేర్కొన్నారు. మంచి కార్యక్రమాలకు, ప్రజా ఉద్యమాలకు మీడియా దన్నుగా నిలవడం ఆనవాయితీ అని పేర్కొన్నారు. ప్రజా వ్యతిరేకత మూటగట్టుకొని దివాళా తీసిన టీడీపీతో కుల మీడియా అతుక్కుపోయిందన్నారు.

**పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలి**

2021-22 సంవత్సరానికి దేశంలో వరి, మొక్కజొన్న, పప్పులు,నువ్వులు, నూనె గింజలు, చెరుకు తదితర పంటలు రికార్డుస్థాయి ఉత్పత్తి సాధించనున్నట్లు అంచనాలు తెలిపాయని, కేంద్ర ప్రభుత్వం ఆయా పంటలకు కనీస మద్దతుధర కల్పించే దిశగా హామీ ఇవ్వాలని విజయసాయిరెడ్డి కోరారు. ఆయా పంటలతో పాటు ఇతర పంటలకు కూడా కనీస మద్దతు ధర పరిధిలోకి తేవాలని, అన్నదాతకు మేలు చేకూర్చాలని విజయసాయిరెడ్డి వివరించారు.



## తిరుపతిలో స్పీకర్ తమ్మినేని

**తిరుపతి, ఆగస్టు 17ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారామ్ తిరుపతి పర్యటనకు బుధవారం మధ్యాహ్నం ఇక్కడకు చేరుకున్నారు. రెండురోజుల తిరుపతి జిల్లా పర్యటనలో ఉండనున్న స్పీకర్‌కు తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. తిరుపతిలో బసచేయనుండటంతో భద్రత కల్పించారు. బుధవారం సాయంత్రం స్పీకర్ తమ్మినేని సీతారాం కుటుంబంతో కలసి తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు అమ్మవారితీర్థప్రసాదాలు అందజేశారు.

## ఎసిబి వలలో పొన్నుటూరు వీఆర్వో

### పొన్నుటూరు సచివాలయంపై ఎసిబి దాడి

### రూ.15వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ విఆర్వో

### కేసు నమోదు, విశాఖ ఎసిబి కోర్టుకు తరలింపు

**కొత్తూరు (శ్రీకాకుళం జిల్లా), ఆగస్టు 17 ప్రభాతవార్త:** సచివాలయ కార్యాలయంపై ఎసిబి అధికారులు ఆకస్మిక దాడులు జరిపి లంచం తీసుకుంటుండగా ఓ విఆర్వోను పట్టుకున్న ఘటన మండలంలో సంచలనం రేపింది. వివరాల్లోకి వెళితే శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండలంలోని మారుమూల పొన్నుటూరు సచివాలయంపై బుధవారం మధ్యాహ్నం ఎసిబి అధికారులు ఆకస్మిక దాడి చేశారు. పొన్నుటూరు గ్రామానికి చెందిన బెవర శ్రీదేవి దగ్గర నుంచి విఆర్వో టి.సోమేశ్వరరావు 15వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఎసిబి డిఎస్పీ రమణమూర్తి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ భాస్కరరావులు మాటువేసి దాడి చేసి పట్టుకున్నారు. తన భర్త బెవర కృష్ణారావు నాలుగేళ్ల క్రితం మృతి చెందడంతో ఆయన పేరున గల మూడెకరాల భూమి తన పేరున మార్చడానికి మ్యుటేషన్ కోసం చాలా కాలంగా 30వేలు లంచం డిమాండ్ చేశాడని ఒంటరి మహిళగా ఉన్న ఆమె ఏమి చేయాలో తెలియక 15వేల రూపాయలు ఒప్పందం చేసినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా విఆర్వో సోమేశ్వరరావు లంచం డిమాండ్ చేస్తుండడంతో చివరకు ఏమి చేయాలో ఆలోచించిన బెవర శ్రీదేవి ఎసిబి అధికారులను ఆశ్రయించింది. ఈ మేరకు ఎసిబి డిఎస్పీ రమణమూర్తికి ఈ నెల మూడున ఫిర్యాదు చేసింది. శ్రీదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు డిఎస్పీ రమణమూర్తి విలేకర్లకు వెల్లడించారు. అయితే ముందస్తు పథకం ప్రకారం సచివాలయంలో ఉన్న విఆర్వో సోమేష్ దగ్గరకు వెళ్లి ఒప్పందం ప్రకారం పదిహేను వేల రూపాయలు ఇస్తుండగా పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. మీసేవలో పూర్తి ఆధారాలతో మ్యుటేషన్ కోసం నమోదు చేశారు. ఈ ఫైల్ తహశీల్దార్ కార్యాలయంకు తీసుకెళ్లేందుకు పదిహేను వేల రూపాయలు ఇస్తే తీసుకుని వెళ్తానని ఖచ్చితంగా చెప్పడంతో ఇచ్చేందుకు ఆమె నిరాకరించినట్లు ఎసిబి అధికారులు వెల్లడించారు. పట్టుబడిన సోమేశ్వరరావుపై కేసు నమోదు చేసి విశాఖ ఎసిబి కోర్టుకు గురువారం తరలించనున్నట్లు డిఎస్పీ రమణమూర్తి వెల్లడించారు.

ఈదాడిలో సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ భాస్కరరావు, సిబ్బంది కూడా పాల్గొన్నారు. పొన్నుటూరు విఆర్వో సోమేశ్వరరావు లంచం తీసుకుం టుండగా బుధవారం ఎసిబికి పట్టుబడిన ఘటనలో కొత్తూరు తహశీల్దార్ పాము బాల, డిప్యూటీ తహశీల్దార్ కె.బాలకృష్ణ, కంప్యూటర్ ఆపరేటర్‌ను విచారి స్తున్నట్లు ఎసిబి డిఎస్పీ రమణమూర్తి స్థానిక విలేకర్లకు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంఘటనలో కార్యాలయం సిబ్బందిని కూడా విచారిస్తామన్నారు. వీరివద్దనుంచి వాంగ్మూలం రికార్డుచేసినట్లు తెలియ జేశారు.

## ధార్మిక పరిషత్ ఏర్పాటుపై టిడిపి నిర్లక్ష్యం

### దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ



**సచివాలయం, ఆగస్టు 17, ప్రభాతవార్త :** ధార్మిక పరిషత్ ఏర్పాటు చేయడంలో గతంలో అధికారం చెలాయించిన టిడిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు.రాష్ట్రంలో ఉన్న దేవాలయాల్లో 25లక్షలకు పైబడి 1కోటి రూపాయల ఆదాయం వచ్చే దేవాలయాలకు ట్రస్టు బోర్డులు నియామకానికి ధార్మిక పరిషత్‌ల ద్వారానే సాధ్యమవుతుందన్నారు.గత ప్రభుత్వం దేవాదాయ వ్యవస్థను,ప్రతిష్టను దిగజార్చిన చర్యలు తీసుకొన్నారని తెలిపారు.ఇప్పుడు వైఎస్సార్ ప్రభుత్వం అధికారంలోనికి రాగానే ధార్మిక పరిషత్ ఏర్పాటుకు జీవో ఇవ్వడం జరిగిందన్నారు.రోడ్డు విస్తరణ సందర్భంగా టిడిపి ప్రభుత్వం మొత్తంగా అన్ని ప్రాంతాల్లో హిందూ దేవాలయాలను కూలదోసిందని తెలిపారు.ఎక్కడైతే హిందూ దేవాయాల కూల్చివేశారో వాటి అన్నింటిని వైఎస్సార్ ప్రభుత్వం తిరిగి నిర్మించే కార్యక్రమం చేపట్టిందన్నారు. అందులో భాగంగా ఇప్పటికే 9దేవాలయాలను పునఃనిర్మించామన్నారు.సిజిఎఫ్ కమిటీలు సైతం గతంలో ఉన్న 3సభ్యులను 7కు పెంచుతూ కొత్త వారికి అవకాశం కల్పించి దేవాదాయ శాఖలో కొత్త మార్పులు చేశామన్నారు. పరిమితి లేకుండా సంతృప్తికర స్థాయిలో ధూప, దీప,నైవేద్య పథకం అమలు చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు.మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి దైవంపై అపారమైన నమ్మకం, గౌరవం ఉందని గుర్తు చేశారు. గతంలో ఎండోమెంట్ ట్రిబ్యునల్‌లో అపరిష్కృతంగా ఉన్న కేసులను సత్వర పరిష్కారం చేసేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రంలో కోటి రూపాయలకు పైగా ఆదాయం వచ్చే దేవాలయాలకు ట్రస్టు బోర్డులను నియమించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందని తెలిపారు.మాకు,మా ప్రభుత్వానికి దేవాదాయ శాఖపై అపారమైన భక్తి ఉందని అందుకోసం గతంలో ఉన్న అన్ని సమస్యలను తొలగిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా దేవాలయాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు.



## గో(భూ)మాత పరిరక్షణలో భాగస్వాములు కావాలి

### టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,ఆగస్టు 17ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధర్మప్రచారంలో భాగంగా గోమాతను, భూమాతను పరిరక్షించి సమాజాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. వ్యవసాయంలో వినియోగిస్తున్న రసాయన ఎరువుల దుష్ప్రచారం నుంచి రక్షించుకునేందుకు టిటిడి ప్రారంభించిన గో ఆధారిత ఉత్పత్తుల వినియోగం యజ్ఞంలో భాగస్వాములు కావాలని ఇఒ కోరారు. బుధవారం తిరుపతి, తిరుమలలోని హోటల్స్ యజమానుల అసోసియేషన్‌తో ఇఒ ధర్మారెడ్డి సమావేశమయ్యారు. టిటిడి ఆలయాల్లో ఉపయోగించిన పుష్పాలతో స్వామివారి చిత్రపటాలు, అగరబత్తులు టిటిడి తయారుచేస్తోందన్నారు. పంచగవ్యాలతో సబ్బులు, ఫ్లోర్‌క్లీనర్లు తదితర 32 రకాల ఆయుర్వేద ఉత్పత్తులు తయారుచేస్తున్నామని చెప్పారు. దీంతోబాటు దేశవాళీ గోజాతులు, గోఆధారిత వ్యవసాయం అభివృద్ధికి టిటిడి అనేక కార్యక్రమాలు అమలుచేస్తోందన్నారు.


## ముంపు మండలాల్లో అధికారులను అప్రమత్తం చేసిన కలెక్టర్



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం పెరుగుతుంటడంతో వరద ముంపులో ఇబ్బందులు పడుతున్న వేలేరుపాడు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు అధికార యంత్రాంగం బుధవారం బాసటగా నిలిచింది. వరదతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు యుద్ధప్రాతిపదికన సహాయ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలతో జిల్లా పరిషత్ సీఈవో రవికుమార్, డ్వామా పీడీ రాంబాబు, జంగారెడ్డిగూడెం ఆర్డీవో డాక్టర్ ఝాన్సీరాణి బుధవారం హుటాహుటీన వేలేరుపాడు చేరుకున్నారు. అక్కడ తహసీల్దార్ చెల్లన్న దొరతో కలిసి నివాసిత ప్రాంతాల్లోని ప్రజలతో అత్యవసర సమావేశాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని వీఆర్వోలు, సచివాలయాల సిబ్బంది, గ్రామస్థాయి అధికారులతో కలిసి సమావేశాలు నిర్వహించి, తక్షణం తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. వరద ముంపు ప్రాంతాల ప్రజలను అత్యవసరంగా కూరగాయలు, వాటర్ ప్యాకెట్లు, పాలు, నిత్యావసర సరుకులను అందించారు. రవాణా సదుపాయం లేని గ్రామాలకు సిబ్బంది పడవలలో వెళ్లి అందించి, వారికి ధైర్యం చెప్పారు. వరద నీరు పెరిగే సమయంలో ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు చేర్చి పునరావాస శిబిరాలలో వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తామన్నారు. గురువారం కూరగాయలు, నిత్యావసర సరుకులు అందించేందుకు 13 టన్నులు కూరగాయలు, లక్షవాటర్ ప్యాకెట్లు, 2100 లీటర్ల పాల ప్యాకెట్లు, 20 వేల క్యాండిల్స్, 250 గ్యాస్ సిలిండర్లు సిద్ధం చేశామని, గురువారం ఉదయం నుంచి వరద ముంపు ప్రాంతాల్లోని కుటుంబాలకు పంపిణీ చేస్తామని జెడ్పీ సీఈవో రవికుమార్ తెలిపారు. వరద ముంపు ప్రమాదం తొలగిపోయే వరకు అప్రమత్తంగా ఉండాలని గ్రామ, మండల స్థాయి అధికారులకు ఆదేశించారు. వరద నీటిలో ప్రస్తుతం ఎటువంటి ప్రమాదం లేదని, వరద ఉధృతి మరింత పెరిగితే తీసుకోవలసిన అత్యవసర చర్యలపై గ్రామ, మండల స్థాయి అధికారులతో సమీక్షించడం జరిగిందని సీఈవో రవికుమార్ తెలిపారు.

## జగనన్న విదేశీ విద్యా దీవెన పథకానికి,అంబేద్కర్ ఓవర్సిస్ విద్యానిధి పథకానికి సంబంధం లేదు

### మంత్రి మేరుగు నాగార్జున స్పష్టీకరణ



**సచివాలయం, ఆగష్టు 17, ప్రభాతవార్త :** విదేశీ విద్య పథకానికి అంబేద్కర్ పేరు తొలగించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పేరు పెట్టుకున్నారంటూ టిడిపి నేతలు చేస్తున్న ప్రచారంలో ఎంత మాత్రం నిజం లేదని రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున స్పష్టం చేశారు. అవాస్తవాలు అబద్దాలను ప్రచారం చేయడం ద్వారా ప్రజలను గందరగోళానికి గురిచేసి తద్వారా రాజకీయంగా లాభం పొందాలని చూసే చంద్రబాబు నాయుడు, పచ్చపార్టీ నేతలు ఇప్పుడు మరోకొత్త అబద్దాన్ని ప్రచారం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హయాంలో అంబేద్కర్ ఓవర్సిస్ విద్యానిధి అనే ఒక పథకం ఉండేదనడం వాస్తవం, కానీ ఆ పథకానికి ప్రస్తుతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రకటించిన 'జగనన్న విదేశీ విద్యా దీవెన' పథకానికి ఎలాంటి సంబంధం లేదని బుధవారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో నాగార్జున పేర్కొన్నారు.ఇవి రెండు వేర్వేరు పథకాలని చెప్పారు.ఈ రెండు పథకాలు విధివిధానాలు వేర్వేరు అని అంబేడ్కర్ ఓవర్సిస్ విద్యనిధి పథకం కేవలం ఎస్సీలు,ఎస్టీలకు మాత్రమే చెందింది కాగా జగనన్న విదేశీ వసతి దీవెన ఎస్సీలు,ఎస్టీలు,బీసీలు,మైనార్టీలతో పాటుగా ఆర్థికంగా వెనుకబడిన అగ్రకులాల వారికి కూడా సంబంధించిన పథకమని తెలిపారు.అంబేడ్కర్ ఓవర్సిస్ విద్య నిధి పథకం కేవలం 15దేశాలకు మాత్రమే వర్తించిన పథకమని,ఈ పథకం ద్వారా ఏడాదికి ఎస్సీల్లో 300మందికి,ఎస్టీల్లో 100మందికి మాత్రమే అవకాశం కల్పించే పరిమితమైన పరిధి కలిగిన పథకం అని చెప్పారు.అయితే జగనన్న విదేశీ విద్యాదీవెన పథకం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో 1నుంచి 200 వరకు క్యూఎస్ ర్యాంకులు కలిగిన యూనివర్సిటీలన్నింటికి వర్తిస్తుందని, ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు, అగ్రకులాలకు చెందినవారు ఎంతమంది అర్హత సాధిస్తే అంతమందికి కూడా విదేశీ విద్యను అందించే అపరిమితమైన అవకాశాలను కల్పించే పథకం అని నాగార్జున వివరించారు.

అంబేడ్కర్ ఓవర్సిస్ విద్య నిధి అనేది ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు మాత్రమే రూ.15లక్షల ఆర్థికసాయం అందించే పథకం అని తెలిపారు. జగనన్న విదేశీ విద్యాదీవెన పథకం ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు, అగ్రకులాలకు చెందిన పిల్లలు ఎవరైనా క్యూఎస్ ర్యాంకింగ్‌లో 1నుంచి 100లోపు ర్యాంకులు కలిగిన యూనివర్సిటీల్లో సీట్లు తెచ్చుకుంటే కోటి రూపాయలైనా సరే ఆ ఫీజు మొత్తాన్ని నూటికి నూరు శాతం రియింబర్స్‌మెంట్ అలాగే క్యూఎస్ ర్యాంకుల్లో 101 నుంచి 200లోపు కలిగిన యూనివర్సిటీల్లో సీట్లు తెచ్చుకుంటే రూ.50లక్షల దాకా ఫీజు రియంబర్స్‌మెంట్ చేసే పథకమని స్పష్టంచేశారు.రూ.6లక్షల లోపు ఆదాయం ఉంటే లబ్ధికలిగించేది అంబేడ్కర్ ఓవర్సిస్ పథకమైతే రూ.8లక్షల దాకా ఆదాయం ఉన్న వారికి కూడా విదేశీ విద్యను అభ్యసించే అవకాశం కల్పించేది జగనన్న విదేశీ విద్యాపథకం అని మంత్రి తెలిపారు.గతంలో విదేశీ విద్యపేరిట జరిగిన అక్రమాలు మళ్ళీ జరగటాదనికి అవకాశం లేకుండా పైరవీలు,సిఫార్సులకు వీల్లేకుండా ప్రతిభ కలిగిన పేద పిల్లల ఉజ్వలమైన భవిష్యత్తు కోసం ఎంతైన ఖర్చు పెట్టే విధంగా,పేదరికంలో ఉన్నవారు ఏ కులంలో ఉన్నా ఏ మతంలో ఉన్నా ప్రతి ఒక్కరికి అవకాశం అందే విధంగా సీఎం జగన్మోహనరెడ్డి ఎంతో విశాలదృక్పథంతో రూపొందించి అమలు చేయాలని నిర్ణయించిన కొత్తపథకం జగనన్న విదేశీ విద్యాదీవెన అని నాగార్జున విపులీకరించారు. ఇది కొత్త పథకం కావడంతో జగన్మోహన్‌రెడ్డి పేరు పెట్టడం జరిగింగే తప్ప,అంబేడ్కర్ ఓవర్సిస్ విద్యానిధి పథకానికి పేరు మార్చడం జరగలేదని స్పష్టంచేశారు.టిడిపి ప్రభుత్వ హయాంలో విదేశీ విద్యపేరుతో అనర్హత కలిగిన వారిని అందలం ఎక్కించి, పైరవీలు,సిఫార్సులకు పెద్దపీట వేసి ఎన్నో అక్రమాలు చేయడం ద్వారా ప్రజలకు చెందిన సొమ్మును దుర్వినియోగం చేసిన కారణంగా ప్రస్తుతం అంబేడ్కర్ ఓవర్సిస్ విద్యా నిధి పథకంపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ద్వారా విచారణ జరుగుతోందని వెల్లడించారు.

## రైల్వే డివిజన్‌లో నేడు జాతీయ ముఖ్య భద్రతా కమిషనర్ తనిఖీలు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 17 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో పూర్తైన వివిధ అభివృద్ధి పనులను రైల్వే జాతీయ స్థాయి ముఖ్య భద్రతా కమిషనర్ శైలేష్‌కుమార్ పాఠక్ గురువారం విస్తృత తనిఖీలు నిర్వహించనున్నారు. డివిజన్ పరిధిలో, గుంతకల్లు-ధర్మవరం సెక్షన్, జంగాలపల్లి- ప్రసన్నాయనపల్లిల మధ్య పూర్తైన 9.30 రూట్‌కిలోమీటర్లు, ప్రసన్నాయనపల్లి- అనంతపురంల మధ్య పూర్తైన 4.92 రూట్ కిలోమీటర్లు, అనంతపురం-తాటిచెర్లల మధ్య పూర్తయిన 7.47 రూట్ కిలోమీటర్లు వెరసి మొత్తం 21.69 రూట్ కిలోమీటర్లతో పాటు, ఈ రైల్వే స్టేషన్లలో యార్డులలో పూర్తి చేసిన డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గాల ట్రాక్ కిలోమీటర్లను నిర్వహజంచే నిమిత్తం అనుమతించేందుకు, కేంద్ర పౌరవిమానయాన శాఖకు చెందిన రైల్వే భద్రతా కమిషనర్ విస్తృత తనిఖీలు నిర్వహించి అనుమతించాల్సి ఉంది. జాతీయ స్థాయి ముఖ్య భద్రతా కమిషనర్ శైలేష్‌కుమార్ పాఠక్ గురువారం గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో పైరైన డబ్లింగ్ విద్యుదీకరణ ప్రాజెక్టు పనులను పరిశీలించి అనుమతించాల్సి ఉంది.

## మెప్మా పిడి కారును ఢీకొన్న లారీ

### పిడి సతీమణి మృతి, మరో ముగ్గురికి గాయాలు

### మెరుగైన చికిత్సకోసం పిడి హైదరాబాద్‌కు తరలింపు



**చింతకోమ్మదిన్నె అగస్టు, 17 ప్రభాతవార్త:** కడప రింగు రోడ్డు సమీపంలో పబ్బాపురం గ్రామం సమీపంలోని బిడ్జి దగ్గర బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో కడప మెప్మా పిడి రామ్మోహాన్‌రెడ్డి సతీమని నళిని మృతి చెందగా మరో ముగ్గురు గాయాల పాలైయ్యారు. బుధవారం ఉదయం మెప్మా పి.డి. తన సిబ్బందితో పులివెందులకు విదులపై వెళ్లేందుకు కడప నుండి బయలు దేరారు. పిడి సతీమని వేంపల్లిలో జరిగే వివాహానికి అదే కారులోనే బయలు దేరింది. కడప రింగు రోడ్డు సమీపంలోకి రాగానే ముందు వెళ్లుతున్న కారును వెనక వైపునుండి వేగంగా వస్తున్న లారీ ఢీకోట్టడంతో కారు నుజ్జు నుజ్జు అయింది. కారులో ప్రయాణిస్తున్న పిడి సతీమనికి తీవ్ర గాయాలు తగలడంతో చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తీసుకెళ్లగా రిమ్స్‌లో మృతి చెందింది.

పిడి రామ్మోహాన్‌రెడ్డి, ఎఓ సురేష్‌రెడ్డి, సిఓ సుబ్బారెడ్డి, డ్రైవర్ రమణారెడ్డిలు కారులో ఇరుక్కపోయారు. కారులో ఇరుక్క పోయిన మెప్మా అదికారులను వెలికి తీసేందుకు కష్టసాధ్యమైంది. సమాచారం తెలుసుకోన్న కడప డిఎస్పి వెంకటశివారెడ్డి, యస్ఐ అర్జున్‌రెడ్డి, ఫైర్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకోని అతికష్టం మీద కారు డోర్లను తోలగించి బయటకు తీశారు. పిడికి వెన్నుముకకు రక్తం గడ్డ కట్టడంతో వెరుగైన చికిత్స కోరకు హైదరాబాద్ తీసుకెల్లారు. ఎఓ సురేష్‌రెడ్డికి తలకు బలమైన గాయాలు తగలడంతో నగరంలోని ఓ ప్రవైట్ అసుపత్రికి తీసుకెల్లారు.డ్రైవర్ రమణారెడ్డిని రిమ్స్‌కు తరలించారు. ఈ మేరకు సికె దిన్నె పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వార్త

విధుల నిర్వహణ మార్గమే పేరుప్రతిష్ఠల సంపాదనకు దారితీస్తుంది.

-మహాత్మాగాంధీ

# పేదరిక నిర్మూలనే లక్ష్యం!

ధనిక, పేదల మధ్య వ్యత్యాసం తగ్గించి సమసమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా ఎంతోకృషి చేస్తున్నామని అందు కోసం లక్షలాది కోట్లరూపాయలు వెచ్చిస్తున్నట్లుపాలక పెద్దలు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి చెబుతూనే ఉన్నారు. కానీ ధనికులు మరింత లక్ష్మీపుత్రులుగా ఎదిగి పోతున్నారు. పేదలు మరింత పేదలుగా దిగజారిపోతున్నారు. ఈ డెబ్బైఐదేళ్ల స్వతంత్ర భారతావనిలో ఎంతో అభివృద్ధి సాధించిన మాట వాస్తవమే. అందులో మరో వాదనకు తావులేదు. కానీ ఆ స్వతంత్ర ఫలితాలు అందరికీ అందించలేకపోయారనేది కూడా కాదనలేని నిజం. మొన్న స్వాతంత్ర్యదినోత్సవం నాడు జాతిని ఉద్దేశించి ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడుతూ అమృత కాలంలో అడుగుపెట్టామని,వచ్చే ఇరవైఐదేళ్లలో ఒక్కక్షణం కూడా వృధా చేయకుండా ప్రతినిమిషం, ప్రతిరోజూ మాతృభూమికోసం జీవించాలని,దేశాన్ని ప్రగతిపథంలో పరుగులుపెట్టించాలని, అప్పుడే స్వాతంత్ర్యసమర యోధులకు నివాళ్లు అర్పించినట్లవుతుందని పిలుపునిచ్చారు. గత ఏడున్నర దశాబ్దాలుగా అభివృద్ధిచెందుతున్న దేశంగానే కొనసాగుతున్న భారతదేశాన్ని రాబోయే పాతికేళ్లలో అభివృద్ధి చెందిన దేశంగా అవతరింప చేయాలని ఆయన ఎర్రకోట బురుజులపై నుంచి పిలుపునిచ్చారు. దేశాన్ని పట్టిపీడిస్తున్న అవినీతిభూతాన్ని పారద్రోలాల్సిన అవసరం గురించి కూడా ప్రస్తావించారు. ఇప్పటికీ భారతదేశం మొత్తం సంపదలో యాభైఎనిమిది శాతంపైగా కేవలం లెక్కపెట్టగలిగిన గుప్పెడు మంది గుప్పెట్లో చిక్కుకుపోయినట్లు అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. మొన్న కరోనా సృష్టించిన బీభత్సంలో పేదరికం మరింత పెరిగిపోయింది. సమస్యల వలయాలు చుట్టుముట్టాయి. ఇప్పటికీ ఆ వలయం నుంచి బయట పడలేక కోట్లాది కుటుంబాలు ఎన్నో అర్థాకలితో అల్లాడుతున్నాయి. జీవనోపాధి కోల్పోయిన కుటుంబాలు నేటికీ విలవిల్లాడుతున్నాయి. ఇలాంటి కరోనా సమయంలో కూడా కొందరు లక్ష్మీపుత్రులు రోజుకు కోట్లాది రూపాయల ఆదాయం సంపాదించగలిగారు. అందుకే ఎలాంటి విపత్తులు వచ్చినా మధ్యతరగతి, పేదలపైనే తీవ్ర ప్రభావం చూపవచ్చు. దేశంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాల ద్వారా పేదల సంఖ్యలో కొంత మార్పు కన్పిస్తున్నా వెచ్చిస్తున్న నిధులు, చేపడుతున్న పథకాల స్థాయిలో పేదల సంఖ్య తగ్గడం లేదు. పేదరిక నిర్మూలన విషయంలో చైనా, ఇండోనేషియా, వియత్నం తదితర దేశాలతో పోలిస్తే భారత్ చాలా వెనుకబడిపోయిందని చెప్పొచ్చు. పేదరిక నిర్మూలనలో భారత్ చెప్పుకోదగిన ప్రగతి సాధించలేదని ఆర్థికరంగ నిపుణులు అంగీకరిస్తున్నారు. కేంద్రప్రభుత్వం వెల్లడిస్తున్న లెక్కల ప్రకారం పరిశీలించినా ఈ విషయం స్పష్టమవుతున్నది. 1990లో భారత్‌లో పేదల సంఖ్య 33కోట్ల ఎనభైలక్షలు ఉండగా అది రెండు దశాబ్దాల తర్వాత ఇరవైకోట్ల పద్దెనిమిది లక్షలకు తగ్గింది. కొన్ని లక్షల కోట్లరూపాయలు వెచ్చించిన తర్వాత పేదల అభ్యున్నతికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి, అమలు చేసిన పిదప పది,పన్నెండు కోట్లు మాత్రమే తగ్గించగలిగారు. అదే సమయంలో పొరుగునున్న చైనాలో నిరుపేదల సంఖ్య డెబ్బైఐదున్నర కోట్ల నుంచి రెండున్నర కోట్లకు తగ్గించుకోగలిగారు. అలాగే బ్రెజిల్, ఇండోనేషియా, వియత్నాం తదితర దేశాలకు కూడా భారత్ కంటే పేదల సంఖ్య అత్యంతవేగంగా గణనీయంగా తగ్గిపోతున్నది. అసలు ప్రపంచం మొత్తం పేదల్లో ముప్పైశాతం మంది భారత్‌లో ఉన్నారనేది ఒక అంచనా. భారత్, ఆఫ్రికా దేశాలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలుగా ఈ పేదరికం తయారవుతున్నది. పేదరికం పెరుగుతున్నదంటే అసమానతలు కూడా పెరిగిపోతుంటాయనేది అందరికీ తెలిసిన నిజం. పారిశ్రామిక ఉత్పత్తి రంగాల్లో చైనా సాధించిన ప్రగతి నుంచి అనేక పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం ఉంది. వ్యవసాయాభివృద్ధి, గ్రామాల్లో వ్యవసాయేతర రంగాల్లో ఉపాధి కల్పన, మౌలిక వసతులతోపాటు మానవ వనరుల అభివృద్ధికి పెట్టిన పెట్టుబడులు లాంటి అంశాల్లో చైనా అనుసరించిన పద్ధతులను దృష్టిలోఉంచుకోవాలి. అన్నింటికంటే ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ఉపాధి కల్పించినట్లయితే పేదరికాన్ని కొంతవరకు ఎదుర్కొనవచ్చు. భారతదేశంలో దాదాపు అరవైశాతం మందికిపైగా వ్యవసాయమే జీవనాధారం కల్పిస్తున్నది. ఆ రంగంలో అనుబంధ వృత్తివ్యాపారాల్లో ఉద్యోగాలను పెద్దసంఖ్యలో అందించగలదు. కేంద్రప్రభుత్వం రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీలు మాటలకే పరిమితమైపోయాయి. రైతులకు వ్యవసాయంలో ఆదాయం రానంతకాలం పేదరికాన్ని దేశం నుంచి పారద్రోలడం అనేది ఆచరణసాధ్యంకాని విషయమని వ్యవసాయరంగ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. మరోకపక్క భారతీయ శ్రామికుల్లో అధికశాతం అసంఘటిత రంగాల్లోనే పనిచేస్తున్నారు. వారికి ఉద్యోగ భద్రత లేదనే చెప్పొచ్చు.కరోనా సమయంలో కోట్లాదిమంది కార్మికులు జీవనోపాధి కోల్పోయి రోడ్లపైకి వచ్చారు. మరోకపక్క పెరుగుతున్న ధరలు, జీవన విధానానికి అనుగుణంగా వారి జీతభత్యాలు పెరగడం లేదు. పాశ్చాత్య దేశాల్లో యాభైశాతంనుంచి ఎనభైశాతంవరకు మహిళలు ఉద్యోగాలు చేస్తుంటే భారత్‌లో మహిళలు ముప్పైశాతానికి మించడంలేదు.ఇతర సేవలుకూడా పేదలకు అందుబాటులో లేవు. పారిశుధ్యలోపాలు, పేదల ఆరోగ్యం, ఎదుగుదలను దెబ్బతీస్తున్నాయి.ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని పరిష్కారంవైపు నిర్మాణాత్మకంగా అడుగులు వేస్తేనే ప్రధాన మంత్రి లక్ష్యం కొంతమేరకైనా నెరవేరే అవకాశం ఉంది.

> సమస్యలను చేపట్టేవారి శక్తి సామర్థ్యాలపై వాటి పరిష్కారం ఆధారపడి ఉంటుంది.



వివేకానంద

> సోమరిలా, బలహీనంగా నూరేళ్ళు బతకడం కన్నా దృఢసంకల్పంతో కొద్ది కాలమైనా జీవించడం ఉత్తమం.



అరిస్టాటిల్

## ప్రజావాక్కు



### ముందు జాగ్రత్త చర్యలు అవశ్యం!

రానున్న కొద్ది రోజుల్లో ఎగువ రాష్ట్రాల్లో, మన రాష్ట్రంలోనూ భారీ వర్షాలు పడతాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేస్తున్న నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. గతంలో ఫలానా ప్రాంతాల్లో పిడుగులు పడతాయని ముందస్తుహెచ్చరికలు ఎలక్ట్రానిక్ మీడియాలో, మొబైల్ ఫోన్‌లలో సంక్షిప్త సందేశాల రూపంలో వచ్చేవి. ఇప్పుడు రావడం లేదు. ఇప్పటికే పిడుగుపాట్లతో అనేక మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. అలాగే సాగునీటి జలాశయాలు భద్రతపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టాలి. భారీ వరదలతో చెరువులు, నదుల గట్లు తెగిపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే అనావృష్టి, అతివృష్టితోరైతాంగం చాలానష్టపోయారు.ప్రభుత్వం ఏమాత్రం అలసత్వం చూపినా భారీ నష్టం జరిగే ప్రమాదం ఉంది.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### సత్సంప్రదాయాలకు తిలోదకాలు!

స్వాతంత్ర్య దినోత్సవ వేడుక సభలో ముఖ్యమంత్రి చేసిన ప్రసంగం చాలా ఎబ్బెట్టుగా ఉందని చెప్పకతప్పదు. ప్రసంగమంతా అబద్ధాలు, పరనింద, స్వోత్కర్షతో ప్రజలు అస్యహించునే విధంగాఉంది. ఆపైన ప్రసంగమంతా ఉచ్చారణ దోషాలతో కర్ణకఠోరంగా ఉంది. రాసుకొచ్చిన ప్రసంగం కూడా సరిగా చదవలేక పోవడాన్ని ఎలాఅర్థం చేసుకోవాలి? పాఠశాల విద్యార్థులుకూడా నవ్వుకుంటున్నారని చెప్పడంలోఅతిశయోక్తి లేదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### సిబ్బంది కొరత అసలు రోగం!

రాష్ట్ర ప్రభుత్వం వైద్యరంగానికి ప్రాధాన్యత అని పదే పదే చెబుతున్నా, ఆచరణలో పూర్తిగా వెనుకబడిపోయింది. తాజాగా ఫ్యామిలీ డాక్టర్ అన్నారు. అదీ అటకెక్కింది! సిబ్బందిని నియమిస్తున్నామంటూ పత్రికల్లో ప్రకటనలు మూడు సంవత్సరాలుగా వింటున్నాం. రాష్ట్రం మొత్తం మీద వైద్య, ఆరోగ్యశాఖలో దాదాపు 20వేల మంది సిబ్బంది కొరత ఉంది. మరోవైపు కేంద్ర పథకాలను కూడా రాష్ట్రం సద్వినియోగం చేసుకోవడం లేదని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి అంటున్నారు. గర్భిణీలకు సాయం ఆపేశారు. బిల్లుల బకాయిలు పేరుకుపోతున్నాయి. వైద్యపరికరాలు పనిచేయవు. విషజ్వరాలతో సరైన వైద్యం అందక పేద ప్రజలు విలవిల్లాడుతున్నారు. అసలు వైద్య, ఆరోగ్యశాఖలే రోగగ్రస్తమైందని చెప్పాలి.

-జి.భారతి, ఏలూరు

### ఇంకెప్పుడు మద్యపాన నిషేధం?

యువత మద్యం మత్తులో తేలియాడుతూ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. నేటి ప్రభుత్వానికి మద్యంపై వచ్చేఆదాయమే ప్రధానంగామారింది.నేటి సమాజంలో మద్యం ప్రజల జీవనంలో భాగం అయిందిఅనేది కొట్టివేయలేం. ప్రజల సంక్షేమం,శ్రేయస్సు కోసంపాటుపడాలి కానీప్రభుత్వం మద్యంతో వ్యాపారం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుంది. గుజరాత్, బీహార్ రాష్ట్రాలు సంపూర్ణ మద్యపానం నిషేధించి అభివృద్ధి సాధిస్తూ ఆదర్శం అయ్యాయి. నేరాలు, మరణాలు తగ్గాలన్నా మద్యపాన నిషేధం చేయాల్సిందే. సామాజిక చైతన్యాన్ని నిర్వీర్యపరిచే మద్యం సంపూర్ణంగా నిషేధించవలసిన అవసరం ఎంతైనా ఉంది. దశలవారీగా నిర్మూలించాలి.

-ఎం.సురేష్‌బాబు, నల్గొండ

### కొలనూరు కేంద్రంగా మండలం ఏర్పాటు!

ఉమ్మడి రాష్ట్రంలో మండల వ్యవస్థ ఏర్పడిన నాటి నుంచి కొలనూరు గ్రామాన్ని మండల కేంద్రంగా చేయాలని చుట్టుపక్కల ఆనుకొని ఉన్నగ్రామాల ప్రజలు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్నారు. కానీ మండలం కేంద్రం ఏర్పడకపోవడం వలన అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న ఓదెల మండలానికి పోవాలంటే ఐదు కిలోమీటర్ల దూరం వెళ్లవలసి ఉంటుంది. సరైన రవాణా సౌకర్యాలు లేవు. అలాగే ప్రస్తుతం ఓదెలమండలంలో ఉన్నకొన్ని గ్రామాల ప్రజలు ప్రజా ప్రతినిధులు కూడా కొలనూరు మండలం కేంద్రం చేయాలని కోరుతున్నారు.అన్ని సౌకర్యాలుకలిగి,నాలుగు దిక్కులరోడ్ సౌకర్యం ఉన్న కొలనూరు గ్రామాన్ని మండల కేంద్రంగా చేయాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

### మహిళలకు రక్షణ కల్పించాలి

ఇటీవల కాలంలో మహిళలపై లైంగికదాడులు, అత్యాచారాలు ఎక్కువైపోయాయి. ముఖ్యంగా ప్రేమోన్మాదుల దాడులు ఎక్కువైపోయాయి. మనం ప్రేమించిన అమ్మాయి సుఖంగా ఉండాలని కోరుకునే వారే నిజమైన ప్రేమికుడు. అంతేకాని అమ్మాయి దక్కకపోతే దాడులుచేయడం, సమంజసంకాదు. ఇటీవల కాలంలో మహిళలపై గ్యాంగ్‌రేప్‌లు ఎక్కువైపోయాయి.పాలకుల నిర్లక్ష్యం వలన ఇటువంటి పరిస్థితులు నెలకొంటున్నాయి. అందువలన మహిళలపై దాడులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలి. మహిళలకు భరోసా కల్పించాలి. యువత అవగాహన కల్పించేలా కార్యక్రమాలు చేపట్టాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఈ విద్యావిధానంతో ఉద్యోగాలొచ్చేనా?

**ఉన్నత విద్యాసంస్థలు కూడా చాలా తక్కువ ఫీజులకే విద్యార్థులకు కోర్సులను అందించడంవల్ల కూడా వీటి ఆదాయం చాలా తక్కువగా ఉంది. ఉన్నత విద్యాసంస్థల బడ్జెట్లో కేవలం ఏడు శాతం లోపే ఆదాయం విద్యార్థుల ఫీజుల ద్వారా లభిస్తుంది. ఒకవేళ ఫీజులు పెంచుదామంటే పేద, మధ్యతరగతి వర్గాలకు ఉన్నత విద్య అందని ద్రాక్షగానే మారుతుంది. ప్రస్తుతం విదేశాల్లోనే ఉన్నత విద్యాసంస్థలు మార్కెట్లో డిమాండ్ ఉన్న కోర్సులను రూపొందించి వాటిలో చదవడానికి విద్యార్థులకు బ్యాంకుల ద్వారా లోన్లను ఇప్పిస్తూ ఉద్యోగాలు వచ్చిన తర్వాత వాటిని తీర్చడానికి వెసులుబాటు కల్పిస్తున్నాయి. అదేవిధంగా మనదేశంలోని విద్యాసంస్థలు కూడా 'నేడు చదువుకో, రేపు ఫీజు కట్టు' వంటి పథకాల ద్వారా విద్యార్థులకు అవకాశాలు కల్పిస్తే మరింత మంది ఉన్నతవిద్య వైపు ఆకర్షింపబడటమే కాకుండా వారికాళ్ల మీద వాళ్లు నిలబడటానికి కూడా అవకాశం ఏర్పడుతుంది.**

స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుండి మనదేశం ఉన్నత విద్యారంగంలో చెప్పుకోదగ్గ అభివృద్ధిని సాధించిందని చెప్పవచ్చు. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో అంటే 1950 దశకంలో మనదేశంలో 20 విశ్వవిద్యాలయాలు ఉంటే నేడు 1040 విశ్వవిద్యాలయాలు నడుస్తున్నాయి. సుమారుగా 39 మిలియన్ల ఈ విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యను అభ్యసిస్తూ దేశ స్థూల ప్రవేశాల నిష్పత్తిని 27శాతానికి తీసుకువెళ్లారు. రాశి పరంగా దేశంలో సరిపడినన్ని విశ్వవిద్యాలయాలు ఉన్నప్పటికీ వాసిపరంగా మాత్రం మనం వెనుకబడే ఉన్నామని చెప్పకతప్పదు. కేవలం 10 శాతం ఉన్నత విద్యాసంస్థలు మాత్రమే అంటే కేవలం 135 మాత్రమే జాతీయ ప్రాముఖ్యతగల సంస్థలుగా అంతర్జాతీయ ప్రమాణాలతో కొనసాగుతున్నాయి. గత రెండు వందల సంవత్సరాలుగా శాస్త్ర సాంకేతికరంగాలలో గణనీయంగా వచ్చిన మార్పులకు అనుగుణంగా పారిశ్రామిక రంగం ఏవిధంగా అయితే అభివృద్ధి చెందుతూ వచ్చిందో అదే విధంగా విద్యారంగం కూడా సమాంతరంగా ఎదుగుతూ వచ్చింది.1784లో మొదలైన మొదటి పారిశ్రామిక విప్లవంలో ఆవిరియంత్రాలు, మరయంత్రాలను కొనుగొంటే, 1873లో వచ్చిన రెండవ పారిశ్రామిక విప్లవం ద్వారా విద్యుత్ శక్తిని పరిశ్రమల్లో వాడుకుంటూ పెద్దఎత్తున ఉత్పత్తిని ప్రారంభించారు. ఇక 1969 దశకంలో ప్రారంభమైన మూడవ పారిశ్రామిక విప్లవంలో కంప్యూటర్లు కనుక్కోవడం ద్వారా పరిశ్రమలలో ఆటోమేషన్ మొదలైంది. నేడు కొనసాగుతున్న నాలుగో పారిశ్రామిక విప్లవంలో రాబోట్లు, కృత్రిమమేధా, యంత్ర అభ్యాసన వంటి వినియోగం ద్వారా పారిశ్రామిక ఉత్పత్తి గణనీయంగా పెరుగుతూ వస్తుంది. ఇదే విధంగా మొట్టమొదటి విద్యావిధానంలో ఉపాధ్యాయులు గణనీయమైన పాత్ర పోషించారు. గురుకులాలకు వెళ్లి అక్కడ గురువుల దగ్గర అభ్యాసన చేస్తూ విద్యార్థులు జ్ఞానాన్ని పొందేవాళ్లు. క్రమేణా విద్యుత్ శక్తి,కంప్యూటర్లు,అంతర్జాలం వంటి ఆధునిక సాంకేతిక ఆవిష్కరణలతో విద్యారంగం కూడా కొత్త పుంతలు తొక్కుతూ నేడు నాలుగవ విద్యావిప్లవం లేదా విధానంలోకి అడుగుపెట్టింది. ప్రస్తుతం ఉన్న విద్యా విధానంలో విద్యార్థులు ఎక్కడి నుంచి అయినా ఎప్పుడైనా వాళ్లకు అవసరమైన పాఠ్యాంశాలను నేర్చుకోవడానికి అవకాశం ఏర్పడింది. కరోనా నేపథ్యంలో

**అలేఖ్య**

గురువు పాత్ర పరిమితం అయిపోయింది. గురువు నేడు బోధకుడిగా కాక ఒక మార్గదర్శిగా, సలహాదారుడిగా మాత్రమే మెలగాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. నేటి పాఠ్యాంశాలు సైతం సరికొత్త శాస్త్ర సాంకేతిక అంశాలు నాయకత్వ నైపుణ్యాలు నూతన ఆవిష్కరణ ఉత్పాదక అంశాలు వంటి వాటికి ఎక్కువ ప్రాముఖ్యతను ఇస్తున్నాయి. తరగతి లోపల అభ్యాసం కన్నా తరగతి



బయటే ఎక్కువ నేర్చుకోవడానికి నేటి విధానం ప్రాముఖ్యతను ఇస్తోంది. నేటి చదువులు అన్నీ కూడా మార్కెట్ అవసరాలకు అనుగుణంగా మారిపోతున్నాయి. కాబట్టి అధ్యాపకులు కూడా వాటికి అనుగుణంగా తమ ఆలోచనా విధానాన్ని మార్చుకోవాల్సిన అవసరం ఉంది. ఐఐటీలు, ఎన్ఐటిలు వంటి సంస్థలు ఇప్పటికే నాణ్యతాప్రమాణం కార్యక్రమాలను నిర్వహిస్తూ అధ్యాపకులకు నూతన అంశాలలో శిక్షణ ఇస్తున్నాయి. అనేక అంతర్జాతీయ పరిశ్రమలు నేడు సరికొత్త శాస్త్రసాంకేతిక అంశాలైన కృత్రిమ మేధ, యంత్ర అభ్యాసనం, క్వాంటం కంప్యూటింగ్ వంటి వాటిలో పరిశోధనలకుగాను పెద్దఎత్తున నిధులు వెచ్చిస్తున్నాయి. ఆధునిక విజ్ఞానశాస్త్ర రంగాలలో పరిశ్రమలకు చెందిన పరిశోధనాశాలలు ముందడుగులు వేస్తుండగా దురదృష్టవశాత్తు ఉన్నత విద్యాసంస్థలు మాత్రం వెనుకబడే ఉన్నాయని చెప్పడంలో ఏమాత్రం సందేహం అక్కర్లేదు. నూతన ఆవిష్కరణలో ఆధిపత్యం కోసం, వాటి హక్కులను కైవసం చేసుకోవడం కోసం పరిశ్రమలు తహతహలాడుతూ ఉంటాయి. కానీ ఇటువంటి ధోరణి వల్ల సమాజానికి పెద్దగా మేలు జరగదు. పరిశోధన ఫలితాలు సమాజ మొత్తానికి సమానంగా అందాలి. అది కేవలం విద్యాసంస్థల వల్ల సాధ్యం అవుతుంది. ఉన్నత విద్యాసంస్థలు నూతన ఆలోచనల వినూత్న ఆవిష్కరణల పరిశ్రమలుగా మారితే తప్ప ఇది సాధ్యపడదు. ఇది సాధ్యం అవ్వాలి అంటే ఉన్నత విద్యాసంస్థలు బహుళ రంగాలలో పరిశోధనలకు పెద్దపీట వేయాలి. భిన్నధ్రువాలు విభిన్న మేధస్సులు ఒక దగ్గర చేరినప్పుడే నూతన ఆవిష్కరణలు సాధ్యమవుతాయి. ఉన్నత విద్యాసంస్థలు అంతర్జాతీయ స్థాయిలో విదేశీ సంస్థలతో శాస్త్రసాంకేతిక రంగాలలో సహాయ సహకారాలు పొందుతూ తమ ప్రాంతంలోని సమస్యలకు పరిష్కారాలను కనుగొనటానికి ముందడుగు వేసినప్పుడే గ్రామీణ భారతావని అభివృద్ధి చెందుతుంది. సమాజంలోని సమస్యలను పరిష్కరించినప్పుడే విజ్ఞానాన్ని సంపదగా మార్చగలం. విభిన్నమైన ఆర్థిక నమూనాలతో ఉన్నత విద్యాసంస్థలు పనిచేసినప్పుడే అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చెందగలవు. ఈ దిశగా ప్రయాణించినప్పుడు ఉన్నత విద్యాసంస్థలు ప్రభుత్వ ఆర్థిక సహాయం కోసం చూడకుండా తమ కాళ్ల మీద తాము నిలబడగలవు. కానీ దురదృష్టవశాత్తు మనదేశంలోని ఉన్నత విద్యాసంస్థలు ఎక్కువ శాతం ప్రభుత్వ నిధులపై ఆధారపడి పనిచేస్తున్నాయి. ఉన్నత విద్యాసంస్థలు కూడా చాలా తక్కువ ఫీజులకే విద్యార్థులకు కోర్సులను అందించడం వల్ల కూడా వీటి ఆదాయం చాలా తక్కువగా ఉంది. ఉన్నత విద్యాసంస్థల బడ్జెట్లో కేవలం ఏడు శాతంలోపే ఆదాయం విద్యార్థుల ఫీజుల ద్వారా లభిస్తుంది. ఒకవేళ ఫీజులు పెంచుదామంటే పేద, మధ్యతరగతి వర్గాలకు ఉన్నత విద్య అందని ద్రాక్షగానే మారుతుంది. ప్రస్తుతం విదేశాల్లోనే ఉన్నత విద్యాసంస్థలు మార్కెట్లో డిమాండ్ ఉన్న కోర్సులను రూపొందించి వాటిలో చదవడానికి విద్యార్థులకు బ్యాంకుల ద్వారా లోన్లను ఇప్పిస్తూ ఉద్యోగాలు వచ్చిన తర్వాత వాటిని తీర్చడానికి వెసులుబాటు కల్పిస్తున్నాయి. అదేవిధంగా మనదేశంలోని విద్యాసంస్థలు కూడా 'నేడు చదువుకో, రేపు ఫీజు కట్టు' వంటి పథకాల ద్వారా విద్యార్థులకు అవకాశాలు కల్పిస్తే మరింత మంది ఉన్నత విద్య వైపు ఆకర్షింపబడటమే కాకుండా వారికాళ్ల మీద వాళ్లు నిలబడటానికి కూడా అవకాశం ఏర్పడుతుంది. ●

# రుష్దీపై దాడి వాక్స్వాతంత్ర్యాన్ని హరించడమే!

**పూసాల సత్యనారాయణ**

ఒక కలం లక్ష మెదళ్ల కదలికనే కాదు, ప్రపంచ దేశాలలో మిలియన్స్ మందిలో అక్షరం చెలరేగింది. సంచలనం సృష్టించింది. ఆ కలం మరెవరిదో కాదు సల్మాన్ రుష్దీది. సాహిత్య ప్రపంచంలో ఈయన పేరు తెలియని వారంటూ ఉండరు. ఈయనపై హత్యాప్రయత్నం దుండగులు చేసిన దాడిని అనేక దేశాలు ముక్తకంఠంతో ఖండించాయి. మన దేశ సాహితీవేత్తలు నుండి కనీస సానుభూతి కూడా రాకపోవడం సాహితీలోకాన్ని ఆశ్చర్యంలో ముంచెత్తింది. భావాలను వ్యక్తీకరించే స్వాతంత్ర్యం ప్రతి కవికి, ప్రతి రచయితకు ఉంటుంది. 'అర చేతిని అడ్డుపెట్టి, సూర్యకాంతిని ఆపలేరు.' మతాలు, కులాలు, సంస్కృతులు ప్రాంతాలను బట్టి మనం సృష్టించుకున్నవి మాత్రమే. మనిషిలో ప్రవహించేది అందరిలో ఎర్రటి రక్తమే. ఈ విశాల దృక్పథం మరచి మానవత్వం మట్టిలో కలిపి ఊచకోత కోయడం సరైనది కాదు.రుష్దీ నేపథ్యానికి వస్తే భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన యేడాదే ముంబాయిలోని కాశ్మీరీ ముస్లిం కుటుంబంలో 19 జనవరి 1947లో జన్మించాడు. భిన్నమైన ఆలోచనలు ఆయనలో సుడులు తిరిగేవి. నాటి నుండి నేటి వరకు పరిణామం చెందిన మనిషి మనుగడను జీర్ణించుకున్నవారు హేతువాదులుగా కానీ నాస్తికులుగా కానీ మారవచ్చు. దేవుడిని కొలిచే వాడిగా కూడా ఉండవచ్చు. ఆయన సాహిత్యంలో నాస్తిక భావాలు తొంగి చూస్తాయి అనడంలో సందేహం లేదు. ప్రశ్నించేతత్వం, తర్కం ఆయన సొంతం. అన్ని కోణాలలో విషయాలను ఔపోసన పట్టి తన భావాలకు ఇచ్చిన రూపాలే అతని నవలలు. భారతదేశంలో పుట్టిన బ్రిటన్ పౌరసత్వం తీసుకొని ఇప్పుడు అమెరికా వారసత్వంతో అక్కడే స్థిరపడ్డారు. 1947 ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్యం వచ్చిన అర్ధరాత్రి అవభక్త భారత దేశంలో జన్మించిన పిల్లలపై ఒక నవల రాశారు. దాని పేరు 'మిడ్‌నైట్ చిల్డ్రన్స్' పుస్తకం ఎంతో పాపులర్ అయింది. ఈ నవలకు బుకర్‌ప్రైజ్ కూడా వచ్చింది. 1988లో మరో పుస్తకం రాశాడు. దాని పేరు'సాటానిక్ వెర్సెస్' ఈ పుస్తకంపై గాలి దుమారం రేగింది. వివాదాలతో రక్తపాతం కూడా జరిగింది.ఈ పుస్తకం భారతదేశంలో కూడా నిషేధించారు. సాటానిక్ వె' పుస్తకంపై విచారించకుండానే దానిని అర్థం చేసుకోకుండానే నిషేధించడం సరైనది కాదని అనేక ఇంటర్వ్యూలలో తన అభిప్రాయం వెలిబుచ్చాడు. ఇరాన్ అతనిపై ఫత్వా జారీ చేసింది.బ్రిటన్ వీధుల్లో రుష్దీ దిష్టిబొమ్మలు తగలబెట్టారు. దీని తర్వాత అతను దాదాపు ఒక దశాబ్దం పాటు అండర్ గ్రౌండ్‌కు వెళ్లాల్సి వచ్చింది. అయినా అప్పటికి కూడా రాయడం ఆపలేదు. ఒక కవి ఒక రచయితగా అభిప్రాయాలు వెలిబుచ్చే స్వాతంత్ర్యం లేదా అన్నది మిలియన్స్ సంధించే ప్రశ్న. 16వ శతాబ్దంలో శాస్త్రవేత్తలు పరిశోధనలు చేసి సృష్టి రహస్యాలు కొనుగొంటే మతాధికారుల నుండి బాధలు తప్పించుకోలేకపోయారు. గెలీలియో టెలిస్కోప్ ద్వారా అనేక పరిశోధనలు చేసి భూమి తిరుగుతుందని కోపర్నికస్ చెప్పింది సత్యమని ప్రకటించినందులకు చర్చ్ అధికారులు అతనికి పిచ్చెక్కిందని ఎగతాళిచేసి జీవిత ఖైదీ విధించి హింసకు గురిచేశారు. అతను మరణించిన తర్వాత కూడా స్మశానంలో స్థానం ఇవ్వద్దని, సంతాప సభలు పెట్టవద్దని చర్చ్ తీర్మానించడం చరిత్రలో మరపుకు కాని సంఘటన. అనేక సమస్యలు ఎదుర్కొన్నా చివరికి సత్యమే జయించింది. భూమి గుండ్రంగానే ఉండి తన చుట్టూ తాను తిరుగుతూ సూర్యుని చుట్టూ తిరుగుతుందని రుజువైంది. 'యధార్థవాది లోక విరోధి' అన్న చందంగా ఉంది. హేతువాది అయిన రచయిత సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగంగారు తన రచనలలో సతీసహగమనం విడనాడాలని, బాల్య వివాహం జరుపరాదని, విధవ వివాహాలు చేసుకోవచ్చని పిలుపు ఇచ్చినందుకు ఆయనపై సనాతనులు దాడిచేశారు.మతం పేరిట సాగుతున్న అంటరానితనాన్ని ఖండిస్తూ జాషువాకవితలు సమాజంలో మార్పుతీసుకొని వచ్చాయి. రుష్దీ విషయానికి వస్తే సాటనిక్ వెర్సెస్ నవల ఇస్లాం మతానికి వ్యతిరేకంగాఉందంటూ వివాదాలు మొదలయ్యాయి. ఇస్లాం మతానికి వ్యతిరేకంగా రచనలు చేసి ఇస్లాం దేవుడిని అవమాన పరచాడని పెద్దఎత్తున గొడవలు మొదలు పెట్టారు. ఇతను రాసిన నవలలోని విషయాలను జీర్ణించుకోలేని ఛాందసవాదులు రుష్దీనిచంపడానికిపథకాలు వేశారు. ఇరాన్‌లో రిపబ్లిక్ వ్యవస్థాపకుడు అత్యున్నత నాయకుడు అయిన ఆయతుల్లా రుహల్లా ఖోమేనా 1989లో అతనికి వ్యతిరేకంగా ఫత్వా జారీ చేశాడు. రుష్దీని చంపిన వారికి 26 కోట్ల రివార్డుకూడా ప్రకటించారు.ఇటీవల న్యూయార్క్‌లోసల్మాన్ రుష్దీ సాహితీ సభలో ప్రసంగిస్తున్న సమయంలో ఆకస్మాత్తుగా భద్రత సిబ్బందిని పక్కకునెట్టి స్టేజిపైకి దూసుకువెళ్లిన దుండగుడు కత్తితో రుష్దీపై నిర్దాక్షిణ్యంగా దాడి చేయడం సాహితీ లోకాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇండియాకు చెందినపలువురు ప్రముఖులు కాంగ్రెస్ నేత శశిథరూర్ బ్రిటన్, ఫ్రెంచ్ నేతలు సైతం ఈ దుశ్చర్యను ఖండించారు. ఈదాడిని వాక్ స్వాతంత్ర్యంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. పాకిస్థాన్‌లో మాత్రం సంబరాలు చేసుకొన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తి న్యూజెర్సీకి చెందిన 24ఏళ్ల యువకుడు హడిమేటర్‌గా పోలీసులు గుర్తించారు. ఏదిఏమైనా రచయితల కలం నుండి భావాలు సెలయేరులా దూకుతూ ఉండాలని ఇటువంటి దాడులు ముమ్మందు పునరావృతం కావద్దని ఆశిద్దాం. రుష్దీపై కత్తివేటు సాహిత్యంపై మూకుమ్మడి వేటకొడవల్ల వేటుగా పరిగణించి సాహితీ లోకం ఖండించాలి. మానవత్వం పరిమళించాలి. ●



సల్మాన్ రుష్దీ

# న్యాయస్థానాల తీర్పులలో జాప్యమెందుకు?



మునిగంటి శత్రుఘ్నచారి

మహాత్మాగాంధీ న్యాయస్థానాల విధి నిర్వహణలో, తీర్పులలో రెండుమాటలు చెప్పారు. నూరు మంది అపరాధులు తప్పించుకొనిపోయినా సరే ఒక్క నిరపరాధి కూడా శిక్షించబడకూడదుఅని. తరువాత ఈ మధ్యకాలంలో ఇంకో మాట వెలుగులోకి వచ్చింది. మన న్యాయస్థానాలలో గెలిచిన వాడు ఓడినవాడితో సమానం. ఓడినవాడు చచ్చినవాడితో సమానం అని. మొదటిది పెద్దగా ప్రాచుర్యం పొందలేదు. ప్రజలు కూడా అంతగా అంగీకరించలేదు. రెండవది మాత్రం బహుళ ప్రాచుర్యంపొందింది. ప్రజల అభిమానం చూరగొన్నది. కారణం న్యాయస్థానాలలో విచారణ సంవత్సరాలుగా జాప్యం జరుగుతుండడం చేత. వెయ్యి సంవత్సరాల క్రితం హైదరాబాద్ నుండి ఢిల్లీకి గుర్రాలపై వెళ్లే వారట. అందుకు నాలుగు రోజులు పట్టేదట.అంటే 96 గంటలు. ఆ తర్వాత రైళ్లువచ్చిన తర్వాత ఒక రోజు అంటే 24 గంటలు. ప్రస్తుతం విమానంలో అయితే రెండు గంటలే. అనగా 96 గంటల నుంచి రెండు గంటలకు చేరింది. ప్రపంచంలో అన్ని కూడా ఆధునీకరించబడి అత్యంత వేగవంతమయ్యాయి. ఒకప్పుడు మన పక్క ఊరిలో ఏమైనా జరిగితే ఆ ఊరి వ్యక్తి వచ్చి చెప్పే వరకు తెలిసేదికాదు. మరి ఇప్పుడు ప్రపంచంలో 106 దేశాలలో ఏం జరిగింది, జరుగుతుంది అనేవి మనకు తెలుస్తుండడమే కాక సెల్‌ఫోన్ ద్వారా ప్రత్యక్షంగా చూస్తున్నాం. అన్ని విషయాలలో దేశం అత్యంత ఆధునీకరణవైపు శరవేగంగా పరుగెడుతున్నప్పుడు శాస్త్ర, సాంకేతిక, వైద్య,విద్య, విజ్ఞాన, అంతరిక్ష మొదలైన రంగాలు పురోగతివైపు పయనిస్తుంటే న్యాయస్థానాలలో మాత్రం విచారణ అలాగే ఉంది. మే నెలలో ఓ వార్త అన్ని పత్రికలలో ప్రముఖంగా ప్రచురించబడింది. బీహార్ రాష్ట్రంలో ఓ నేరం కింద 23 సంవత్సరాల యువకుడు పట్టుబడి జైలుకు పంపబడినాడు. 28 సంవత్సరాలు విచారణ జరిగిన అనంతరం ఈ సంవత్సరం మే నెలలో తుది తీర్పువెలువడింది. విచారణలో నీవు నేరం చేయలేదని తేలింది. నిరపరాధివి కావున ఇక ఇంటికి వెళ్లవచ్చు అని న్యాయమూర్తి తీర్పు చెప్పారు. అది విని ఆ వ్యక్తి కిందపడిపోయి బిగ్గరగా ఏడుస్తూ కొట్టుకున్నాడట. 1994లో నేను పట్టుబడినప్పుడే అపరాధిగా శిక్షవేసి ఉంటే ఆరునెలలు జైలు శిక్ష, రెండువేల జరిమానా విధించేవారట అడ్వకేట్ చెప్పినాడు. కాని ఇప్పుడు నన్ను నిరపరాధిగా ప్రకటించి ప్రయోజనమేముంది. 28 సంవత్సరాలు జైలు జీవితం గడిపాను. అడ్వకేట్‌కు యాభై లక్షలపైన ఖర్చు అయింది. అంతేకాకుండా ఇప్పుడు నా వయసు 51ఏళ్లు అని ఏడ్చుకుంటూ కోర్టు బయటకు వచ్చాడట. ఇటువంటి కేసులు



మనదేశంలో చాలా జరుగుతున్నాయి. విపరీతమైన జాప్యం వల్ల నిరపరాధులు కూడా శిక్షఅనుభవించినట్టు అవుతున్నది. పది సంవత్సరాలకుపైగా విచారణలో ఉన్నకేసులు మనరాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్ నగరంలోనే లక్షలసంఖ్యలో ఉన్నాయి.కోర్టుల చుట్టూ తిరిగి విసుగు చెందుతున్నారు. అందుకే గెలిచినవాడు ఓడిపోయిన వాడితో సమానం.ఓడినవాడు చచ్చినవాడితో సమానం.అనేసామెత బహుళ ప్రచారంపొందింది. అంతేకాకుండా అక్షరసత్యం కూడా అయింది. ఈ మధ్యనే కడపజిల్లా రాయచోటిలో ఓ అత్త కోడలు తలనరికి, ఆ తలను తీసుకొని పోలీసుస్టేషన్‌కు వెళ్లి పోలీసులకు లొంగిపోయింది. ఆమెను క్షణాలలోనే కోర్టుకు తరలించి న్యాయమూర్తి ముందు నిలబెడితే ఆమెకు గంట, రెండు గంటలలో తగిన శిక్ష విధించవచ్చుకదా! ఇంకా దానికి విచారణ, సాక్షాలు,రుజువులు ఎందుకు?వాదనలు, ప్రతివాదనలు ఎందుకు?ఇక ప్రతిరోజు పత్రికలలో చూసే మరో వార్త ఏమిటంటే అక్రమ సంబంధానికి భార్య అడ్డువస్తున్నదని భార్యని చంపిన భర్త, భర్త అడ్డువస్తున్నాడని ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య. ఇటువంటివి దేశంలో సర్వసాధారణమైనవి. వీటిలో అపరాధులకు శిక్షలు విధించడంలో విపరీతమైన జాప్యమెందుకు? వారం పది రోజులలోనే కఠిన శిక్షలువిధించి, ఆ శిక్షల విషయాలు కూడా పత్రికల్లో ప్రచురిస్తే ఇటువంటివి చేయాలనుకునేవారిలో కొంత భయం ఏర్పడుతుంది. ఇలాంటి నేరాలు తగ్గుముఖం పడతాయి. కోర్టు కేసుల విచారణలలో విపరీతమైన జాప్యంవల్ల ముఖ్యంగా నాలుగు నష్టాలు జరుగుతున్నాయి. ఖర్చులు పెరగడం. రాష్ట్ర ప్రభుత్వం జైళ్లశాఖ కోసం కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నది.ఖైదీలకు ఉదయం టీ, టిఫిన్లు, మధ్యాహ్నభోజనం, రాత్రిభోజనం.జంటనగరాలలో ఉన్న దాదాపు 40 కోర్టులకు విచారణ నిమిత్తం ఖైదీలను వ్యానులలో తీసుకురావాలి. వాళ్లకు కాపలాగా ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్లు ఉండాలి. విచారణ జాప్యం వల్ల కారాగారాలు ఖైదీలతో కళకళాడుతున్నాయి. విచారణలో జాప్యంవల్ల రుజువులు, సాక్ష్యాలు తారుమారు అవడానికి అవకాశం ఉంటుంది.అందుకే అపరాధులు నిరపరాధులుగా విడుదల అవుతున్నారు. అలాగే కోర్టులు అంటే గౌరవం, భయం లేకుండాపోతున్నది. ఓ యాభై, అరవై ఏళ్లక్రితం నేరస్తులలో కోర్టులంటే భయం ఉండేది. కానీ ఇప్పుడు ఆ భయం నేరస్తులలో కన్పించడంలేదు.పట్టుబడితే శిక్ష ఇప్పుడు పడుతుందా? ఎన్నిఏళ్లకు పడుతుందో? అప్పటి వరకు ఏదోరకంగా మనం బయటపడవచ్చు అనే భావన కలుగు తుంది. అంతేకాకుండా ఈ జాప్యం వల్ల నిరపరాధులకు కూడా కఠినమైన శిక్షలు పడ్డట్టు అవుతున్నది. విలువైన కాలం వృధా అవుతున్నది. అంతేకాకుండా సమాజంలో గౌరవమర్యాదలు పాడై పోతున్నాయి. వీటన్నింటికి ఏకైక మార్గం విచారణ వేగవంతం అవ్వాలి. గంటలోపే నేరస్తులు సెల్‌ఫోన్ల ద్వారా పట్టుబడుతున్నా రు.కాని విచారణ వేగం కావడం లేదు. ఈ విషయంపై రాష్ట్రాల న్యాయశాఖ మంత్రులు, ఆశాఖలలోని ఉన్నత అధికారులు, న్యాయమూర్తులు, పోలీసు ఉన్నతాధికారులు సమావేశమై కేసుల విచారణ వేగవంతమవడానికి మార్గాలను అన్వేషించాలి. అప్పుడే అపరాధికి శిక్షపడుతుంది. ఏశిక్షపడిందో పత్రికలలో ప్రచురించాలి. దీనివల్ల నేరం చేయాలనుకునేవాళ్లు కొంతవరకు భయపడతారు.దీంతో కొంతవరకు నేరాలు తగ్గవచ్చు. అప్పుడే న్యాయస్థానంపై గౌరవం పెరుగుతుంది. ●

(రచయిత: సూపరింటెండెంట్ (రిటైర్డ్) క్రిమినల్ కోర్టు)

# మద్యం దుకాణం మాకొద్దు బాబోయ్...

గుంటూరు, ఆగస్టు 17, ప్రభాతవార్తః కొత్త మద్యం దుకాణం ఏర్పాటుపై చౌడవరం పరిధి దాసరిపాలెం గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరపాలకసంస్థ పరిధి 26వడివిజన్‌లోని దాసరిపాలెం ప్రధానరహదారిపై ఒక ఇంట్లో కొత్తగా బార్‌అండ్ రెస్టారెంట్ ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామస్థుల దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో బుధవారం బార్ ఏర్పాటుచేసే ఇంటి వద్ద వారు ఆందోళన చేపట్టారు. మద్యం దుకాణం మాకొద్దు బాబోయ్.... అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గతంలోరెండు సార్లు ఇక్కడ దుకాణం ఏర్పాటుచేస్తుంటే స్థానిక ఎమ్మెల్యే మేకతోటి సుచరిత దృష్టికి తీసుకువెళితే ఆమె వెంటనే స్పందించి నిలిపివేసిందన్నారు.



రాజకీయ అండతో మరళామూడో సారి దుకాణం ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలిసిందన్నారు. ఈ ప్రాంతంలో ఇంజినీరింగ్ విద్యాసంస్థలతో పాటుగా ఆధ్యాత్మిక కేంద్రాలు ఉన్నాయని, నిత్యంగ్రామ మహిళలు ఇటుగా తిరుగుతూ పనులకు వెళతారని అన్నారు. ఈ విషయాన్ని మరళా ఎమ్మెల్యే సుచరిత దృష్టికి తీసుకువెళ్లామని, ఆమె పరిష్కరిస్తారని తాము భావిస్తున్నట్లు వెల్లడించారు. ఆమె జోక్యం చేసుకుంటేనే సమస్య తీరుతుందనే నమ్మకం తమకు ఉందన్నారు. కార్యక్రమంలో ముద్రబోయిన రవి, సత్యనారాయణ, చిన్న, ఏసోబు, అగ్గి రాముడు, శ్యామ్‌బాబు, వినాయక్, రామారావు, రాజేష్, శ్యామ్, శేషయ్య, ఏసురత్నం, జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి క్రేన్ ఫౌండేషన్ దాతృత్వం అభినందనీయం

గుంటూరు కల్చరల్, ఆగస్టు 17, ప్రభాతవార్త : మహిళలు విద్య నేర్వడం ద్వారా ఆ సమాజం సత్వర అభివృద్ధి చెందుతుందన్న విశ్వాసంతో క్రేన్ ఫౌండేషన్ ద్వారా సంస్థ చైర్మన్ గ్రంధి వెంకట సత్యలక్ష్మీ కాంతారావు ఉదారంగా ముందుకు వచ్చి బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఎంతైనా అభినందనీయమని రాష్ట్ర కళాశాల విద్య కమిషనర్ పోలా భాస్కర్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక సాంబశివపేట ప్రభుత్వ మహిళా కళాశాల ఆవరణలో క్రేన్ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో



వసతి గృహ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కమీషనర్ ఆఫ్ కాలేజ్ ఎడ్యుకేషన్ పోలా భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి విద్యాభివృద్ధి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి కళాశాలలో మౌలిక వసతులతో పాటు స్కిల్ డెవలప్‌మెంట్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఉద్యోగాల కల్పన సత్వరం జరుగుతుందని చెప్పారు. ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టుల త్వరలో భర్తీచేస్తామని తెలిపారు. క్రేన్ ఫౌండేషన్ చైర్మన్ జివిఎస్ఎల్ కాంతారావు మాట్లాడుతూ తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రెండంతస్తులలో 100మంది విద్యార్థినులకు అన్ని వసతులతో కూడిన వసతి గృహాన్ని నిర్మించబోతున్నట్లు వివరించారు. చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షులు ఆతుకూరి ఆంజనేయులు మాట్లాడుతూ ఆధ్యాత్మిక, సేవా రంగాలతోపాటు విద్యారంగానికి ఇతోధికంగా చేయూత అందిస్తున్న కాంతారావు నగరానికి గర్వకారణం అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్ వి.రమాజోత్స్న కుమారి మాట్లాడుతూ తమ హాయాంలో వసతి గృహ నిర్మాణం జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో కొత్తమాసు నందు, కనిగల్పుల కాశీనాథ్ బాబు, నేరెళ్ళ హరిప్రసాద్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.కవిత, వార్డెన్ సుబ్బరత్నం, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 2నాటికి టిడ్కో గృహాల లబ్దిదారులకు అప్పగింత

మంగళగిరి, ఆగస్టు 17, ప్రభాతవార్త : పట్టణ ప్రాంతాల్లోనిర్మించిన జగనన్న నగర్ టిడ్కో గృహసముదాయాలలో మౌలిక సౌకర్యాల పనులను త్వరితగతిన పూర్తిచేసి అక్టోబర్ 2నాటికి లబ్దిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని జిలా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్మించిన జగనన్ననగర్ టిడ్కో గృహ సముదాయాల్లో జరుగుతున్న మౌలిక వసతుల పనులను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి శాసనమండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు, మంగళగిరి శాసనసభ్యులు ఆళ్ళ రామకృష్ణారెడ్డి, మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శారదాదేవిలతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న నగర్ గృహసముదాయాల్లో మౌలికవసతులు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి ప్రాతిపదికన పూర్తిచేయాలన్నారు. ఎమెల్సీ మురుగుడు



హనుమంతరావు ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి, పిడి మెప్మా వెంకటనారాయణ, అసిస్టెంట్ డైరెక్టర్ చేనేత మరియు జౌళిశాఖ వనజా, అడిషనల్ కమీషనర్ హేమామాలిని, టిడ్కో అధికారులు, ఏజెన్సీ ప్రతినిధి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


ప్రభాత వార్త

## స్టాఫ్ రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పల్నాడు, గుంటూరు జిల్లాల్లో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తి గలవారికి స్టాఫ్‌రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**స్టాఫ్ రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు**

మాచర్ల, పిడుగురాళ్ళ, సత్తెనపల్లి, పత్తిపాడు, పెదకూరపాడు, పెదకాకాని

దుగ్గిరాల, నిజాంపట్నం, చెరుకుపల్లి, మేడికొండూరు, చేబ్రోలు

ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటాతో సంప్రదించగలరు

'వార్త' యూనిట్ కార్యాలయము

NH-5, చిలకలూరిపేట రోడ్, అంకిరెడ్డిపాలెం, గుంటూరు

ఫోన్ : 98481 71767


# గుంటూరు వార్త

# సజావుగా ప్రారంభమైన ఏపిసెట్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగష్టు 17, ప్రభాతవార్త : యూనివర్సిటీలో ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ బుధవారం సజావుగా ప్రారంభమైంది. ప్రారంభ కార్యక్రమానికి



ఉన్నత విద్యామండలి సెక్రెటరీ డాక్టర్ సుధీర్‌ప్రేమ్‌కుమార్ హాజరై 100మీటర్ల పరుగు పరీక్షను ప్రారంభించారు. తొలిరోజు 441మంది విద్యార్థులు ఈ పరీక్షలకు పిలువగా వారిలో 310మంది అభ్యర్థులు హాజరయ్యారని పిసెట్ కన్వీనర్ డాక్టర్ పి.జాన్సన్ తెలిపారు. రెండవరోజు పరీక్షలకు హాల్‌టికెట్ నెంబర్ 10442నుంచి 10883వరకు గల అభ్యర్థులు పిసెట్‌కు హాజరు కావాలని జాన్సన్ సూచించారు.

# వైకాపా పాలనకు ప్రజలు చరమగీతం పాడాలి

గుంటూరు అర్బన్, ఆగష్టు 17, ప్రభాతవార్త : అసమర్థ పాలనతో అతికొద్ది కాలంలో ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్న సీఎం జగన్‌రెడ్డి పాలనకు రాష్ట్రప్రజలు చరమగీతం పాడాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ నిమ్మల శేషయ్య పేర్కొన్నారు. బుధవారం స్థానిక మల్లికార్జునపేటలో జంగం కులస్తుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శేషయ్య మాట్లాడుతూ వైకాపా దుర్మార్గ పాలనలో రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలో ఉందన్నారు. పెరిగిన నిత్యావసర ధరలు, వివిధ రకాల పన్నుల పేరుతో వైకాపా బాదుడు పథకంలో పేద, సామాన్య ప్రజలు జీవించలేని దయనీయ పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయని వాపోయారు. రామ రాజ్యాన్ని తలపించిన గత తెదేపా పాలన తిరిగి వస్తేనే రాష్ట్రాభివృద్ధి నడుస్తుందన్నారు. తెదేపా పూర్వవైభవానికి ప్రజలు సహకరించి తెదేపా అధినేత చంద్రబాబు నాయుడుని సిఎం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గంగా భ్రమరాంబ మల్లికార్జునస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# వర్సిటీని సందర్శించిన సీఎంఓ అధికారులు, కలెక్టర్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగష్టు 17, ప్రభాతవార్త : ఈనెల 20న నిర్వహించనున్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి సంబంధించి ఏర్పాట్లను పరిశీలించిన సీఎంఓ అధికారులు బుధవారం రాత్రి యూనివర్సిటిని సందర్శించారు. సీఎంఓ ముఖ్యకార్యదర్శి ముత్యాలరాజు, గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి తదితరులు సందర్శించారు. వారికి విసి ప్రొఫెసర్ రాజశేఖర్ ఆడిటోరియం చూపించారు. అందులో సభావేదిక, డిగ్రీలు పొందేవారు, ఆహ్వానితులు, అధికారులు, ఆసీనులయ్యేవారు ఆయా విభాగాలుగా కేటాయించామని వారికి తెలిపారు. ఈ సందర్భంగా గవర్నర్ హరిచందన్, ముఖ్యఅతిథి సుప్రీంకోర్టు



చీఫ్ జస్టిస్ ఎన్‌వి రమణ వచ్చే మార్గాలు పరిశీలించారు. లాబీ, గ్రీన్‌రూమ్, వెయిటింగ్‌రూమ్‌లను పరిశీలించారు. యూనివర్సిటీ ప్రాంతమంతా సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం వర్సిటీ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంలో ఇంజనీర్ కుమార్‌రాజా, అధికారులు నరాస రెడ్డి, ప్రకాష్‌రావు, నాగకిషోర్ అప్పారావు తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై ఏపియుడబ్ల్యూజే అలుపెరుగని పోరాటం

గుంటూరు అర్బన్, ఆగష్టు 17, ప్రభాతవార్త : సమాజ శ్రేయస్సుకు పునరంకితమైన జర్నలిస్టుల సమస్యలపై ఏపియుడబ్ల్యూజే అలుపెరగని పోరాటాలు చేస్తుందని యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మీరా, శివ పేర్కొన్నారు. బుధవారం ఏపియుడబ్ల్యూజే 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గుంటూరు నగరంలో ఘనంగా జరిగాయి. గుంటూరు నగరశాఖ ఆధ్వర్యంలో స్థానిక బ్రాడిపేటలోని షిర్డిసాయి సేవా సమితి అంధుల పాఠశాల ఆశ్రమంలో విద్యార్థులు యూనియన్ నేతలు పండ్లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ యూనియన్ నేతలు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. కోవిడ్ సమయంలో కోవిడ్‌తో మృతిచెందిన జర్నలిస్టులకు రూ.5లక్షల నష్టపరిహారం అందించకుండా తాత్సారం చేస్తుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పటికైనా జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్రనేత భక్తవత్సలరావు, నగర అధ్యక్షుడు వి.కిరణ్, నగర ప్రధాన కార్యదర్శి కె.ఫణీంద్ర, నేతలు గిరి, కారి కార్తిక్‌రెడ్డి, నరసింహారావు, ఆసిఫ్, కరీం, కొండపల్లి

# అథ్లెటిక్ నరేంద్రకు సత్కారం

గుంటూరు అర్బన్, ఆగష్టు 17, ప్రభాతవార్త : అథ్లెటిక్ క్రీడలో గ్రామీణ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన నరేంద్ర జిల్లాకే గర్వకారణమని వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసీ ధర్మచరణ్ పేర్కొన్నారు. పోర్చుగల్‌లో జరిగిన ప్రపంచ లేజర్ రన్ చాంపియన్‌షిప్‌లో పాల్గొననున్న నరేంద్రను చరణ్ సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు ప్రాంతానికి చెందిన ప్రపంచ లేజర్ రన్ చాంపియన్‌షిప్‌లో అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచి బంగారు పతకాన్ని సాధించి దేశానికి మరింత మంచిపేరు తీసుకురావాలని నరేంద్రకు



సూచించారు. వేద సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ యువతీ యువకులు చదువుతో పాటు క్రీడల పట్ల అసక్తి పెంపొందించుకొని ప్రతిఒక్కరూ క్రీడల్లో రాణించాలని తెలిపారు. జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు నరేంద్రకు వేద సీడ్స్ ఆర్థిక సాయాన్ని అందజేసిందన్నారు. టోర్నమెంట్స్‌లో పాల్గొనేందుకు ఆర్థికంగా తోడ్పాటు అందించిన వేద సీడ్స్ యాజమాన్యానికి నరేంద్ర కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నరేంద్ర కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కన్నెదారి రామకోటయ్యకు ఘన నివాళి

గుంటూరు విద్య, ఆగష్టు 17, ప్రభాతవార్త : నాయీబ్రాహ్మణ ఉద్యోగ సంఘ వ్యవస్థాపకులు, నాయీబ్రాహ్మణ హస్టల్ నిర్మాణం కోసం క్రియాశీలకంగా వ్యవహరించిననేత కన్నెదారి రామకోటయ్య భౌతికంగా దూరం కావటం బాధాకరమని, నాయీబ్రాహ్మణ వ్యవస్థకు ఆయన లేనిలోటు పూడ్చలేనిదని నాయీబ్రాహ్మణ జేఏసి నాయకులు తాడికొండ నరసింహారావు అన్నారు. ఎస్‌విఎన్ కాలనీ 4వలైనులో జరిగిన రామకోటయ్య సంతాపసభలో పలువురునేతలు రామకోటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# యార్డుకు 40వేలకు పైగా మిర్చిబస్తాల రాక



గుంటూరు, ఆగష్టు17, ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 40,461 బస్తాల మిర్చి బుధవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి. వీటిలో 38,661 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి. ఇంకా 8,011 బస్తాల మిర్చి నిల్వఉంది. కామన్ వెరైటీ 334 రకం రూ.7,000నుంచి 25,700వరకు, ఐదవ నంబర్ రకం రూ.19,500నుంచి 23,000 వరకు, 273 నంబర్ రకం రూ.17,000 నుంచి రూ.25,000 వరకు, 341 నంబర్ రకం రూ.15,000 నుంచి 26,000 వరకు, తేజ రకం రూ.7,000నుంచి రూ.25,500వరకు, బాడిగ రూ.15,000 నుంచి 27,000వరకు, తాలురకం రూ.5,000 నుంచి రూ.12,000 వరకు ధరపలికింది.

# సాహితీ లోకంలో ఓ ధృవతార

గుంటూరు కల్చరల్, ఆగష్టు 17, ప్రభాతవార్త : సమకాలీన మానవజీవితాన్ని పరామర్శించి, విమర్శించి, సుసంపన్నం చేసేదే సరైన సాహిత్యంగా భావించి ఆదిశగానే రచనలుచేసిన కొడవటిగంటి కుటుంబరావు సాహితీలోకంలో ఒక ధృవతార అవగాహన మనమూపాడుదాం రండి బృందసభ్యుల ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న సాహితీవేత్తలు, కవులు, కళాకారులు నివాళు లర్పించారు. సంస్థ కార్యాలయంలో జరిగిన వర్ధంతి కార్యక్రమానికి కళాసాద బి.వేదయ్య మాట్లాడుతూ కొడవటిగంటి గొప్ప రచయిత అని సమకాలీన సాహిత్యంలో దిట్ట అని ముక్కుసూటిగా రాసే స్వభావం గల ఆయన తన 50ఏళ్ళ రచనా జీవితంలో 10వేల పేజీలకు మించి రచనలు చేశాడన్నారు. సాహితీవేత్త ముప్పాళ్ళ వి.ఎస్.ప్రసాదరావు మాట్లాడుతూ పాఠకుల్లో చైతన్యం తీసుకురావాలని దృఢంగా నమ్మె ఆయన ఉత్తమ సాహిత్య సేవకోసం తన జీవితాంతం కృషిచేశారన్నారు. పి.ఎస్.మూర్తి, మల్లేశ్వరరావు, నరసింహారావు తదితరులు ప్రసంగించారు.

## కొత్తదనం లేని ప్రధాని ప్రసంగం

గుంటూరు కల్చరల్, ఆగష్టు 17, ప్రభాతవార్త : 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుండి ఈసారి ప్రధానిమోదీ చేసిన ప్రసంగంలో కొత్తదనం, స్పూర్తిదాయకమంగా లేదని అవగాహన సంస్థ నిర్వహించిన సమావేశంలో మేధావులు, విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. సంస్థ కార్యాలయంలో ఉత్సాహం లేని ప్రధాని ఎర్రకోట ప్రసంగం అంశంపై పాల్గొన్నవారు అభిప్రాయాలు వెలిబుచ్చారు. విశ్లేషకులు అనంతరామయ్య మాట్లాడుతూ 2014లో చెప్పిన సహకార పెడరలిజమ్ కానీ, ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు కానీ, నల్లదనాన్ని విదేశాల నుండి వెనక్కి తెప్పించడం లాంటివి మోదీ క్రమంగా మర్చిపోయారన్నారు.. సమావేశంలో వాణిజ్యవేత్త వెంకటరత్నం, అధ్యాపకులు సుబ్బారెడ్డి, మురళీకృష్ణ తదితరులు ప్రసంగించారు.


## కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: విజయవాడ, డోర్.నెం.59-12-6, గ్రేస్ లైను, ఘంటసాలవారి వీధి, గాయత్రి నగర్, విజయవాడ, కృష్ణా జిల్లా-520008.

**(APPENDIX-IV) స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క యాక్టు 54) ప్రకారము **కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్, గాయత్రి నగర్, విజయవాడ** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 ("రూల్స్") నందలి సెక్షన్13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు మరియ హామీదారులు: 1) మెస్సర్స్ నారాయణ డైరీ ఫామ్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీమతి సిర్నం మల్లేశ్వరి,** భర్త: శ్రీ వెంకట రెడ్డి, **2) శ్రీ సిర్నం లోకేష్ రెడ్డి,** తండ్రి: శ్రీ వెంకట రెడ్డి, తాడేపల్లి మరియు **3) శ్రీ జంగా సాంబ శివారెడ్డి,** వడ్డమాను, తుళ్ళూరు మండలం **(లోన్ అకౌంట్ నెం.96007065832)** వారు **తేది.29-03-2021** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.22,26,375/-** (అక్షరాల ఇరవై రెండు లక్షల ఇరవై ఆరు వేల మూడు వందల డబ్బై ఐదు రూపాయలు మాత్రమే) + **తేది.30-03-2021** నుండి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.29-03-2021న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది. ఈ నోటీసు ధృవీకరించబడినది.

ఋణగ్రహీతలు/హామీదారులు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది.12-08-2022న** దిగువ పేర్కొన్న ఆస్తులను **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తుల విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.22,26,375/- మరియు తేది: 30-03-2021** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, చార్జీలు మరియు ఇతర ఖర్చులు **కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్,** వారి ఛార్జికి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. (డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత చెల్లించిన మొత్తములు తీసివేయబడినవి)

**SARFAESI** చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరము**

గుంటూరు జిల్లా, తాడేపల్లి, వైయస్‌ఆర్ సెంటర్, పాత డి.నెం.3-132, ఆర్‌యస్ నెం.203/బిలోని మొత్తం 892.6 చ॥గ॥ల విస్తీర్ణంలో 44.63 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటాతో గల స్థలంలో నిర్మించిన గణపతి హోమ్స్ నందు మొదటి అంతస్తులో 922 చ॥అ॥ల ప్లింత్ ఏరియా మరియు 230 చ॥అ॥ల కామన్, 100 చ॥అ॥ల పార్కింగ్ ఏరియాలతో సహాగల ఫ్లాట్ నెం.201 ఆస్తి శ్రీమతి సిర్నం మల్లేశ్వరి గారికి చెందినది. **(రిజిస్టర్డ్ జిపిఏ నెం.16809/2015, తేది.15-12-2015 మరియు యంఒడి 13592/2019, తేది.25-09-2019 ప్రకారం), మంగళగిరి యస్ఆర్ఓ. హద్దులు: తూర్పు:** వి.రామి రెడ్డి మరియు ఇతరులకు చెందిన ఆస్తి-103 అ॥లు, **దక్షిణం:** కె.సీతారెడ్డి గారి ఆస్తి-78 అ॥లు, **పడమర:** సర్కారు రోడ్డు-40 అ॥లు, **ఉత్తరం:** ఇ.శివారెడ్డి గారి ఆస్తి-78 అ॥లు.

తేది : 12-08-2022
ప్రదేశం : విజయవాడ

అధీకృత అధికారి
కోస్టల్ బ్యాంక్



## SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003

**సంక్షిప్త డిమాండ్ నోటీసు** (స్థిరాస్తుల కొరకు)

**(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)**

**ఋణగ్రహీతల పేర్లు మరియు చిరునామా: శ్రీమతి కిలారు మల్లికాంబ చౌదరీ,** భర్త: జొన్నలగడ్డ శ్రీకాంత్, ఫ్లాట్ నెం.508, సూర్య ఎన్‌క్లేవ్, ఆక్స్‌ఫర్డ్ స్కూల్ దగ్గర, జనపాడు గ్రామం, పిడుగురాళ్ళ మండలం, గుంటూరు జిల్లా. **సహ-ఋణగ్రహీత: శ్రీ జొన్నలగడ్డ శ్రీకాంత్,** తండ్రి:కృష్ణమూర్తి, ఫ్లాట్ నెం.508, సూర్య ఎన్‌క్లేవ్, ఆక్స్‌ఫర్డ్ స్కూల్ దగ్గర, జనపాడు గ్రామం, పిడుగురాళ్ళ మండలం, గుంటూరు జిల్లా.

(ఇప్పటి నుండి ఋణగ్రహీతగా పరిగణించబడును) మీరు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పిడుగురాళ్ళ బ్రాంచ్, గుంటూరు జిల్లా** వారి వద్ద నుండి ఆస్తుల తనఖా ద్వారా ఋణ సౌకర్యము **హౌసింగ్ లోన్ అకౌంట్ నెం.35825056413** ద్వారా **రూ.24,42,230/-** ఇంటరేలియా ప్రకారం వడ్డీ చెల్లించు నిబంధనల ప్రకారం ఋణము పొందినారు.

సదరు ఖాతా ప్రకారం ఋణ పరిమితికి చెందిన బకాయిలు ఋణగ్రహీత చెల్లించక విఫలమైనారు. **తేది: 07-12-2020న** సదరు ఖాతా ఆర్.బి.ఐ నిబంధనల ప్రకారం నిరర్థక ఆస్తిగా అయినది. సదరు కారణంగా **తేది.03-08-2022** నాటికి **రూ.26,53,370.70 పై.** (అక్షరాల ఇరవై ఆరు లక్షల యాభై మూడు వేల మూడు వందల డబ్బై రూపాయల డబ్బై పైసలు మాత్రమే) + **తేది:04-08-2022 నుండి** కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు, ఇతర ఖర్చులు చెల్లించవలసి యున్నది. సదరు ఋణపరిమితి గురించి **ఋణగ్రహీత: శ్రీమతి కిలారు మల్లికాంబ చౌదరీ** ఆస్తి టైటిల్ డీడ్, తనఖా ఉంచినారు. ఋణగ్రహీతలు/హామీదారులు మరియు పార్ట్‌నర్స్ వివిధ సమయాలలో ఋణము తీసుకొనునట్లు అంగీకరిస్తూ తెలిపి ఉన్నారు. కానీ బకాయి సొమ్ములు చెల్లించలేదు. **తేది: 04-08-2022** నాటికి మీకు జారీ చేసిన సెక్షన్ 13(2) నోటీసు ప్రకారం బకాయిలు చెల్లించవలెనని కోరినారు. కాని అది మీకు అందలేదు లేదా అందినట్లు మీరు తెలుపలేదు. మీరు ఇంకా బ్యాంకు వారికి సదరు బకాయిలు చెల్లించలేదు. అందుచే ఈ నోటీసు ద్వారా సెక్షన్ 13(2) ప్రకారం మిమ్మల్ని ఇందుమూలముగా కోరునది ఏమనగా ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా పై బకాయిలు చెల్లించవలెను. విఫలమైనచో బ్యాంకు వారు సదరు యాక్టులో 13(4) ప్రకారం ఏదైనా లేదా అన్ని హక్కులు ఉపయోగించి చర్యలు తీసుకొందురు. మీరు సెక్షన్ 13(13) ప్రకారం కూడా సదరు సెక్యూర్డ్ ఆస్తులను లీజు అమ్మకం లేదా ఇతర విధములుగా బ్యాంకు వారి అనుమతి లేనిదే బదిలీ చేయరాదు.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు/హామీదారులు/లీగల్ వారసులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**షెడ్యూల్-సి: షెడ్యూల్ ఆస్తి వివరములు**

**శ్రీమతి మల్లికాంబ చౌదరీ కిలారు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి: రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1410/2016, తేది:21-03-2016 ప్రకారం: షెడ్యూల్-ఎ:** గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్టర్డ్ డిస్ట్రిక్ట్, పిడుగురాళ్ళ సబ్ డిస్ట్రిక్ట్, పిడుగురాళ్ళ మున్సిపాలిటీ, పిడుగురాళ్ళ రెవెన్యూ గ్రామం, అసెస్‌మెంట్ నెం.1132012314, డి.నెం.520/బి1లోని 600 చ॥గ॥ల స్థలం అందు డోర్ నెం.7-209/17తో గల స్టిల్ట్, జి+3 అంతస్తులతో కూడిన "మధు అపార్ట్‌మెంట్స్" **అపార్ట్‌మెంట్‌కు హద్దులు: తూర్పు:** నగర పంచాయితీ మేజర్ డ్రైనేజీ కాలువ, **దక్షిణం:** ఉమ్మడి పార్కింగ్ మరియు బజార్ **పడమర:** కొనకండ్ల శంకరరావు గారి స్థలం, **ఉత్తరం:** డొంక మరియు పోరంబోకు.

**షెడ్యూల్-బి:** పైన తెలిపిన షెడ్యూల్-ఎలోని అనగా మొత్తం 600 చ॥గ॥లలో 50 చ॥గ॥ల అవిభాజ్య మరియు అనిర్దేశపు వాటాతో గల స్థలం నందు డి.నెం.520/బి1, డోర్ నెం.7-209/17తో గల "మధు అపార్ట్‌మెంట్స్" పేరున గల అపార్ట్‌మెంట్‌లో మూడవ అంతస్తులో 1770 చ॥అ॥ల పరిధిలో గల ఫ్లాట్ నెం.టి.ఎఫ్-2 మరియు 4.16 చ॥గ॥ల కార్‌పార్కింగ్, అన్ని కామన్ ఏరియాలతో మరియు అన్ని ఈజీమెంట్రీ హక్కులతో గల ఆస్తి. **హద్దులు: తూర్పు:** మెట్లు మరియు లిఫ్ట్, **దక్షిణం:** కామన్ కారిడార్, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.

**గమనిక: పూర్వపు SARFAESI నోటీసులు ఏమైన ఉన్నచో ఉపసంహరించుకోబడినవి.**

తేది : 17-08-2022
ప్రదేశం : విశాఖపట్నం

అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## రూ.97,858 ఆదాయం



**పొన్నూరు, ఆగస్టు 17,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కట్టెంపూడి గ్రామ శివారులో వేంచేసియున్న శ్రీ నాగేంద్రస్వామి వారి దేవస్థానం(పుట్ట)లో స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకలను బుధవారం లెక్కించారు. దేవాలయంలోని హుండీలను తెరచి లెక్కించగా రూ.97,858ఆదాయం సమకూరిందని దేవాలయం మేనేజర్ మామిడాల శ్రీనివాసరావు తెలిపారు. మూడు నెలల కాలానికి ఈ ఆదాయం వచ్చినట్టు చెప్పారు. కార్యక్రమాన్ని బాపట్ల దేవాదాయధర్మాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ శ్యామల పర్యవేక్షించారు.

# బాపట్ల జిల్లా వార్త

• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# సామాజిక మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

**బాపట్ల, ఆగస్టు17, ప్రభాతవార్త:** ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సామాజిక మరుగుదొడ్ల నిర్మాణం తక్షణమే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ని చాంబర్‌లో బుధవారం గ్రామీణ నీటి సరఫరా అధికారులతో సమీక్షాసమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 406 సామాజిక మరుగుదొడ్లు నిర్మించాలని లక్ష్యంకాగా ప్రస్తుతం 107 మాత్రమే పూర్తి చేయడం ఏమిటన్నారు. మరుగుదొడ్ల భవణ నిర్మాణాలు కొన్ని ప్రాంతాల్లో ప్రారంభం కాకపోవడం పై అమె ప్రశ్నించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్ల పర్యవేక్షణ కొరవడడంతోనే లక్ష్యాలు చేరకోవడం లేదని అసహానం వ్యక్తంచేశారు. సామాజిక మరుగుదొడ్ల నిర్మాణంలో నిబంధనల మేరకు నీటి సౌకర్యం కల్పించాలన్నారు. ఇందుకు సంభందించిన పైపు లైన్లు నిర్మాణం ప్రణాళికా బద్ధంగా ఉండాలన్నారు. అదికారులు క్షేత్రస్థాయిలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేదిలేదన్నారు. బాపట్ల డీఈ పరిధిలో 48 సామజిక మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉండగా కేవలం 12 మాత్రమే పూర్తి కావడం పై కలెక్టర్ ఆరా తీసారు. కొన్ని పునాది ధశలో మరికోన్ని లెంటల్ దశలో, మరికొన్ని స్లాబ్ దశలో ఉన్నాయని అధికారులు కలెక్టర్ వివరించారు. అద్దంకి డీఈ పరదిలో 86 సామాజిక మరుగుదొడ్లు భవనాలు నిర్మించాల్సి ఉండగా ఇప్పటివరకు44 పూర్తి అయ్యాయన్నారు. 11 పునాది స్థాయిలో ఉండగా మిగిలినవి వివిధ దశల్లో ఉండటం పై అమే వివరాలు అడిగి తెలుకున్నారు. పర్చూరు డీఈ పరిదిలో 87 నిర్మాణాలు లక్ష్యంకాగా ఇప్పటి వరకు 32 పూర్తియ్యాయని, 12 పునాది దశలో ఉన్నాయన్నారు. రూఫ్ దశలో 27, శ్లాబ్ దశలో11 ఉన్నాయన్నారు. రేపల్లే డీఈ పరిధిలో 67లక్ష్యంకాగా కేవలం 3 భవనాలు పూర్తి చేయడం పై తీవ్ర అసహానం వ్యక్తం చేశారు. 17 భవనాలు పునాది దశలో మరికోన్ని వివిధ దశల్లో ఉన్నాయని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అధికారుల నిర్లిప్తితో ప్రజలకు అవసరమైన సామాజిక మరుగుదొడ్లు అందుబాటులోకి రావడం లేదన్నారు. వేమూరు మండలంలో 14లక్ష్యంకాగా 5 పూర్తయ్యాయన్నారు. భట్టిప్రోలు మండలంలో 12 భవనాలు పూర్తయ్యాయన్నారు. అమర్తలూరులో 14 లక్ష్యానికి ఒక్కటి కూడా పూర్తి కాలేదన్నారు. చెరుకుపల్లి మండలంలో 17 లక్ష్యానికి ఒక్కటి కూడా పూర్తి కాలేదన్నారు. నిజాంపట్నం 13లక్ష్యానికి ఒక్కటి కూడా పూర్తి కాకపోవడం పట్ల అమె తీవ్ర అసహానం వ్యక్తం చేశారు. అధికారుల పనితీరులో మార్పు రావాలన్నారు. ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి మరుగుదొడ్ల భవన నిర్మాణాలను నిశితంగా పరిశీలించాలన్నారు. నాణ్యత ప్రమాణాలు తనిఖీ చేయాలని అమె సూచించారు. 723 జలజీవన్ మిషన్ పనులు మంజూరు కాగా 228 పనులు మాత్రమే పురోగతిలో ఉండటం పై అమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఇలు, ఏఈలు, జెఇలు, తదితరులు పాల్గొన్నారు.



సమీక్షాసమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్‌విజయకృష్ణన్

# ఎంఆర్‌పి ధరలకే ఎరువులు విక్రయించాలి

**బాపట్ల, ఆగస్టు17, ప్రభాతవార్త:** బాపట్ల జిల్లాలో రైతులలకు అవసరమైన అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయాధికారి అబ్దుల్ సత్తార్ తెలిపారు. పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలల్లో బుధవారం జిల్లా వ్యవసాయాధికారి, ఎడిఎ అధ్వర్యంలో అకస్మీక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎరువులకు ఎటువంటి కొరత లేదన్నారు. అసవరమైన అన్ని రకాల ఎరువులు ప్రైవేటు డీలర్స్‌తో పాటు రైతు భరోసా కేంద్రాల్లో, సోసైటీల వద్ద అందుబాటులో ఉన్నాయని వాటిని నిరంతరం పర్యవేక్షిస్తామన్నారు. బాపట్లలో ఖరీఫ్ 2022 సాధారణ విస్తీర్ణం గాను 160727 హెక్టార్‌లకు గానూ ఇప్పటి వరకు 64761 హెక్టార్లలో వివిద పంటల సాగు చేస్తున్నారన్నారు. దీనికి 60700 మెట్రిక్ టన్నుల వివిద రకాల ఎరువులు అవసరమవుతాయని అంచనా వేశామన్నారు. పంట సాగు అవసరాల ప్రకారం ఇప్పటి వరకు 48,309 టన్నుల ఎరువులు జిల్లాకి సరఫారా చేయగా 19509 మెట్రిక్ ఎరువుల అమ్మకం జరిగి ప్రస్తుతం 31794 ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రస్తుతం జిల్లాలో 31794మెట్రిక్ టన్నుల ఎరువలకు గానూ యూరియా 13989 మెట్రిక టన్నుల డిఎపి 3189 మెట్రిక్ టున్నలు ఎంఒపి 439 మెట్రిక్ టన్నులు ఎన్‌పిరె కాంప్లెక్స్ 11479 మెట్రిక్ టన్నులు మరియు ఎస్ఎస్‌పి 2160 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 15,459 మెట్రిక్ టన్నులు రైతు భరోసా కేంద్రాలలో 9800 మెట్రిక్ టన్నులు, జిల్లా సహకార మార్కెటింగ్ సోసైటీ ల వద్ద887 మెట్రిక్ టన్నులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద 3255 మెట్రిక్ టన్నుల ఎరువుల కంపెనీ దుకాణాల వద్ద 1948 మెట్రిక్ టన్నులు ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. అవసరమైనంత మేర అన్నీ రకాల ఎరువులు ప్రైవేటు డీలర్స్ తో పాటు రైతు భరోసా కేంద్రాలో సోసైటీల వద్ద అందుబాటులో వుంచుటమని ఎరువులు నిరంతరం పర్యవేక్షిస్తామని న్నారు. జిల్లాలో ధరలు పెరుగుతాయని ఎరువులు కృత్రియ కొరత సృష్టించి ఎంఆర్‌పి కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అట్టి డీలర్ల లైసెన్సు రద్దు చేయడంతో పాటు ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బస్తా పై ముద్రించి ఎంఆరపి ధరల ప్రకారం ఎరువులు కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. ఎవరైనా డీలర్లు ఎంఆర్‌పిల కంటే అధిక ధరలు విక్రయిస్తే మండల వ్యసాయాధికారికి గాని, సహాయ వ్యవసాయ సంచాలకులు గాని, సమీకృత రైతు సమాచార కేంద్రం టోల్ ఫ్రీ నెంబర్ 155251 కి గాని ఫిర్యాదు చేయాలన్నారు. జిల్లాలో అంతర్గత తనీఖీ బృందాలు ఏర్పాటు చేసి రిటైల్ మరియు హోల్‌సేల్‌స్టాక్ పాయంట్ల తనిఖీ చేయాలని ఇప్పటికే క్షేత్రస్థాయి వ్యవసాయ యంత్రాంగానికి అదేశాలు ఇవ్వటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ లక్ష్మి, ఎఒలు, తదితరులు పాల్గొన్నారు.



ఎరువుల దుకాణాలలో అకస్మీక తనికీలు నిర్వహిస్తున్న జిల్లావ్యవసాయాదికారి, ఎడిఎ, ఇతర అధికారులు

## ప్రజలకు అండగా వైకాపా

**కొల్లూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త:** ప్రజలకు అందించే సంక్షేమ పధకాలను ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం అందించలేదని తమ ప్రభుతవం అందించిన ఘనత తమ వైసిపికే దక్కిందని సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. బుధవారం కొల్లూరు లాకు సెంటర్లోని ప్రతి ఇంటిని సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే వాలంటీర్‌కు, సచివాలయ సిబ్బందికి, అధికారులకు, తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మురాలు రాంబాబు, మండల కన్వీనర్ ఎస్ రామకృష్ణబాబు, జిల్లా నాయకులు కూచిపూడి మోషే, చిలకా ప్రకాష్, ఆళ్ళమూడి మధుబాబు, వేమూరు మార్కెట్‌యార్డు ఛైర్మన్ బి ఏడుకొండలు, వైసిపి నాయకులు ఘంటా శివరంగారావు, సింగం కృష్ణ, ఐ సుబ్బారావు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, అభిమానులు పాల్గొన్నారు.



మహిళలతో మాట్లాడుతున్న మంత్రి మేరుగ నాగార్జున

## ఘనంగా ఎపియుడబ్ల్యుజె ఆవిర్భావదినోత్సవం

**కొల్లూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త :** ఎపియుడబ్ల్యుజె 65వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంత్రి మేరుగ నాగార్జున కేక్ కట్ చేసి మాట్లాడుతూ ఎపియుడబ్ల్యుజె 65 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ప్రజల కష్టాలను, సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయటంలో జర్నలిస్టుల పాత్ర చాలా కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎపియుడబ్ల్యుజె నాయకులు సుబ్బారావు, రామకృష్ణ, రాంబాబు, వేమూరు నియోజకవర్గ విలేకరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**రేపల్లె, ఆగస్టు17, ప్రభాతవార్త:** అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలనిచ15 రోజుల్లో కొత్త ఫోన్లు ఇవ్వాలని లేకపోతే ఫోన్సు ద్వారా పని అపేస్తామని సిఐటియూ బాపట్ల జిల్లా అద్యక్షులు సిహెచ్ మణిలాల్ అన్నారు. అంగన్వాడీ, సిఐటియూ అధ్వర్యంలో బుధవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లు సమస్యలపై ప్రాజెక్టు కార్యాలయాల వద్ద ధర్నా పిలుపులో భాగంగా రేపల్లే ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహస్తున్నామన్నారు. ఏడాది కాలం నుంచి అంగన్వాడి కార్యకర్తల సమస్యలను పరిష్కరిస్తామని, కోత్త ఫోనులు ఇస్తామని, వైఎస్ఆర్‌సంపూర్ణ పోషణ భోజన పధకానికి నిధులు పెంచుతామని, అర్హులైన అందరికి సంక్షేమ పధకాలు అమలుచేస్తామని రాష్ట్ర స్థాయిలో ఐసిడిఎస్ అదకారులు హామీలు ఇస్తూ అమలు చేయకుండా మోసం చేస్తున్నారన్నారు. ఫోన్సు ద్వారా అనేక యాప్‌లో పనిచేయాలని వత్తిడి చేస్తున్నారన్నారు. 2017లో ఇచ్చిన నాసిరకం ఫోన్‌లు పూర్తిస్థాయిలో పాడైపోయి పనిచేయక అంగన్వాడీ వర్కర్లు తీవ్ర ఇబ్బ ందులుపడుతున్నారన్నారు. అంగన్వాడీ హెల్పర్స్ యూనియన్‌జిల్లా అధ్యక్షురాలు కె.జాన్సీ మాట్లాడుతూ అంగన్వాడీలకి పని ఒత్తిడి పెరిగిందన్నారు. నూతన జాతీయ విద్యా విధానం అమలు పేరుతో పిపి1, పిపి2 పేరుతో అంగన్వాడీ కేంద్రాలని ప్రాదమిక పాఠశాలల్లో విలీనం చేసి కుట్ర చేస్తుందన్నారు. రాష్ట్రంలో అమలు అయ్యే సంక్షేమ పధకాలు అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్స్ అందరికి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ సిఐటీయూ రేపల్లెప్రాజెక్టు అద్యక్షులు బి.రమాదేవి, కార్యదర్శి కె.వాణి, ఇతర నాయకులు, నిర్మలజ్యోతి, సూర్యలక్ష్మి, రజని, అరుణ, రత్నకుమారి, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణలో అధికారులు అలసత్వం వహిస్తే సహించేదిలేదు

### -జగనన్న స్వఛ్ఛసంకల్ప కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలి

**బాపట్ల, ఆగస్టు17, ప్రభాతవార్త:** పారిశుధ్య నిర్వహణలో అధికారులు అలసత్వం వహిస్తే సహించేదిలేదని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ హెచ్చరించారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం పంచాయితీ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ జగనన్న స్వచ్ఛసంకల్ప కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో 459 గ్రామ పంచాయితీలు ఉండగా 150 చెత్త సంపద కేంద్రాలు కొనసాగుతున్నాయన్నారు. 97 గ్రామ పంచాయితీలలో వర్మీకంపోస్టు ఎరువు తయారు చేస్తున్న విషయాలపై అమె ఆరా తీసారు. జగనన్న స్వచ్ఛ సంకల్ప యాప్ గ్రామపంచాయితి కార్యదర్శులు ప్రతి రోజు గ్రామాల వారిగా పారిశుద్య కార్యక్రమాల పై వివరాలు నమోదు చేయాల్సి ఉందన్నారు. సక్రమంగా వివరాలు నమోదు చేయకెపోవడం పై ఇఒపిఆర్‌డిలను అమె ప్రశ్నించారు. చెత్త సంపద కేంద్రాల నిర్వహణ పై అధికారులకు కనీసం అవగాహన లేదని అమె మండి పడ్డారు. మీ ఉద్యోగాలకు సంబందించిన విదుల నిర్వహణ పై కనీసం అవగాహన లేకపోతే ఎలా పనిచేస్తారన్నారు. గ్రామాలను స్వచ్ఛంగా ఉంచుకోవాల్సిన బాధ్యత గ్రామ కార్యదర్శులపై ఉందన్నారు. గ్రామాల్లో ఉత ్పత్తయ్యే చెత్తను ఎప్పటికప్పుడు గ్రేడింగ్ చేయాలన్నారు. ప్లాస్టిక్ వ్యర్ధాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ వాటి విక్రయాలతో పంచాయితీ అదాయం పెంచాలన్నారు. తడి చెత్తను వర్మీకంపోస్టుగా ఎరువుగా మార్చి సేంద్రియ వ్యవసాయానికి తోడ్పాటును అందించాలన్నారు. ఇవోపిఆర్టీ ప్రతిరోజు జె.ఎస్.ఎస్ యాప్ నిర్వహణపై సమీక్ష చేయాలన్నారు. పంచాయితీ అధికారుల నిర్తిప్తతో క్షేత్రస్థాయిలో పారిశుద్య కార్యక్రమాలు సక్రమంగా జరగటం లేదని అమె అసహానం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అదేశాల మేరకు స్వచ్ఛ సంకల్ప కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని అమె పలు సూచలను చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా పంచాయతి అధికారి రమేష్, డివిజనల్ పంచాయతి అధికారి వెంకటరావు, ఇఒపిఆర్డీలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

## నాడు-నేడు పనులలు నాణ్యత పై పరీక్షలు

**కర్లపాలెం, ఆగస్టు17, ప్రభాతవార్త:** నాడు నేడు పనులలో ప్రభుత్వం నిర్ధేశించిన కొలతల ప్రకారం పనులు చేయించాలని ప్రొగ్రాం మానిటరింగ్ యూనిట్ అధికారి ఏపి సె క్రటేరియట్ సూర్యనారాయణ తెలిపారు. మండల పరిదిలో జరుగుతున్న నాడు నేడు పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ ఉండకూడదన్నారు. అదే విధం గా పనులు వేగవంతంగా చేయాలని పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పంచాయితీ రాజ్ అధికారులు పరిశీలించి రోజువారి నివేధిక ప్రకారం కంప్యూటర్లో అప్లోడ్ చేయాలన్నారు. నిర్మాణానికి కావల్సిన సిమెంట్ ఇసుక ఇతర సామాగ్రిని ప్రభుత్వం విధించిన రేట్లకే కొనుగోలు చేయాలన్నారు. అనంతరం గణపవరం ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులను ఆయన పరిశీలించ తగు సూచనలు చేశారు. పనులు వేగవంతంగా పూర్తి చేయాలని త్వరగా పనులు పూర్తి చేసి విద్యార్థులకు జరుగుతున్న నిర్మాణాలను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఆయనవెంట పంచాయితీరాజ్ డీఈ రామారావు, ఏఈ ప్రసన్నకుమార్, పేరెంట్స్ కమిటి ఛైర్మన్ కాగిత మెజెష్, హెచ్‌ఎం సామ్రాజ్యం, సచివాలయ సిబ్బ ంది, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**చిలకలూరిపేట, ఆగస్టు17, ప్రభాతవార్త:** సీజనల్ వ్యాధులు, విషజ్వరాలు, డెంగ్యూ జ్వరాలు రాకుండా నిల్వఉన్న తొట్లు, పూలకుండీలు, నీళ్ల డ్రమ్ములలో నీళ్లు నిల్వ ఉంచుకోకుండా చూసుకోవాలని ప్రతి రెండు రోజుల కొకసారి వాటిని శుభ్రపరుచు కోవాలని, ఇంటిచుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పట్టణ ప్రజలకు మున్సిపల్ ఛైర్మన్ విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కౌన్సిల్‌హాల్‌లో బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి విడదల రజని ఆదేశాలమేర కు పట్టణంలోని అన్ని వార్డులలో ప్రత్యేక పారిశుధ్యం ఎర్పాటుచేయుటకు ఆపరేషన్ జీరో కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశానికి మున్సిపల్ కమీషనర్ అధ్యక్షత వహించారు. ప్రతిరోజు 2 వార్డులలో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని ఛైర్మన్ పారిశుధ్య అధికారులకు సూచించారు. ఆయా వార్డులలో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయా వార్డుల సచివాలయ సిబ్బందికి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పారిశుధ్య అధికారులు షేక్ ఇస్మాయిల్, శ్రీనివాసరావు, పారిశుధ్య సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో ప్రత్యేక పారిశుధ్య సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్మన్ షేక్ రఫాని

## తులసివనం వృద్ధాశ్రమంలో అన్నదానం

**నాదెండ్ల, ఆగస్టు17, ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం గ్రామంలోఉన్న తులసివనం వృద్ధాశ్రమంలో బుధవారం మున్సిపల్ ప్రతిపక్షనాయకుడు గంగా శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భాన్ని పుర స్కరించుకొని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ తన పుట్టినరోజును తులసివనం వృద్ధాశ్రమంలో వృద్ధులమధ్య జరుపుకోవటం తనకు ఎంతో ఆనందాన్ని, సంతృప్తిని కలిగించిందని తెలియచేశారు. ఇకమీదట ప్రతి సంవత్సరం తన పుట్టినరోజును వృద్ధాశ్రమాలలోనే జరుపుకుంటామని శ్రీనివాసరావు ఈ సందర్భంగా తెలియచేశారు.



వృద్ధాశ్రమంలో అన్నదానం చేస్తున్న మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు

## టిడిపి వాణిజ్యవిభాగ ఆత్మీయసమావేశం

**చిలకలూరిపేట, ఆగస్టు17, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ వాణిజ్యవిభాగం ఆత్మీయసమావేశం విజయవాడలోని ఎ కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్, జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాంలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీమంత్రి ప్రత్తిపాటి పులా ్లరావు ఆదేశాల మేరకు రాష్ట్ర టిడిపి వాణిజ్యవిభాగం అధికార ప్రతినిధి షేక్ అబ్దుల్ రహమాన్ పాల్గొని ప్రస్తుతం రాష్ట్రంలో వాణిజ్యవిభాగ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలగురించి జాతీయ కార్యదర్శి నారాలోకేష్ కు వివరించారు. ఈ సమావేశంలో చిలకలూరిపేట నియోజకర్గ టిడిపి వాణిజ్యవిభాగ నాయకులు చేవూరి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



టిడిపి వాణిజ్యవిభాగ రాష్ట్ర సమావేశంలో నారా లోకేష్‌తో మాట్లాడుతున్న రాష్ట్ర అధికార ప్రతినిధి కాటన్ రహమాన్

## ప్రత్యేక పారిశుద్ధ్యంపై పట్టణంలో ప్రదర్శన

**చిలకలూరిపేట, ఆగస్టు17, ప్రభాతవార్త:** పట్టణంలో ప్రత్యేక పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించుటకు బుధవారం ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, పారిశుధ్యఅధికారులు షేక్ ఇస్మాయిల్, శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, పారిశుధ్యసిబ్బంది పాల్గొనా న్నరు. ఈ సందర్భంగా వారు ప్రజలకు తడిచెత్త, పొడిచెత్త, ప్రమాదకర చెత్త వ్యర్ధాలను వేరు వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించవలసినదిగా కోరారు. అదేవిధంగా ప్లాస్టిక్ నివారణగురించి సహకరించవలసినదిగా విజ్ఞప్తి చేశారు. ప్రతిరోజు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు తెలియచేశారు.



## నేడు ఓయాసిస్ ఆధ్వర్యంలో ఉచిత షుగరు, బిపి, థైరాయిడ్ పరీక్షలు

**చిలకలూరిపేటటౌన్, ఆగస్టు17, ప్రభాతవార్త:** ప్రముఖ స్వచ్ఛందసేవా సంస్థ ఓయాసిస్ వేల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని పండరీపురంలో ఉన్న కెజె ఆసుపత్రినందు గురువారం మద్యాహ్నం 2గంటలనుంచి సాయంత్రం 6గంటల వరకూ ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఓయాసిస్ సంస్థ అధ్యక్షురాలు, మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ బుధవారం తెలిపారు. ఈ శిబిరంలో ప్రజలకు ఉచితంగా షుగరు, బిపి థైరాయిడ్ పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు అందచేయబడుతుందని ఆమె వివరించారు. ఈ శిబిరంలో డాక్టర్ కందిమళ్ల జయమ్మ, డాక్టర్ ప్రత్తిపాటి ప్రపుల్లాదేవి, డాక్టర్ పి అశ్వని, డాక్టర్ ఆర్ కిరణ్‌కుమార్‌లు పాల్గొంటారు.

## జగనన్న స్వచ్ఛ సంకల్పంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### --జిల్లా పంచాయతీ అధికారి ఆర్.కేశవరెడ్డి

**కొల్లిపర, అగస్టు 17 ప్రభాతవార్త:** జగనన్న స్వచ్ఛ సంకల్పంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా పంచాయతీ అధికారి ఆర్.కేశవరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రం కొల్లిపర పంచాయతీ కార్యాలయాన్ని ఆయన తనిఖీ నిర్వహించారు. పంచాయతీలో రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ పంచాయతీల్లో రికార్డులను సక్రమంగా అమలు చేయాలన్నారు. జమ, ఖర్చుల విషయంలో ప్రతిధి బిల్లులు ఉండాలని తెలియజేసారు. వాతావరణంలో వస్తున్న మార్పుల వలన ప్రజలకు అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉందని గ్రామాలో ్ల పారిశుద్ధ్యంపై తగిన శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీనివాసరావు, ఈఓపిఆర్‌డి సమతావాణి తదితరులు పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా పంచాయతీ అధికారి ఆర్.కేశవరెడ్డి

## సర్దార్ గౌతులచ్చన్న జయంతి వేడుకలు

**కొల్లూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త:** సర్ధార్ గౌతులచ్చన్న జయంతి వేడుకలను కొల్లూరు మండలంలో గౌడ సంఘం అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్రబిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు మాట్లాడుతూ సర్ధార్ గౌతులచ్చన్న బడుగు బలహీనవర్గాల అభ్యున్నతే ధ్యేయంగా వెనుకబడినవర్గాలలో చైతన్యం నింపేందుకు బిసి సంక్షేమసంఘం స్థాపించి బిసిల అభ్యున్నతికి దిశానిర్ధేశం చేసిన తొలితరం నాయకుడన్నారు. ఈ శాసనోల్లంఘన ఉద్యమంలో, క్విట్‌ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల గౌడ సంఘీయులు జై గౌడ సేన సంఘము వ్యస్థాపకుడు మోర్ల ఏడుకొడలు, ఒలేటి శివాజీ ,మురాల వాసుదేవ్, బొ ్రా గోపి, శొంఠి వేణుకృష్ణ, శంకరరావు, నాగ కొండలు, వాకా గోపి, వాకా రాము, నాని, ఆనగాని రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు సేఫ్టీ ఎన్‌జిఓ సంస్థకు ప్రశంసాపత్రం

**నరసరావుపేట, ఆగస్టు 17 ప్రభాతవార్త :** రోడ్డు సేఫ్టీ ఎన్‌జిఓ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.కె.దుర్గపద్మజకు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ ప్రశంసాపత్రాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత దుర్గపద్మజా మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు తమవంతుగా కృషి చేసినట్లు తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పించామని తెలిపారు. రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్‌ను దృష్టిలో పెట్టుకొని తమ సంస్థ నిర్వహించే కార్యక్రమాలకు గుర్తింపునిస్తూ ప్రశంసాపత్రానికి ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్ శివశంకర్‌కు ఈ సందర్భంగా ఆర్.కె.దుర్గపద్మజా కృతజ్ఞతలు తెలిపారు.



# మెరిట్ విద్యార్థికి స్కాలర్‌షిప్ అందజేత

**నరసరావుపేట, ఆగస్టు 17 ప్రభాతవార్త :** బొల్లు రాజేశ్వరి – కృష్ణారావు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం పేద, మెరిట్ విద్యార్థులకు సహాయ కార్యక్రమాన్ని నిర్వహించారు. బొల్లు రాజేశ్వరి 24వ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమం జరిగింది. డిగ్రీ కాలేజీలో రెండవ సంవత్సరం చదువుతున్న గోనెపూడి వెంకట లక్ష్మీనారాయణ అనే పేద విద్యార్థికి రూ.20 వేల స్కాలర్‌షిప్‌ను ట్రస్ట్ నిర్వాహకులు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు బొల్లు వెంకటేశ్వర్లు, మార్లపాటి రామకృష్ణ, శంకరభారతీపురం జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం బివిఏఎల్ వరప్రసాద్, జాస్తి గోపాలకృష్ణబాబు పాల్గొన్నారు.



మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేస్తున్న ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

# తిరుమల కార్ ట్రావెల్స్ అధినేత భవనం కొండారెడ్డి మృతి

**నరసరావుపేట, ఆగస్టు 17 ప్రభాతవార్త :** తిరుమల కార్ ట్రావెల్స్ అధినేత భవనం కొండారెడ్డి బుధవారం కన్నుమూశారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డితో పాటు పలువురు పట్టణ ప్రముఖులు ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఆయన సీనియర్ నాయకునిగా ఉన్నారు. అదే విధంగా కార్ ట్రావెల్స్ వ్యాపారంలోనూ ఆయన ఎన్నో ఏళ్ళుగా కొనసాగుతున్నారు. కాగా గుంటూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో బ్రెయిన్‌కు సంబంధించి చికిత్స పొందుతూ ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆయన మృతిపట్ల పలువురు ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# వచ్చే ఎన్నికల్లో అధికారం మాదే..

## నియోజక వర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి

**కారంపూడి, ఆగస్టు 17, ప్రభాతవార్త :** నమ్మకమైన మాటలతో గద్దెనెక్కిని సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి రాబోయే రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని వచ్చే ఎన్నికల్లో అధికారం మాదేనని తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన కారంపూడిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. బస్టాండ్ సెంటర్ నుంచి పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో ఉండి పార్టీ కార్యకర్తల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వస్తామన్నారు. నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. టిడిపికార్యకర్తల జోలికి వస్తే సహించేదిలేదన్నారు. పార్టీ కార్యకర్తల పై అక్రమ కేసులు బనాయిస్తే చూస్తూ ఊరుకోమన్నారు. మిర్యాల గ్రామంలో శ్రీపాతపాటేశ్వరమ్మ దేవాలయ ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొన్నారు. గాదెవారిపల్లె గ్రామంలోని టీడీపి కార్యకర్త సుంకర ఏసయ్య కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి కుర్రి శివారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ, పంగులూరి అంజయ్య, గోళ్ళ సురేష్ యాదవ్, కటికల బాలకృష్ణ, షేక్ జానీ భాష, పంగులూరి పుల్లయ్య, చప్పిడి రాము, షేక్ నన్నేసా, తండా మస్తాన్ జాని, బొల్నేడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు

# జూనియర్ కళాశాలలో విద్యార్థినుల హాజరు పెంపొందించాలి

**యడ్లపాడు, అగస్టు 17, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన మహిళా జూనియర్ కళాశాలలో విద్యార్దినుల హాజరు పెంపొందించాలని, అదేవిధంగా విద్యార్దినుల చేరికలపై ఉపాధ్యాయులు దృష్టిసారించి మరింత మంది చేరేవిధంగా చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా విద్యాశాఖాధికారి మేకతోటి వెంకటప్పయ్య పేర్కొన్నారు. మండల కేంద్రం యడ్లపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అయన అకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్దులకు అందుతున్న వసతులను అడిగి తెల్సుకున్నారు. విద్యార్దుల హాజరు, చేరికల రికార్డులను పరిశీలించారు. తరచుగా పాఠశాలకు రాని విద్యార్దులను గుర్తించి వెంటనే సంబంధిత తల్లిద ం డ్రులతో చర్చించి తగుచర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను అదేశించారు. అదేవిధంగా జగనన్న విద్యాకానుక కిట్‌లను వెంటనే విద్యార్దులకు అందజేయాలని, ఇప్పటి వరకు పూర్తిస్దాయిలో అందజేయకపోవటంపై ఉపాధ్యాయులపై అగ్రహం వ్యక్తపరిచి ప్రతి విద్యార్ధికి కిట్‌లను సాయంత్రంలోగా అందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అయనవెంట మండల ఇన్‌చార్జీ ఎమ్‌ఇవో అంజనేయులు, పాఠశాల హెచ్‌ఎమ్ శివపార్వతి ఉన్నారు.



పాఠశాలకు సంబంధించిన వివరాలు తెల్సుకుంటున్న డిఈవో వెంకటప్పయ్య

# చిగురిస్తున్న రైతన్న అశలు..పడుతున్న వర్షం

**యడ్లపాడు, అగస్టు 17, ప్రభాతవార్త :** వాతావరణ ప్రభావం కారణంగా గత రెండు రోజుల నుండి పడుతున్న వర్షాలకు రైతన్నలో అశలు చిగురిస్తున్నాయి. ఇప్పటికే ప్రత్తి పంట వేసి నలభై రోజులు పూర్తి కావస్తున్న తరుణంలో పడుతున్న వర్షాలకు తొలి బలం అందజేయు సమయం అసన్నమైనదని, పడుతున్న వర్షానికి ఒకింత అశాజనకంగా ఉందంటున్నారు. అదేవిధంగా రోజువారీ ఎంతోకొంత వర్షం ప్రారంభం కావటం జరిగింది. ఇప్పటికే పొలాలలో ఉన్న కలుపు శుభ్రంచేసుకొనే పనిలో నిమగ్నమైనారు. కలుపు పూర్తిగా తొలగించిన వారు బలం మందులు అందించే పనిలో నిమగ్నమైనామని తెలుపుతున్నారు.

# అటెండెన్స్ యాప్‌లను ఉపాధ్యాయుల వ్యక్తిగత సెల్‌ద్వారా వినియోగించం

**చిలకలూరిపేట, ఆగస్టు17,ప్రభాతవార్త:** రాష్ట్ర ఫ్యాప్టో సంఘం పిలుపుమేరకు బుధవారం చిలకలూరిపేట మండల, పట్టణ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులందరి తరుపున ఫ్యాప్టో నాయకుల బృందం చిలకలూరిపేట మండల విద్యాశాఖాధికారి కె లక్ష్మీని కలసి వినతిప త్రం అందచేశారు. ఈ వినతిపత్రంలో ముఖ్యంగా అటెండెన్స్ యాప్‌లను ఉపాధ్యాయులు వ్యక్తిగత సెల్‌ఫోన్‌ల ద్వారా వినియోగించమని పాఠశాల విద్యాకమీషనర్‌కు తెలియపరిచారు. దీనిలో బాగంగా బుధవారం స్దానిక ఫ్యాప్టో నాయకులు పోటు శ్రీనివాసరావు, వినుకొండ అక్కయ్య, మేకల కోటేశ్వరరావు, షేక్ జమీర్‌భాష, పి సాగర్‌బాబు, ఐ అంకమ్మరావు, యం చినవెంకటస్వామి, కె ఎడుకొండలు యంఈఓకి వినతిపత్రం అందచేశారు. ఇప్పటికే 25 రకాల యాప్‌లతో ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, యాప్‌లను నిషేదించాలని పోరాటం చేస్తుంటే కొత్త యాప్‌లతో ఇబ్బందులకు గురిచేయటం సరికాదని, దీనిపై ప్రభుత్వం పునరాలోచించుకోవాలని ఉపాధ్యాయ సంఘం నాయకులు కోరారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# మాజీ సిఎం డాక్టర్ వై.ఎస్.కాంస్య విగ్రహ ఏర్పాటు

**నరసరావుపేట, ఆగస్టు 17 ప్రభాతవార్త :** మాజీ సిఎం డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి కాంస్య విగ్రహాన్ని పల్నాడు జిల్లాలో ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలిపారలు. బుధవారం వై.ఎస్.విగ్రహానికి భూమిపూజను నిర్వహించారు. సెప్టెంబర్ 2న వై.ఎస్.వర్ధంతిని పురస్కరించుకొని కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. 2010లోనే విగ్రహ ఏర్పాటుకు సంబంధించి అప్పటి కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగిందని గుర్తు చేశారు. అందుకు సంబంధించిన తీర్మానం పేపర్లను విడుదల చేశారు. ప్రజలకు, ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా విగ్రహ ఏర్పాటు జరుగుతుందన్నారు. కొందరు ఉద్దేశపూర్వకంగా రాజకీయ విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అన్ని రకాల ప్రభుత్వ అనుమతులతోనే వై.ఎస్.విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



వై.ఎస్.కాంస్య విగ్రహ ఏర్పాటు కార్యక్రమంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి, పార్టీ నాయకులు

# టిడిపి ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం

**నరసరావుపేట, ఆగస్టు 17 ప్రభాతవార్త :** టిడిపి ఆధ్వర్యంలో బుధవారం జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌కు పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనధికార విగ్రహ ఏర్పాటును అధికారులు అడ్డుకోవాలన్నారు. వైఎస్సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం వలన ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగుతుందన్నారు. గతంలో తమ పార్టీ నాయకులు ఎన్టీఆర్, కోడెల శివప్రసాద్ విగ్రహాల ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కోరామన్నారు. అయితే రోడ్డుపై విగ్రహాల ఏర్పాటుకు అనుమతి నివ్వడం కుదరదని అధికారులు తనకు సమాధానం ఇవ్వడం జరిగిందన్నారు. నిత్యం వందలాది వాహనాల రాకతో రద్దీగా ఉండే రోడ్డుపై వైఎస్సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అధికార దుర్వినియోగం జరుగుతుందని ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. కార్యక్రమంలో అరవింద్‌బాబు వెంట పార్టీ నాయకులు ఉన్నారు.



జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న డాక్టర్ అరవింద్‌బాబు

# ఛలో విజయవాడ

**నరసరావుపేట, ఆగస్టు 17 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఛలో విజయవాడ కార్యక్రమాన్ని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ విజయవాడలో నారా లోకేష్ ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ వ్యాపారుల ఆత్మీయ సమావేశం జరుగుతుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారంపై సమావేశంలో చర్చిస్తారని తెలిపారు. వాణిజ్య విభాగం నాయకులు సుబ్బారావు, వనమా శివ తదితరుల నాయకత్వంలో నరసరావుపేట నుండి వ్యాపారులు తరలివెళ్ళారని ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు తెలియజేశారు.



# నిట్ కళాశాలలో అవగాహన సదస్సు

**నరసరావుపేట, ఆగస్టు 17 ప్రభాతవార్త :** ఏపి లీగల్ సర్వీస్ అథారిటీ, నరసరావుపేట ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సంయుక్త ఆధ్వర్యంలో లీగల్ అవగాహన క్యాంప్‌ను నిర్వహించారు. కళాశాల కార్యదర్శి మిట్టపల్లి రమేష్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా న్యాయమూర్తి ఎ.మహబూబ్‌సుభాని పాల్గొని మాట్లాడారు. ర్యాగింగ్ వలన కలిగే అనర్ధాలను వివరించారు. మత్తు పదార్ధాల వలన యువతకు ఎంతో నష్టం జరుగుతుందని, కుటుంబాలు ఆర్ధికంగా దారుణంగా ఇబ్బంది పడతాయని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ హరికృష్ణప్రసాద్, కోఆర్డినేటర్ రవికాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్‌పి కాలనీవాసులకు న్యాయం చేయాలి : టిడిపి

**నరసరావుపేట, ఆగస్టు 17 ప్రభాతవార్త :** ఎన్ఎస్‌పి కాలనీలో నివాసం ఉంటున్న వారికి న్యాయం చేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఎన్ఎస్‌పి కాలనీ నివాసితులు తమకు న్యాయం చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. అదే విధంగా టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబును కలిసి తమ సమస్యలను వివరించారు. తాము నివాసం ఉంటున్న స్థలాలకు పట్టాలు ఇవ్వకపోగా, ఖాళీ చేయిస్తూ కరెంట్, నీటి సరఫరా నిలిపివేశారని తెలిపారు. డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ గత 70 ఏళ్ళుగా కాలనీలో నివాసం ఉంటున్న వారికి అన్యాయం చేయడం తగదన్నారు. పీఠాధిపతుల పరిధిలో ఉండి నివాసం ఉంటున్నవారిని ఖాళీ చేయించడానికి వీల్లేదని అప్పుడు చెప్పారని గుర్తు చేశారు. జిల్లా కార్యాలయాలు రావడంతో నివాస కుటుంబాలను ఖాళీ చేయించడం తగదన్నారు. ప్రభుత్వం పేదలకు స్థలాలు కేటాయించి గృహాలు నిర్మించాలని కోరారు. అదే విధంగా త్రాగునీరు, కరెంట్, మౌలిక వసతులు కల్పించాలని డాక్టర్ అరవింద్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఉదయశ్రీ, శేఖర్, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి సంక్షేమమే సిఎం జగన్ లక్ష్యం

**నరసరావుపేట, ఆగస్టు 17 ప్రభాతవార్త :** ఇంటింటికి సంక్షేమాన్ని అందించడమే లక్ష్యంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 34వ వార్డులో ఆయన పర్యటించారు. భారీ వర్షంలో సైతం ఇంటింటికి వెళ్ళి ఆయన స్థానికులను కలిశారు. ప్రభుత్వ పథకాలను వివరించారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గత మూడేళ్ళ కాలంలో సిఎం జగన్ వివిధ సంక్షేమ కార్యక్రమాలను అందించడం జరిగిందన్నారు. ప్రతి ఇంటికి ప్రభుత్వం నుండి లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులైన ఏ ఒక్కరికీ పథకం లేకుండా పోవడానికి వీల్లేదన్నారు. వాలంటీర్లు, సచివాలయం వార్డులోనే అందుబాటులో ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఆ వ్యవస్థలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందిస్తున్న ఘనత వైకాపాది

## ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

**వినుకొండ, ఆగస్టు17,ప్రభాతవార్త:** ఈపూరు మండలం కొండ్రముట్ల గ్రామ సచివాలయ పరిధిలోని దుష్మాన్‌పేట తండా, సత్యనారాయణపురం గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరినీ పలకరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరించారు. ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చిన మూడేళ్ళలోనే ఎన్నికల వాగ్ధానాలన్నీంటిని అమలు చేయడం జరిగిందన్నారు. కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు వర్తింపజేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. అర్హులై ఉండి ప్రభుత్వ పథకాలు అందకపోతే తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఈపూరు వైపాకా మండల నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఇ-పంట నమోదు పరిశీలన

**క్రోసూరు ఆగష్టు 17 ప్రభాత వార్త :** మండల వ్యవసాయశాఖాపరిధిలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న ఇ-పంట నమోదు కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి వి. వేణోగుపాల్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయశాఖ ద్వారా రైతులకు అందించే పథకాలు వర్తించాలంటే ప్రతి ఒక్క రైతు తాను వేసిన పంటను గ్రామ వ్యవసాయ ఉద్యాన సహాయకులను కలిసి ఇ-పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. అంతేకాక పంట నష్టపరిహారం, వైఎస్ఆర్ ఉచిత పంట భీమీ పథకం, పండించిన పంటకు ప్రభుత్వ మద్దత్తు ధర, కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలన్నా సున్నా వడ్డీ పథకం వర్తించాలన్నా రైతులు తప్పని సరిగా ఇ-పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ పంట నమోదు కొరకు రైతులు రైతు పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్, 1బి కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్, ఫోన్ నెంబర్, పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోలతో నేరుగా రైతు భరోసా కేంద్రంలో సంప్రదించాల్సిందిగా కోరారు.



ఇ-పంట నమోదును పరిశీలిస్తున్న ఏవో వేణుగోపాల్

# అక్రమ మద్యం విక్రయదారులు అరెస్ట్

**వినుకొండ, ఆగస్టు17,ప్రభాతవార్త:** అక్రమంగా మద్యం తరలించి విక్రయాలకు పాల్పడుతున్న ఇరువురు వ్యక్తులను సెబ్ (స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో) అధికారులు బుధవారం అరెస్ట్ చేశారు. రెడ్డినగర్ మొదటిలైన్‌లో ఉన్ న ధాల్ మిల్లుకి పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న 55 మద్యం సీసాలు, మద్యం తరలించడానికి ఉపయోగించిన టాటా విస్టా కారు, హెచ్‌ఎఫ్ డీలక్స్ ద్విచక్రవాహనం సీజ్ చేసినట్లు సెబ్ ఇన్స్‌పెక్టర్ విజయభాస్కర్ తెలిపారు. పట్టణానికి చెందిన గుడివాడ ప్రసన్నాంజనేయులు, నూజెండ్ల మండలం గాంధీనగర్‌కు చెందిన మేడం వంశీకృష్ణరెడ్డి వీరిరువురు తెలంగాణ ప్రాంతం నుంచి మద్యం తీసుకొచ్చి అక్రమంగా విక్రయాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు నిందితులను కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించడం జరిగిందని పేర్కొన్నారు.

# మిరప నర్సరీల తనిఖీ

**బొల్లాపల్లి, ఆగస్టు17,ప్రభాతవార్త:** మండలంలోని రావులాపురం, గండిగనుముల గ్రామ పరిధిలోని మిరప నర్సరీలను జిల్లా ఉద్యాన అధికారులు బి.జె బెన్ని ఎస్.కె నబీరసూల్, వినుకొండ ఉద్యాన శాఖాధికారులు బుధవారం తనిఖీ చేశారు. బి.జె బెన్ని మాట్లాడుతూ నర్సరీ యాక్టు 2010 ప్రకారం నర్సరీలను తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేయించి లైసెన్స్ పొందాలన్నారు. విత్తనాల బిల్లులు, నిల్వ రికార్డులు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎం. గురునాథం, రావులాపురం ఉద్యానసహాయకులు వి. వాగ్యానాయక్, గండిగనుమల ఎంపిఈవో, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట

**వినుకొండ, ఆగస్టు 17, ప్రభాత వార్త:** మండలంలోని భువనగిరి గ్రామంలో అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అభయాంజనేయస్వామి వారి ఆశీస్సులు వినుకొండ ప్రాంత ప్రజలపై నిండుగా ఉండాలని ప్రార్ధించారు. నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆటంకాలు తొలగిపోయి వేగవంతంగా పనులు పూర్తి కావాలని స్వామివారిని కోరుకున్నారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దాతల సహకారంతో విద్యార్థులకు బస్సుపాస్‌లు అందజేత

**వినుకొండ, ఆగస్టు17,ప్రభాతవార్త:** విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకొని సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. దాతల సహకారంతో విద్యార్థులకు బస్సు పాసుల పంపిణీ కార్యక్రమం ఈపూరు మండలం ముప్పాళ్ళ గ్రామం ప్రభుత్వ పాఠశాల నందు బుధవారం జరిగింది. దాత బొల్లా రాధాకృష్ణ (బుజ్జి) సహకారంతో 200 బస్సు పాసులను విద్యార్థులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ పేద విద్యార్థుల ఉన్నత చదువులకు దాతలు ముందుకు వచ్చి సాయం చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. ప్రభుత్వం పాఠశాలల్లో కార్పొరేట్‌స్థాయి విద్య అందిస్తుందని, విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పెదకొదమగుండ్లలో పారిశుధ్య పనులు

**కారంపూడి, ఆగస్టు 17, ప్రభాతవార్త :** మండలంలోని పెదకొదమగుండ్ల గ్రామంలో పారిశుధ్య పనులు గ్రామ సర్పంచ్ మేకపోతు శ్రీనివాసరెడ్డి బుధవారం చేపట్టారు. ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామంలో పారిశుధ్యం లోపించటంతో మురికి కాలువలలో పూడిక తీయించి స్ప్రే చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కసిన్యానాయక్, సిబ్బంది గుబిలి రామారావులు పాల్గొన్నారు.





# ఫ్యాన్స్‌కు పండగే!

ఇండస్ట్రీలో ఇదొక విశేషమ..సుమారు 40 ఏళ్ల క్రితం విడుదల కావాల్సిన సినిమా ఒకటి ఇపుడు విడుదల కాబోతోంది. లెజండరీ హీరో దివంగత అక్కినేని నాగేశ్వరరావు, జయసుధ కలిసి నటించిన చిత్రం 'ప్రతిభింబాలు'.. ఈసినిమా ఎందుకో అపట్లో రిలీజ్ కాలేదు.. కారణాలు ఏమైతేనే. ఇపుడు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇది అక్కినేని, సినిమా ప్రేమికులకు మంచి సంతోషం కల్గించే వార్త.. ఎఎన్నార్ జయంతి పురస్కరిచుకుని ఈ ఏడాది సెప్టెంబర్20న ఈసినిమాన విడుదల చేయబోతున్నట్టు నిర్మాత రాధాకృష్ణమూర్తి తెలిపారు.. ఈ సినిమా థియేటర్లద్వారానే రిలీజ్ చేయనున్నట్టు పేర్కొన్నారు. ఈ మూవీలో ఇంకా తులసి, గుమ్మడి, కాంతారావు వంటి సీనియర్ నటీనటులు నటించారు.. సింగీతం శ్రీనివాసరావు , కెఎస్ ప్రకాష్ రావు దర్శకత్వం వహించిన చిత్రమిది. ఈచిత్రానికి చక్రవర్తి సంగీతం సమకూర్చారు..



# బేబీ బంప్‌తో కత్రినా!

కత్రినాకైఫ్.. 'మల్లీశ్వరి' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల అభిమానాన్ని చూర గొన్న అందాల భామ.. ఈచిత్రం విడుదలై 18 ఏళ్లు అయ్యింది.. విక్కీ కౌశల్‌ను వివాహమాడిన ఈ అందాల బొమ్మ లైఫ్‌లో సెటిల్ అయ్యిం ది..ఇదిలా ఉండగా పెళ్లైన తర్వాత ఓ ఫొటో గ్రాఫ్‌ను షేర్ చేసి ఇదిగో కత్రిన బేబీ బంప్ అంటూ ముంబై మీడియా ఓ ప్రచారాన్ని ఊదర గొట్టింది. కానీ ఇన్ని రోజులు ప్రతిసారీ సోషల్‌మీఇయాలోఈ పుకార్లను కొట్టిపారే సిందీ భామ.. ఇపుడు తాజాగా కత్రినా వదులుగా ఉన్న బ్రౌజర్ స్వెట్ షర్ట్ ధరించి ఎయిర్‌పోర్ట్‌లో కన్పించింది.. ఈ లుక్ ప్రెగ్నెన్సీ పుకార్లకు ఉసిగొల్పింది.. దీంతో ఓ నెటిజన్ ఆమె గర్భవతిగా కన్పి స్తోంది. ఇది మంది విషయం.. అని పేర్కొనగా, మరొకరు మాత్రం ఫిట్ ఫ్లాట్ టమ్మీ ఉన్న నటీమణుల్లో ఆమె ఒకరు.. కనుక ఇది (బేబీ బంప్) ఇపుడు స్పష్టంగా కన్పిస్తోంది త్వరలోనే ప్రకటిస్తారని ఆశిస్తున్నాను .అంటూ పేర్కొన్నారు. త్వరలో వీరి జంట అధికారికంగా ఈ విషయాన్ని ప్రకటిస్తారని ఫ్యాన్స్ ఆశగా ఎదురుచూస్తున్నారు.

# ఇది బిగ్ అచీవ్‌మెంట్...

క్రేజీ నిర్మాణ సంస్థలు పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్లపై హీరో నిఖిల్, అనుపమ పరమేశ్వరన్ జంటగా చందు మొండేటి దర్శకత్వంలో కార్తికేయకు సీక్వెల్‌గా వచ్చిన కార్తికేయ2 చిత్రాన్ని టిజి విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ సంయుక్తంగా నిర్మించారు.. ఈనెల 13న థియేటర్లలో విడుదలై విజయవంతంగా ప్రదర్శించబడుతున్న సందర్భంగా చిత్రయూనిట్ సక్సెస్‌మీట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా జరుపుకున్నారు.. ఈ కార్యక్రమానికి ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్, దిల్‌రాజు డైరెక్టర్ శ్రీవాసు, మైత్రీ అధినేత నవీన్ ఎర్నేని తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా అల్లు అరవింద్ మాట్లాడుతూ, ఈసినిమాను హిందీలో సరదాగా రిలీజ్ చేద్దామని 50 థియేటర్లలో రిలీజ్ చేస్తే అది రెండో రోజుకు 700 థియేటర్లలో ఆడుతుంది.. అంటే ఇవాల సినిమా లాంగ్వేజ్ అనే బారికేడ్లను క్రాస్ అయ్యి ప్రజల గుండెల్లోకి వెళ్లింది అంటే సినిమాలోసత్తా లేకపోతే అన్ని థియేటర్లలో ఆడదు కదా.. కాబట్టి ఈసినిమా ఇంకా పెద్ద విజయం సాధించాలని అన్నారు.. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ, ఇండియా వైజ్ అందరి ప్రేక్షకులకు రీచ్ చేసిన కార్తికేయ2 సినిమా హోల్ టీంకు కంగ్రాట్స్ అన్నారు.. ఆగస్టు నెల ఇండ్రస్టీకి ఊపిరి పోసిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. చిత్ర నిర్మాత జి.విశ్వప్రసాద్ మాట్లాడుతూ, మా సినిమాను ఇంత పెద్ద హిట్ చేసిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. చందు మొండేటి చాలా హార్డ్‌వర్క్ చేశారని, నిఖిల్, అనుపమ, టీం అలాగే టెక్నికల్ టీం అందరూ బాగా సపోర్ట్ చేయటంతో సినిమా బాగా వచ్చిందన్నారు. కార్యక్రమంలో హీరో అఖిల్, శ్రీవాస్, చిత్ర దర్శకుడు చందు మొండేటి తదితరులు మాట్లాడారు.

## కార్తికేయ2 సక్సెస్‌మీట్‌లో ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్



# రామ్‌కమల్ ముఖర్జీ ...'1770'

ప్రముఖ బెంగాలీ రచయిత బంకించంద్ర చటర్జీ రచించిన ఆనందమర్ అనే నవల రచించిన వందే మాతర గీతాన్ని మన జాతీయ గేయంగా మనం స్వీకరించాం... ఆ పాట రాసి 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా దానికి సంబంధించిన మోషన్ పోస్టర్‌ను నిర్మాతలు శేలేంద్రకుమార్, సంజయ్ కుట్టి, కృష్ణకుమార్ బి. సూరజ్ శర్మ విడుదల చేశారు. ఈసందర్భంగా ప్రతిష్టాత్మక ప్రాజెక్టు 1770ను ప్రకటించారు.. ఎస్ఎస్1 ఎంటర్‌టైన్‌మెంట్, పికె ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలపై బహుభాషా చిత్రంగా ఈచిత్రాన్ని బకించంద్ర చటర్జీగారు రాసిన ఆనంద్ మఠ్ అనే నవలను ఆధారంగా చేసుకుని రూపొందించబోతున్నారు. పాన్‌ఇండియా దర్శకుడు రాజమౌళి దర్శకత్వ శాఖలో ఈగ, బాహుబలి వంటి భారీ చిత్రాలకు పనిచేసిన అశ్విన్ గంగరాజు ఈసినిమాను డైరెక్టు చేయబోతున్నారు. కార్యక్రమంలో దర్శకుడు అశ్విన్ గంగరాజు, రామ్‌కమల్, శైలేంద్ర, పికె ఎంటర్‌టైన్‌మెంట్ అధినేత సూరజ్ శర్మ, సుజోయ్ కుట్టి, కృష్ణకుమార్.బి తదితరులు మాట్లాడారు. 1770 చిత్రాన్ని హిందీ, తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, బెంగాలీ భాషల్లో రూపొందిస్తున్నారు.. ఈసినిమాలో ప్రధాన తారగణంను దసరాకు ముందుగానే నిర్ణయించ నున్నారు.. దీపావళినాటికి మొత్తం నటీనటులు, సాంకేతిక నిపుణులను ప్రకటిస్తామని తెలిపారు. ప్రస్తుతం దర్శకుడు అశ్విన్ తన టీంతో ఈచిత్రాన్ని పీరియాడిక్ సినిమాగా యూనిక్‌గా రూపొందించటానికి రీసెర్చ్‌చేస్తున్నారు.





పూర్ణోదయ మూవీ క్రియేషన్స్ అధినేత ఏడిద నాగేశ్వర రావు మనుమరాలు శ్రీజ నిర్మాతగా శ్రీజ ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్‌లో నిర్మిస్తున్న చిత్రం ఫస్ట్‌డే ఫస్ట్‌షో. మిత్రవింద మూవీస్ సహ నిర్మాతగా వ్యవహ రిస్తోంది. ఈచిత్రాన్ని ఏడిదశ్రీరామ్ సమర్పి స్తున్నారు.

# ఫుల్ ఎంటర్‌టైనర్

**-దర్శకులు వంశీధర్, లక్ష్మీనారాయణ**

శ్రీకాంత్‌రెడ్డి, సంచిత భాషు ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. సెప్టెంబర్ 2న చిత్రం విడుదల కానున్న సందర్భంగా చిత్ర దర్శకులు వంశీధర్‌గౌడ్, లక్ష్మీనారయణ మీడియాతో మాట్లాడారు. వారి మాటల్లోనే.. ఈ కథ మాకు చాలా ఎక్స యిట్ చేసింది.. దర్శకులుగా లాంచ్ అవ్వటం కంటే కథను అద్భుతంగా తీయాలనే ఆలోచనపైనే దృష్టిపెట్టాం.. తొలిసారిగా డైరెక్టర్‌గా అనుభవం లేదు.. మరొకరు ఉంటే బాగుంటుందని అనుకున్నాం.. దీంతో మేమిద్దరం అద్భుతమైన సమన్వ యంతో పనిచేశాం.. ఇందులో హీరో పేరు శ్రీను. పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ అభిమాని... కాలేజీలో ఒక అమ్మాయిని ఇష్టపడుతుంటాడు. ఆ అమ్మాయి చాలా రోజుల తర్వాత శ్రీనుతో తొలిసారి మాట్లాడుతుంది.. పవన్‌కల్యాణ్ ఖుషి సినిమా ఫస్ట్‌డే ఫస్ట్‌షో టికెట్లు కావాలని అడుగుతుంది.. ఆ టికెట్లు సంపాదించటానికి శ్రీను ఎలాంటి ప్రయత్నాలు చేశాడనేది చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉం టుంది.. ఈ కథ మొత్తం రెండు రోజుల్లో జరుగుతుంది.. హీరో గోల్,. ఫస్ట్‌డే ఫస్ట్‌షో టిక్కెట్లు సంపాదించటం . ఆగోల్ రీచ్ అయ్యే క్రమంలో చాలా సర్‌ప్రైజ్‌లు ఉంటా యి . కథ అందరికీ కనెక్ట్ అవుతుంది. ఇందులో చాలా అంశాలు రీక్రియేట్ చేశాం..సీనియర్లతో పనిచేయటం చాలా మంచి అనుభవం... వారి అనుభవంతో యాడ్ చేసిన ఫ్లేవర్ అద్భుతం అన్పించింది. వారితో పనిచేయటానికి కాస్త భయపడ్డాం.. తనికెళ్ల భరణిగారు లాంటి సీనియర్ నటులకు మనం ఏం చెప్పగలం.. అన్పించేది.. అయతే వాళ్లు గొప్ప ప్రోత్సా హం ఇచ్చారు. అంద రి సీన్స్ అద్భుతంగా వచ్చాయి. యంగ్‌టీంతో పనిచేయటాన్ని వాళ్లు ఎంజాయ్ చేశారు. పూర్ణో దయ అంటేనే క్లాసిక్.. సినిమాను ప్రేమించే నిర్మాతలు. సినిమాలో స్వర్ణయగం చూశారు.. శ్రీజ గారు చాలా ఉత్సా హంగా ఉంటారు. కొత్తగా చేయబోతున్న సినిమాల్లో చాలా కొన్ని ఆలోచనలు ఉన్నాయి. ఇంకా ఏదీ ఖరారు కాలేదు..

# 'ఒకే ఒక జీవితం' వీడియో

హీరో శర్వానంద్ 30వ సినిమాగా తెరకెక్కుత్ను చిత్రం ఒకే ఒక జీవితం... నూతన దర్శకుడు శ్రీకార్తీక్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. విభిన్నమైన కథాంశంతో ప్రేక్షకులను అలరించే ప్రముఖ నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ఈచిత్రంతో తెలుగు అడుగుపెడుతోంది.. ఎస్ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ఆర్ ప్రభు నిర్మిస్తున్న ఈచిత్రం సెప్టెంబర్ 9న థియేటర్లలో విడుదల కాబో తోంది.. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఒకటే కదా.. సాంగ్ లిరికల్ వీడియోను విడుదల చేశారు. ఈపాట కథానాయకుడి జీవితం సోల్‌మేట్ సెర్చింగ్ నేపథ్యంలో చాలా ఆసక్తికరంగా సాగింది.. జేక్స్ బిజోయ్ ఈ పాట కోసం యూత్‌ఫుల్ ట్రెండీ ట్యూన్‌ను కంపోజ్ చేయగా, పాట కు కృష్ణకాంత్ అందించిన సాహిత్యం ఆకట్టుకుంది.. గౌతమ్ భరద్వాజ్ పాటను ఎనర్జిటిక్‌గా పాడిన విధానం ఆకట్టుకుంది. ఈసినిమా టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. అమ్మ పాట అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంది.. తెలుగు, తమిళ ద్విభాషా చిత్రంగా తెరకెక్కిన ఈ మూవీకి తరుణ్ భాస్కర్ డైలాగులు అందిస్తున్నారు. ఈచిత్రం తమిళంలో కణం పేరుతో ఏకకాలంలో విడుదల కానుంది..



# అందరూ ఎంజాయ్ చేస్తారు: రజనీ తాళ్లూరి

కామెడీ డ్రామా కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న చిత్రం 'కళాపురం'.. ఈచిత్రం ఈనెల 26న రిలీజ్ అవుతోంది.. ఇటీవల డిఫరెంట్‌కాన్సెప్ట్ కథలతో సినిమాలను ఎంపిక చేసుకుంటున్న కరుణకుమార్ ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ జీ స్టూడియోస్ , ఆర్4 ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రజనీతాళ్లూరి నిర్మిస్తున్నారు.. సత్యం రాజేష్, చిత్రం శీను, రక్షిత్ అట్లూరి తదితరులు నటించారు. తాజాగా ఈచిత్రం యూనిట్ మీడియాతో మాట్లాడింది.. నిర్మాత రజనీ మాట్లాడుతూ, తన భర్త ఈచిత్ర నిర్మాణంలో ఎంతగానో సపోర్ట్‌చేశారన్నారు. సినిమా చాలా బాగా వచ్చింద న్నారు. టీం కష్టపడి పనిచేసిందన్నారు. ఆగస్టు 26న ఈచిత్రం విడుదల కాబోతోందని తెలిపారు.. అందరూ ఈ మూవీని ఎంజాయ్ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు కరుణకుమార్, జీస్టూడియో నిమ్మకాయల ప్రసాద్, సత్యం రాజేష్, చిత్రశీను తదితరులు మాట్లాడారు.







# ఆది కెరీర్‌లో బెస్ట్ మూవీ

ఆది సాయికుమార్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం తీన్‌మార్ ఖాన్.. విజన్ సినిమాస్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం3గా ప్రముఖ వ్యాపారవేత్త డాక్టర్ నాగం తిరుపతిరెడ్డి ఈసినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. ఇందులో పాయల్ రాజ్‌పుత్‌హీరోయిన్‌గా నటిస్తోంది. నాటకం వంటి విభిన్న కథాంశంతో కూడుకున్న చిత్రాన్ని తెరకెక్కించి ప్రేక్షకులను అలరించిన దర్శకుడు కళ్యాణ్. జి.గోగణన దర్శకత్వంలో ఈమూవీ రూపొందింది.. ఇప్పటికే విడుదలైన టీజర్, పోస్టర్లకు మంచి స్పందన వచ్చింది. ఆగస్టు 19న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసంద ర్భంగా యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. నిర్మాత నాగం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కల్యాణ్ స్టోరీ చెప్పగానే సింగిల్ టేక్‌లో ఓకే చెప్పానని, ఆ తర్వాత ఆది బాబు దగ్గరకు వెళ్లి కథ చెప్పటం జరిగిందన్నారు. ఆయన వెంటనే ఓకే అన్నారని అన్నారు. ఆదిగారి కెరీర్ బెస్ట్ సినిమా ఇస్తానని అన్నానని, ఒక్కరోజు షూటింగ్ వెళ్లటంతో ఆది బాబుతో నాకు మంచి ర్యాపో ఏర్పడింది.. మంచి స్నేహితుడిగా మారిపోయాడని అన్నారు.. సాయికార్తీక్ వల్లే ఈసినిమాకు బీజం పడిందన్నారు.. సినిమాకు సంగీతంతో ప్రాణం పోయాలని సాయికార్తీక్‌తో అంటే ప్రాణం పెట్టాడు అన్నారు. తీన్‌మార్ ఖాన్ అనేది మా టీంకు బెస్ట్ మూవీ అవుతుందన్నారు. ఆగస్టు 19న ఈచిత్రం విడుదల కాబోతోందన్నారు.. కార్యక్రమంలో సంగీత దర్శకుడు సాయికార్తీక్, సాయికుమార్, ఆది సాయి కుమార్, సిద్దు జొన్నలగడ్డ, అడివి శేష్, సుధీర్‌బాబు, దర్శకుడు కళ్యాణ్ జి.గోగణ, శ్రీకాంత్ అయ్యంగార్, పాయల్ రాజ్‌పుత్ తదితరులు మాట్లాడారు.



# సినిమాను సక్సెస్ చేయాలని కోరుతున్నా

డిఫరెంట్ టైటిల్, నేటితరం ఆడియనన్స కోరుకునే థ్రిల్లింగ్ సబ్జెక్టుతో ప్రేక్షకుల ముందుకు రాబో తోంది.. అం.అ: మూవీ. మునుపెన్నడూ చూడని డిఫరెంట్ కథకు తెరరూపమిస్తూ డైరెక్టర్ శ్యామ్ మండల ఈసినిమాను రూపొందిస్తున్నారు.. సుధాకర్ జంగం, లావణ్య హీరోహీరోయిన్లుగా నటిస్తు న్న చిత్రం అం అ: .. రంగస్థలం మూవీ మేకర్స్ శ్రీపద్మఫిలిమ్స్ బ్యానర్‌పై జోరిగె శ్రీనివాస్‌రావు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఈనెట 19న విడుదల కాబోతోంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. నిర్మాత శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ, ఈచిత్రాన్ని ప్రారంభించటానికి చాలా టైం పట్టిందన్నారు. ఈ కథకు కొత్తవాళ్లు అయితే బాగుంటుందని అన్పించిందన్నారు. ఆ టైంలో సుధాకర్ కన్పించారన్నారు. రెండు పాండమిక్స్ వచ్చినా తట్టుకున్నామన్నారు.. దర్శకుడు ఎంతో కష్టపడి సినిమాను తెరకెక్కించారని అన్నారు. అందరూ చాలా కష్టపడి పనిచేశారన్నారు.. ఆగస్టు 19న విడుదల కాబోతోందని, ఈ సినిమాను అన్నివర్గాల ప్రేక్షకులు ఆదరిస్తారని భావిస్తున్నా మన్నారు. కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, దర్శకుడు శ్యాం మండల, హీరోయిన్ సిరి కనకాల, ఎడిటర్ జెపి, కెమెరామెన్ శివారెడ్డి తదితరులు మాట్లాడారు.




# 'మూడు చేపల కథ'



సమంత ఫేమం ముఖేష్‌కుమార్ దర్శకత్వం వహించిన రెండో చిత్రం మూడు చేపల కథ.. విడుదలకు రెడీ అవుతోంది.. రియలిస్టిక్ డాక్యు మెంటరీ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈచిత్రం ట్రైలర్ ఆవిష్కరణ సంస్థ కార్యాలయంలో నిరాడంబరంగా జరిగింది.. దర్శకుడు ముఖేష్ కుమార్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లోని సత్యసాయి జిల్లా, కదిరిలో జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా మూడు చేపల కథ ను రూపొందిం చామన్నారు.. అందరినీ అమితంగా ఆకట్టుకుంటుందనే నమ్మకం ఉందన్నారు. అతి త్వరలో విడుదల చేసేందకు సన్నాహాలు చేస్తున్నామన్నారు.. ఇంకా ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు అప్పాజీ, జీలన్,అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ పాల్గొన్నారు.. పృధ్వీ, అర్షద్ షేక్, బాలాజీ, సాయినాథ్, హర్ష, రెహ్మనన్ తదితరులు నటిస్తున్నారు.

# దసరాకు 'ఐక్యూ' రిలీజ్

ఽఎల్‌పి మూవీస్ పతాకంపై కాయగూరల రాజేశ్వరి సమర్పించు సాయి చరణ్, పల్లవి జంటగా శ్రీనివాస్ జిఎల్‌బి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం ఐక్యూ... ఈచిత్రం షూటింగ్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని దసరాకు విడుదలకు సిద్ధంగా ఉంది.. ఈసందర్భంగా చిత్ర దర్శకుడు జిఎల్‌బి శ్రీనివాస్ మాట్లాడారు.. ఈనెల 25తో షూటింగ్ కంప్లీట్ అవుతుందన్నారు. ఒక



ఐటమ్‌సాంగ్ సత్యప్రకాస్‌గారితో చేస్తున్నామని, గతంలో కూడ మూడు షెడ్యూల్స్‌లోచిత్రం పూర్తయిపోయిం దన్నారు. రెండు సాంగ్స్ చాలా బాగా వచ్చాయన్నారు. వరికుప్పల యాదగిరి, నాగేంద్రప్రసాద్ ఒక పాట రాస్తున్నారన్నారు. చాలా బాగా వచ్చాయన్నారు. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సినిమాను చేశామని, ప్రొడ్యూసర్‌గారు ఎంతో సహకరించారన్నారు. కార్యక్రమంలో నిర్మాత కాయగూరల లక్ష్మీపతి మాట్లాడుతూ, తన సోదరుని కుమారుడు సాయి చరణ్ హీరోగా నటిస్తు న్నాడని, వైజాగ్‌లోని ఓ ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో యాక్టింగ్ కోర్సులో శిక్షణ పొందినట్టు తెలిపారు.

# బీహార్ న్యాయశాఖ మంత్రికి అరెస్టు వారంట్



## సెప్టెంబరు ఒకటవ తేదీ వరకూ మంత్రికి ఊరట

**పాట్నా,ఆగస్టు 17:** బీహార్ కేబినెట్ విస్తరించిన మరుసటిరోజే ఆర్జెడికి న్యాయశాఖ మంత్రి కార్తికేయసింగ్ అలియాస్ మాస్టర్‌సాహెబ్ ఒక కిడ్నాప్‌కేసులో పోలీసులకు వాంటెడ్ ఉన్నారు. అంతేకాకుండా ఆయనపై ఒక పాత కిడ్నాప్‌కేసుకు సంబంధించి అరెస్టు వారంట్‌ను జారీచేసారు. ఇదే విషయమై బీహార్ సిఎం నితీష్‌కుమార్ మాట్లాడుతూ తనకు ఈ సమాచారం ఏదీ తెలియదని ప్రకటించారు. అయితే స్థానికంగా ఉన్న ధనాపూర్ కోర్టు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని, సెప్టెంబరు ఒకటవ తేదీవరకూ కార్తికేయసింగ్‌పై చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. మోకామా నియోజకవర్గంనుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అంతేకాకుండా ఆర్‌జెడి అధినేతకు అత్యంత సన్నిహితుడిగా మెలగడంతో ఆయనకు న్యాయశాఖమంత్రిగా బాద్యతలు అప్పగించారు. గత జులై14వ తేదీ కార్తికేయసింగ్‌పై నమోదయిన ఒక పాత కిడ్నాప్‌కేసు 859/14కు సంబంధించి అరెస్టు వారంట్ జారీచేసారు. దీనితో ఆయన ఈనెల 16వ తేదీన కోర్టులో లొంగిపోవాల్సి వచ్చింది. అయితే అదేరోజు ఆయన కేబినెట్ మంత్రిగా ప్రమాణంచేసారు. కార్తికేయసింగ్ మరో 17 మందిపై పాట్నాలోని బిహత్తాపోలీస్‌స్టేషన్‌లో ఎనిమిదేళ్లక్రితం కిడ్నాప్‌కేసునమోదయింది. ఒకబిల్డర్‌ను కుట్రచేసి ఆయన్ను హత్యచేసేందుకు పథకం వేసి కార్తికేయసింగ్ మరో 17 మంది బిల్డర్‌ను కిడ్నాప్‌చేసారన్న కేసులో కార్తికేయసింగ్ వారంట్ ఎదుర్కొంటున్నారు. పార్టీలోకి ఇటీవలే వచ్చిన కార్తికేయసింగ్ పార్టీతరపున ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. ఆర్‌జెడినుంచి కొత్తకేబినెట్‌లో భూమిహార్ కులంనుంచి ఎన్నికైన ఏకైక అగ్రవర్ణ మంత్రిగా ఉన్నారు. తనకు ఈ అరెస్టు సమాచారం ఏదీ లేదని ముఖ్యమంత్రి మీడియా ప్రశ్నలకు జవాబుగా చెప్పారు. అంతకుముందు కోర్టు ఆయనకు తాత్కాలికంగా ఊరటనిచ్చిందని తెలిపారు. ఈకేసు వివరాలను కూడా కార్తికేయసింగ్ తన అఫిడవిట్‌లో పొందుపరిచారు. రాజ్యసభ ఎంపి సుశీల్‌కుమార్ మోడీ ఈ మంత్రిని వెంటనే తొలగించాలని డిమాండ్‌చేసారు. కోర్టులో లొంగిపోవాల్సిన తీవ్రస్థాయి నేరంలో నిందితుడయినందున వెంటనే తొలగించాలని సుశీల్‌మోడీ కోరారు. మొత్తం 31 మంది మంత్రుల్లో 16 మంది ఆర్‌జెడి, జెడియునుంచి 11 మంది ఉన్నారు. ఇద్దరు కాంగ్రెస్, ఒకరు హామ్ పార్టీనుంచి మరొకరు స్వతంత్ర అభ్యర్థిగా ఉన్నారు. కేబినెట్ మంత్రుల్లో అత్యధిక శాతం నేరచరితులే ఉన్నట్లు అసోసియేషన్‌ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్ ప్రకటించింది.

# డిటెన్షన్ సెంటర్లలోనే రోహింగ్యా ముస్లింలు



## వారంతా శరణార్థులు కాదు అక్రమంగా వచ్చిన విదేశీయులే

## కేంద్ర హోంశాఖ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** దేశరాజధాని న్యూఢిల్లీలో రోహింగ్యా శరణార్థులకు అపార్టుమెంట్లు కేటాయించి వారికి పోలీసు రక్షణ కల్పిస్తామని కేంద్ర మంత్రి హర్‌దీప్‌సింగ్ పూరీ ప్రకటించిన వెంటనే హోంశాఖ స్పందించింది. రోహింగ్యా వసలజీవులు ఉన్న ప్రాంతాన్ని డిటెన్షన్ సెంటర్‌గా ప్రకటించాలని ఢిల్లీప్రభుత్వాన్ని కోరినట్లు కేంద్ర హోంశాఖ వెల్లడించింది. కేంద్ర హోంశాఖ ఈ రోహింగ్యా విదేశీ శరణార్థులకు ఆర్థికంగా బలహీనవర్గాల కేటగిరీకింద నిర్మించిన ఫ్లాట్లను కేటాయించాలని ఎలాంటి మార్గదర్శకాలు జారీచేయలేదని, న్యూఢిల్లీలోని బక్కర్‌వాలాలో ఉన్న ఈ ప్రాంతం మొత్తం డిటెన్షన్ కేంద్రంగా పరిగణించాలని మాత్రం ఢిల్లీ ప్రభుత్వాన్ని కోరినట్లు వివరించింది. అంతకుముందు గృహనిర్మాణం, పట్టణాభివ1ద్ధి వ్యవహారాల మంత్రి హర్‌దీప్‌సింగ్‌పూరి మాట్లాడుతూ రోహింగ్యాశరణార్థుల్లో ఎక్కువమంది ముస్లింలున్నారని, వీరందరిని బక్కర్‌వాలా ప్రాంతంలోని ఇడబ్ల్యుఎస్ ఫ్లాట్లలోకి మారుస్తామని ప్రకటించారు. రోహింగ్యాలపై ప్రధాని నరేంద్రమోడీ అనుసరించే విధానంలో స్వల్ప మార్పులు వచ్చినట్లుగా అందరూ భావించారు. భారత్ నిరంతరం ఆశ్రయం పొందాలనుకున్నవారిని స్వాగతించిందని, అంతేకాకుండా రోహింగ్యా శరణార్థులను ఆర్థికంగా వెనుకబడిన ఫ్లాట్లలోకి తరలించనున్నట్లు కూడా ట్వీట్‌చేసారు. అంతేకాకుండా వారికి ఢిల్లీపోలీసులు రక్షణ కూడా కల్పిస్తామని, ఐక్యరాజ్యసమితి శరణార్థిక సదస్సు 1951లో జరిగిన ఒప్పందాలను గౌరవిస్తుందని, వారి వర్ణం, మతం జాతితో సంబంధంలేకుండా వారికి ఆశ్రయం కల్పిస్తుందని తెలిపారు. అయితే హోంశాఖ మాత్రం తాము కేవలం రోహింగ్యా శరణార్తులను ఒక ప్రత్యేకప్రాంతంలో కొనసాగించాలని కోరామని, ఢిల్లీ ప్రభుత్వం వారిని మరొక ప్రాంతానికి తరలిస్తున్నందున ఒక నిర్దిష్టమైన ప్రాంతంలోనే ఉంచాలని ఆదేశించినట్లు తెలిపింది. అక్రమవిదేశీయులను డిటెన్షన్ కేంద్రాల్లో ఉంచాల్సిందేనని, వారిని ఆదేశానికి అప్పగించేంతవరకూ ఇదే విధానం అనుసరించాలని సూచించింది. ప్రస్తుతప్రాంతాన్ని ఢిల్లీప్రభుత్వం డిటెన్షన్‌కేంద్రంగా ప్రకటించలేదని, వెంటనే ప్రకటించాలని ఆదేశించామని రోహింగ్యా ముస్లింలు అక్రమ విదేశీయులుగా భారత్‌కు వచ్చారని, వారేమీ శరణార్థులు కాదని హోంశాఖ స్పష్టంచేసింది.

ప్రస్తుతం దేశంలో 18వేలమందికిపైగా రోహింగ్యా ముస్లింలు ఢిల్లీలో ఉన్నారని,

మరో 17వేలమంది దేశంలోని ఇతరప్రాంతాల్లో ఉన్నారరని, వీరంతా రోజువారి కార్మికులు, హాకర్లు, రిక్షాపుల్లర్లుగా ఉంటున్నట్లు తెలిపారు. రోహింగ్యా హక్కుల కార్యకర్త ఆలిజోహార్ వివరాలప్రకారం మరో రెండువేలమందిని బంగ్లాదేశ్‌కు పంపించినట్లు తేలింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 9,062, మృతులు 36

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,42,86,256

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్ ఆగస్టు17:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 9,062కేసులు నమోదయ్యాయి. 36 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,42,86,256కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,36,54,064 మంది కోలుకోగా 1,05,058మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

# రెచ్చగొట్టేదీ మీరే.. ఫిర్యాదులు చేసేదీ మీరే!

## సామాజిక కార్యకర్త సివిక్ చంద్రన్‌కేసులో కేరళ కోర్టు మందలింపు



**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** ఒక వ్యక్తిపై లైంగిక వేధింపుల ఆరోపణలు అన్ని సందర్భాల్లోను చెల్లనేరవని, ఎవరైతే ఈ ఆరోపణలుచేసారో ఆ వ్యక్తి లైంగిక ప్రేరపణలకు వీలుగా దుస్తులు ధరిస్తే ఈ ఆరోపణలను లైంగిక వేధింపులకిం పరిగణించలేమని కేరళ కోర్టు వెల్లడించింది. పౌరహక్కులనేత సివిక్‌చంద్రన్‌పై నమోదయిన లైంగిక వేధింపులకేసులో కోర్టు ఆయనకు బెయిల్ మంజూరుచేస్తూ లైంగికవాంఛలుప్రేరేపించే దస్తులు ధరించిన మహిళ తనను లైంగికంగా వేధించారని చేసిన ఆరోపణలను పరిగణనలోనికి తీసుకోలేమని కోర్టు అభిప్రాయపడింది. సామాజిక కార్యకర్త, రచయిత చంద్రన్ ఒక యువ రచయిత్రిని నందిబీచ్‌లోని ఒక శిబిరంలో లైంగికంగా వేధించారని, 2020 ఫిబ్రవరి 8వ తేదీ ఆయనపై కేసు దాఖలయింది. ఈకేసులో 74 ఏళ్ల చంద్రన్ తన బెయిల్ దరఖాస్తుతోపాటు నిందితురాలు ధరించిన దుస్తుల తీరు ఉన్న చిత్రాలను కూడా కోర్టుకు అందచేసారు. కోజికోడ్ సెషన్స్‌కోర్టు బెయిల్‌మంజూరు విషయంలో లైంగికేఛ్ఛను ప్రేరేపించే దుస్తులు ధరించి ఉందని, ఆమె ఆరోపణలు పరిగణనలోనికి తీసుకోలేమని ప్రకటించింది. ఇందుకు సంబంధించి సెక్షన్ 354ఎ నిందితునికి ఆపాదించలేమని అభిప్రాయ పడింది. దివ్యాంగుడయిన 74 ఏళ్ల సివిక్‌చంద్రన్ మరో వ్యక్తిని బలవంతంగా తీసుకోలేరన్న వాదనను కూడా కోర్టు విశ్వసించలేదు. 74 ఏళ్ల దివ్యాంగుడయిన నిందితుడు ఆరోపణలుచేస్తున్న మహిళను బలవంతంగా లాక్కుని తన తొడపై కూర్చోబెట్టుకున్నారని విశ్వసించలేమని కోర్టు వెల్లడించింది. నందిబీచ్‌లో 2020 ఫిబ్రవరి 8వ తేదీ చంద్రన్ ఒక శిబిరం నిర్వహించారని, చంద్రన్ తనను ఈ శిబిరానికి తీసుకువెళ్లి తనను తాకరాని ప్రదేశాల్లో తాకుతూ అసభ్యంగా ప్రవర్తించారని ఫిర్యాదులుచేసి కేసునమోదు చేసింది. ఈ ఏడాది జులై 29వ తేదీ పోలీసులు కేసునమోదుచేసారు. చంద్రన్ న్యాయవాదులు ఈకేసు అంతా అవాస్తవమని, నిందితుడి ప్రత్యర్థులుచేసిన కుట్రగా వాదించారు. కేసు నమోదుకు రెండేళ్లకుపైగా ఎందుకు సమయం తీసుకున్నారని, 2020లో జరిగిన సంఘటనకు రెండేళ్లతర్వాత కేసు నమోదు కావడం వెనుక కుట్రలు దాగి ఉన్నాయన్న వాదనను పరిగణనలోనికి తీసుకున్న కోర్టు ఆయనకు బెయిల్‌మంజూరుచేసింది.

# శ్రీలంక తీరంలో మా నౌక అందుకే నిలిపాం:చైనా

**చైనా, ఆగస్టు 17:** శ్రీలంకలోని హంబన్‌తోట్టై నౌకాశ్రయంలో చైనాకు చెందిన భారీ నిఘా, పరిశోధన నౌక నిలపడంపై భారత్, యుఎస్ సహా పలు దేశాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే తైవాన్‌లో అమెరికా హౌస్ స్పీకర్ నాన్సీ పెలోసీ పర్యటన, అనంతరం దక్షిణ చైనా సముద్రంపై పట్టు కోసం జరుగుతున్న ప్రయత్నాల నేపథ్యంలో చైనా ఓడ శ్రీలంకకు రావడంపై అనుమానాలు మొదలయ్యాయి. దీనిపై చైనా తొలిసారి స్పందించింది. తమ హైటెల్ పరిశోధన నౌక కార్యకలాపాలు ఏ దేశ భద్రతను ప్రభావితం చేయవని, భారత్ సహ మరే ఇతర దేశం కూడా దీనికి అడ్డు చెప్పకూడదని చైనాకోరింది. శ్రీలంక యొక్క వ్యూహాత్మక దక్షిణ నౌకాశ్రయం హంబన్‌తోటలో నౌకను నిలిపివేసింది. దీనిపై భారత్, యుఎస్ అభ్యంతరాలు తెలుపుతున్నాయి. దీనిపై స్పందించిన చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్, యువాన్ వాంగ్ 5 నౌక శ్రీలంక వైపు నుంచి క్రియాశీల సహకారంతో హంబన్‌తోట్టై నౌకాశ్రయంలో విజయవంతంగా నిలిపినట్లు పేర్కొన్నారు. చైనా నుంచి అప్పులు తీసుకున్న యుఎస్‌డి 51 బిలియన్ల విదేశీ రుణంలో దివాలా తీసిన శ్రీలంకకు ఆర్థిక సహాయాన్ని అందించడంపైనా వాంగ్ స్పందించారు. శ్రీలంకకు ఓడ చేరుకున్నప్పుడు, శ్రీలంకలోని చైనా రాయబారి క్వి జెన్‌హాంగ్ హంబన్‌టోటా ఓడరేవులో ఆన్‌సైట్ స్వాగత కార్యక్రమాన్ని నిర్వహించారని వాంగ్ పేర్కొన్నారు. దీనిని చైనా 2017లో అప్పుల జమ కింద 99 యేళ్ల లీజుకు తీసుకుందని ఆయన చెప్పారు. ఎ ి ా ం ద ా హిందూ మహాసముద్రంలోని హంబన్‌తోట్టై ఓడరేవులో మిలిటరీ అప్లికేషన్‌లు కలిగిన ఈ నౌకపై భారతదేశం, యుఎస్ ఆందోళనలను ప్రస్తావిస్తూ, యువాన్ వాంగ్-5 నౌక సముద్ర శాస్త్రీయ పరిశోధన కార్యకలాపాలు అంతర్జాతీయ చట్టాలకు, సంప్రదాయాలకు, నిబంధనలకు అనుగుణంగానే ఉన్నాయని తెలిపారు. కాబట్టి భారత్ సహా మరే ఇతర దేశం కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అయితే భారత్, యుఎస్ మాత్రం ఈ వాదనను నమ్మేలా కనిపించడం లేదు.

> భారత్, యుఎస్‌కు భయాలొద్దు..

# రూ.200 కోట్ల దోపిడీ కేసులో జాక్వెలిన్ ఫెర్నాండెజ్ నిందితురాలే

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** మనీ లాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్ చుట్టూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఉచ్చు బిగిస్తోంది. ఆర్థిక నేరగాడు సుకేశ్ చంద్రశేఖర్ ప్రధాన నిందితుడిగా ఉన్న రూ.200 కోట్ల దోపిడీ కేసులో జాక్వెలిన్‌ను ఇడీ నిందితురాలిగా పరిగణించింది. ఈ మేరకు ఈ కేసులో దాఖలు చేసిన అనుబంధ ఛార్జ్‌షీట్‌లో ఆమె పేరును చేర్చింది. దోపిడీ చేసిన డబ్బు నుంచి నటి లబ్ధి పొందినట్లు దర్యాప్తులో గుర్తించామని ఇడి వర్గాలు వెల్లడించాయి. సుకేశ్ చంద్రశేఖర్ దోపిడీదారు అని జాక్వెలిన్‌కు ముందే తెలుసని, అయినప్పటికీ అతడితో సాన్నిహిత్యాన్ని కొనసాగించారని సదరు వర్గాలు పేర్కొన్నాయి. దాదాపు రూ.200 కోట్ల మనీలాండరింగ్ కేసులో ప్రధాన నిందితుడైన సుకేశ్ నుంచి జాక్వెలిన్ ఖరీదైన బహుమతులు అందుకున్నట్లు వార్తలు వచ్చిన విషయం విదితమే. అత్యంత ఖరీదైన డిజైనర్ బ్యాగులు, జిమ్ సూట్లు, వజ్రాల చెవిపోగులు, బ్రాస్‌లెట్, మినీ కూపర్ ఇలా దాదాపు రూ.10 కోట్ల విలువైన కానుకలను జాక్వెలిన్, ఆమె కుటుంబసభ్యులకు సుకేశ్ ఇచ్చినట్లు ఇడి దర్యాప్తులో గుర్తించింది. సుకుశ్‌తో నటికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ఇడి విచారణలో తేలినట్లు సమాచారం. గతంలో వీరిద్దరూ సన్నిహితంగా ఉన్న ఫోటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో ఈ కేసు విచారణ నిమిత్తం ఇడి పలుమార్లు ఆమెకు సమన్లు జారీచేసింది. ఆ మధ్య జాక్వెలిన్ విదేశాలకు వెళ్లకుండా లుక్‌అవుట్ నోటీసులు కూడా జారీచేసింది. అయితే దీనిపై ఆమె కోర్టుకు వెళ్లగా, విదేశాలకు వెళ్లేందుకు న్యాయస్థానం అనుమతినిచ్చింది. మరోవైపు కేసు విచారణలో భాగంగా ఈ యేడాది ఏప్రిల్‌లో జాక్వెలిన్‌కు చెందిన రూ.7.27 కోట్ల ఆస్తులను ఇడి అధికారులు అటాచ్ చేసుకున్నారు. ఇందులో రూ.7 కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లే ఉన్నాయి. రాన్‌బాక్సీ మాజీ ప్రమోటర్లు మల్విందర్ సింగ్, శివిందర్ సింగ్‌కు బెయిల్ ఇప్పిస్తామని నమ్మించి వారి భార్యల దగ్గర నుంచి ఏకంగా రూ.200కోట్లు వసూలుచేశాడు సుకేశ్ చంద్రశేఖర్. తర్వాత బెయిల్ విషయాన్ని దాటవేస్తుండడంతో శివిందరక్ష్ సింగ్ భార్య అదితి సింగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఢిల్లీ పోలీసులు 2021లో సుకేశ్‌ను అరెస్టు చేశారు.



# బీహార్ మంత్రుల్లో నితీష్, తేజస్వి సహా 72% మంది నేరచరితులే

## ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక వెల్లడి

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** బీహార్‌లో కొత్తగా ఏర్పాటయిన ప్రభుత్వంలో ప్రమాణస్వీకారం చేసిన మంత్రుల్లో 70 శాతం పైగా నేరారోపణలున్నవారేనని ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక (ఎడిఆర్ ) స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి నితీష్‌కుమార్, డిప్యూటీ చీఫ్ మినిస్టర్ తేజస్వియాదవ్‌లపైనా కేసులు నమోదయి ఉన్నాయని ఎడిఆర్ తెలిపింది. బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఈ మధ్యనే బిజెపితో తెగదెంపులు చేసుకుని, ఆర్జెడీతో కలిసి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే మంగళవారం 31 మంది కొత్త మంత్రులతో కేబినెట్‌ను విస్తరించారు. ఆగస్టు 10న నితీష్‌కుమార్ ముఖ్యమంత్రిగా, తేజస్వీయాదవ్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. 2020 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా 32 నుండి 33 సభ్యుల నామినేషన్ సమయంలో సమర్పించిన అఫిడవిట్‌లు పరిశీలించిన ఎడిఆర్ ముఖ్యమంత్రితో పాటు మిగిలిన వారంతా క్రిమినల్ కేసుల్లో ఉన్నవారేనని తేల్చింది. కేబినెట్‌లో చేరిన జెడియుకు చెందిన అశోక్ చౌదరి అనే శాసనసభ్యుడు తన ఆర్థిక వ్యవహారాలు, నేరారోపణలు, ఇతర వివరాలను తన అఫిడవిట్‌లో చేర్చలేదని ఎడిఆర్ నివేదికలో చెప్పింది. 23 మంది మంత్రులపై నేరారోపణల కేసులు ఉన్నాయని, వారిలో 17 మంది మంత్రులపై సీరియస్ క్రిమినల్ కేసులు నమోదయి ఉన్నాయని ఎడిఆర్ వెల్లడించింది. 32 మందిలో 27 మంది కరోడ్‌పతులని, దాదాపు 32 మంత్రులు రూ.5.82 కోట్ల ఆస్తులు కలిగి ఉన్నారని ఆ సంస్థ తన పరిశీలనలో స్పష్టం చేసింది. మంత్రులందరిలోకి మధుబని నియోజకవర్గం ఎమ్మెల్యే రూ.24.45 కోట్ల ఆస్తులు కలిగి ఉన్నారని, అందరిలోకి తక్కువ అనగా రూ.17.66 లక్షల ఆస్తులు చెనారి నియోజకవర్గం ఎమ్మెల్యే మురారి ప్రసాద్ గౌతమ్‌కు ఉన్నాయని తెలిపింది. మంత్రుల్లో 23 మంది మాత్రమే తమ ఆస్తుల వివరాలను వెల్లడించారన్నారు. వీరిలో దర్భాంగ రూరల్ నియోజకవర్గం శాసనసభ్యుడు లలిత్ కుమార్ యాదవ్ రూ.2.35 కోట్ల ఆస్తులు ఉన్నట్లు వెల్లడించారన్నారు. అంతేగాక ఎనిమిది మంది మంత్రులు 8వ తరగతి నుండి 12 వ తరగతి వరకు చదివినట్లు తమ విద్యార్హతలను వెల్లడించారన్నారు. మరో 24 మంది గ్రాడ్యుయేట్లు, ఆపై చదివినవారేనన్నారు. 17 మంది మంత్రులు 30 నుండి 50 యేళ్ల వయసు ఉన్నవారని, మరో 15 మంది 51 నుండి 75 యేళ్ల వయసు ఉన్నవారన్నారు. ఈ కౌన్సిల్‌లో ముగ్గురు మహిళా మంత్రులున్నారు. 11 మంది నితీష్‌కుమార్ పార్టీ జెడియుకు చెందినవారని, 16 మంది ఆర్జేడి, ఇద్దరు కాంగ్రెస్ నుండి వచ్చినవారు. హెచ్ఎఎంకు చెందిన జితిన్ రామ్ మాంఝి గతంలో ముఖ్యమంత్రిగా చేశారు. ఇంకా స్వతంత్ర్య అభ్యర్థులు కూడా ఉన్నారు.

# అండర్17 మహిళా కప్ నిర్వహణకు చర్యలు తీసుకోండి

## ఫిఫా సస్పెన్షన్‌పై సంప్రదింపులతో పరిష్కరించండి

## కేంద్రానికి సుప్రీం బెంచ్ సూచనలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** ప్రపంచ ఫుట్‌బాల్ సమాఖ్య (ఫిఫా) అఖలభారత ఫుట్‌బాల్ సమాఖ్యను సస్పెండ్‌చేసినసంఘటనపై సుప్రీంకోర్టుకు దాఖలయిన పిటిషన్‌పై కేంద్రానికి సూచనలు జారీచేసింది. కేంద్రం అక్టోబరులో అండర్17 మహిళా కప్‌ను నిర్వహించేందుకు సానుకూల కార్యాచరణచేపట్టాలని, ప్రపంచ సంస్థతో సంప్రదింపులు జరిపి సర్దుబాట్లుచేయాలని సూచించింది. ఈ ఏడాదిప్రపంచకప్ నిర్వహించడంపై ఫిఫా ఒకవిధమైన అనిశ్చితిని కల్పించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టులో అత్యవసర విచారణకు స్వీకరించిన ఈకేసులో సొలిసిటర్ జనరల్ తుషార్‌మెహతా మాట్లాడుతూ ఈ కేసును ఈనెల 22వ తేదీవరకూ వాయిదా వేయాలని కోరడంతో కోర్టు అంగీకరించింది. ఈకేసులో ఫిఫా సస్పెన్షన్ రద్దుకు సంప్రదింపులు జరుపుతున్నట్లు సొలిసిటర్ జనరల్ సుప్రీంబెంచ్‌కు తెలిపారు. దీనితో జస్టిస్ డివై చంద్రచూడ్ వాయిదాకు అంగీకరించారు. ప్రభుత్వం ఇప్పటికే ఫిఫా అధికారులతో సమస్య పరిష్కారంకోసం రెండుపర్యాయాలు కలిసిందని, చురుకుగా చర్చలుజరుగుతున్నాయని, అందువల్ల 22వ తేదీవరకూ వాయిదా వేయాలనికోరారు. కమిటీ ఆఫ్‌అడ్మినిస్ట్రేటర్లు కూడా ఫిఫాతో చర్చల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. భారత ప్రభుత్వం ఫిఫా ప్రపంచకప్‌నిర్వహణకు సానుకూలంగా ఉందని, పిటిషనర్ రాహుల్‌మెహ్రా వెనుక కొందరు కుట్ర ఉన్నట్లు ఆరోపించారు.



అజిత్‌దోవల్‌ఇంటివద్ద

# భద్రతా లోపంపై ఐదుగురిపై వేటు

## ముగ్గురు కమాండోల డిస్మిస్


## మరో ఇద్దరు ఉన్నతాధికారుల బదలీ

న్యూఢిల్లీ, ఆగస్టు 17: జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోవల్ నివాసం వద్ద సెక్యూరిటీ సిబ్బంది విధుల్లో ఉల్లంఘన, నిర్లక్ష్యంచూపించడంతో ముగ్గురు సిఐఎస్ఎఫ్ కమాండోలను సర్వీసునుంచి డిస్మిస్‌చేయడంతోపాటు మరో ఇద్దరు ఉన్నతాధికారులను బదలీచేసారు.

డిఐజి స్థాయి అధికారి వివిఐపి సెక్యూరిటీ యూనిట్‌ను పర్యవేక్షిస్తున్నారు. ఆయన తర్వాత ర్యాంకులో ఉన్న సీనియర్ కమాండెంట్ ర్యాంకు అధికారిని కూడా బదిలీచేయాలని సిఐఎస్ఎఫ్ ఆదేశాలు జారీచేసింది.

# ప్రతిపక్షంలో చీలికపై హైకోర్టు సంచలన తీర్పు!

**చెన్నై, ఆగస్టు 17:** తమిళనాడు రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ప్రధాన ప్రతిపక్షం ఎఐఎడిఎంకె చీలికపై మద్రాస్ హైకోర్టు కీలక తీర్పును వెలువడించింది. పార్టీలో ద్వినాయకత్వాన్ని కొనసాగించడంపై ఇదివరకు ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశాన్ని రద్దు చేసింది. దీన్ని గుర్తించట్లేదని పేర్కొంది. కొత్తగా మళ్లీ జనరల్ కౌన్సిల్ భేటీని నిర్వహించాలని మద్రాస్ హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. ఈ పరిణామాలు మాజీ ఉప ముఖ్యమంత్రి ఓ పన్నీర్ సెల్వం, ఆయన వర్గానికి ఊరట ఇచ్చినట్లయింది. ద్వినాయకత్వానికి తెరదించి, పార్టీ ప్రధాన కార్యదర్శి పోస్టును భర్తీ చేసేలా తీర్మానం చేయడానికి కిందటి నెలలో ఎఐఎడిఎంకె ప్రధాన కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటైన విషయం విదితమే. ఈ విషయం మీద మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి, పన్నీర్ సెల్వం మధ్య విభేదాలు తలెత్తాయి. అవి కాస్తా చిలికి చిలికి గాలివానగా మారాయి. కొట్టుకునే స్థాయికి వెళ్లాయి. పన్నీర్ సెల్వం, ఆయన వర్గానికి పార్టీలో చోటు దక్కలేదు. ఒకరకంగా ఆయనను బహిష్కరించింది పళనిస్వామి వర్గం. పళనిస్వామి, పన్నీర్ సెల్వంతో కూడిన ద్వినాయకత్వాన్ని స్వస్తి పలికి, ప్రధాన కార్యదర్శి పోస్టును భర్తీ చేసేలా బైలాస్‌లో మార్పులు చేయాలంటూ జనరల్ కౌన్సిల్ సమావేశంలో తీర్మానించాలని పార్టీ నిర్వయించగా, అది బెడిసికొట్టింది. పన్నీర్ సెల్వం వర్గం ఈ మార్పులు చేయడాన్ని వ్యతిరేకించింది. ద్వినాయకత్వాన్ని రద్దు చేయడంతో పాటు ఎఐఎడిఎంకె ప్రధాన కార్యదర్శిగా పళనిస్వామి అపాయింట్ అయ్యారు. దీనికి సంబంధించిన తీర్మానాలన్నింటినీ ఆమోదించింది అప్పటి సర్వసభ్య సమావేశం. ఆ తీర్మానాలను సవాల్ చేస్తూ పన్నీర్ సెల్వం మద్రాస్ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. దీనిపై తాజాగా తన తీర్పును వెలువడించింది హైకోర్టు. స్టేటస్ కో ఇచ్చింది. జూన్ 23కు ముందు నాటి పరిస్థితులను పార్టీలో కొనసాగించాలని ఆదేశించింది. అలాగే పన్నీర్ సెల్వం, ఆయన వర్గానికి అవకాశం ఇవ్వకుండా నిర్వహించిన జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని గుర్తించట్లేదని స్పష్టం చేసింది. తీర్మానాలను ఆమోదించుకోవడానికి కొత్తగా కౌన్సిల్ భేటీని జరపాలని ఆదేశించింది.



# రెండు వేర్వేరు ఇళ్లల్లో ఆరు మృతదేహాలు

## సత్వర దర్యాప్తుకు జమ్ముకాశ్మీర్‌లో సిట్ ఏర్పాటు

**శ్రీనగర్,ఆగస్టు 17:** జమ్ముకాశ్మీర్‌లోని సిద్రా ప్రాంతంలోని రెండు ఇళ్లల్లో ఆరుగురు మృతదేహాలను పోలీసులు గుర్తించారు. ఇందుకోసం సత్వర దర్యాప్తునిర్వహించి విచారణచేపట్టేందుకు జమ్ముకాశ్మీర్‌ప్రభుత్వం సిట్ నియమించింది. ఈ ఆరుగురుమృతి మిస్టరీగా మారడంతో అధికారులుసైతం పూర్తి బందోబస్తు ఏర్పాట్లుచేసారు. మృతుల్లో ఐదుగురు దోడాలోని చెనాబ్ లోయలోని మర్మత్‌గ్రామానికి చెందినవారుకగా మరొకరు శ్రీనగర్‌లోని బర్జుల్లా ప్రాంతానికి చెందినవారు. వీరి మృతికి గల కారణాలు మాత్రం తెలియరాలేదు. శ్రీనగర్‌కు చెందిన ఒక వ్యక్తి బంధువుద్వారా ఈ మృతదేహాలను గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. బాధితుడు ఎలాంటి కాల్స్‌ను స్వీకరించడంలేదని, గడచిన 24 గంటలుగా తమకు ఎలాంటి సమాచారం లేదని ఫిర్యాదులుచేసారు. లోపలినుంచే రెండు ఇళ్లకు గడయిలు వేసి ఉన్నాయి. రెండు ఇళ్లల్లోను దుర్గంధం వ్యాపించింది. ఎఫ్ఎస్ఎల్ నిపుణులు, ఫోటోగ్రాఫర్లను నియమించి ఈ సంఘటన మొత్తం దర్యాప్తుచేస్తున్నారు. హబీబుల్లా కుమారుడు నూరుల్ హబీబ్, సాకినా బేగం, గులామ్ హుస్సేన్‌కు సంబంధించి వితంతువుగా ఉంది. ఫరూక్ అహ్మద్ మాగ్రే కుమారుడు సాజద్ అహ్మద్, గులామ్ హసన్‌కుమార్తె నసీమా అక్తర్‌ల మృతదేహాలను ఒక ఇంటిలో గుర్తించినట్లు తెలిపారు. ఈ ఇంటికి సమీపంలోనే ఉన్న మరొక ఇంటిలో మరో రెండు మృతదేహాలు గుర్తించారు. వారిని రూబినా బానో, ఆమె సోదరుడు జఫార్ సలీమ్‌గా పోలీసులు నిర్ధారించారు. ఇందుకు సంబంధించి ఎస్‌పి ఆధ్వర్యంలో ఒక సిట్‌ను నియమించినట్లు ఉన్నతాధికారులు తెలిపారు.

# ఒటిటి తరహా సేవలతో యూట్యూబ్ ఆన్‌లైన్ స్టోర్!

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** వీడియో ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ త్వరలో కొత్త సర్వీస్‌లను యూజర్లకు పరిచయం చేయనుంది. ఒటిటి తరహాలో వీడియో స్ట్రీమింగ్ సేవల కోసం యూట్యూబ్ ఆన్‌లైన్ స్టోర్‌ను ప్రారంభించనున్నట్లు సమాచారం. రోకు, యాపిల్ వంటి సంస్థలు ఇందులో భాగస్వామ్యం కానున్నాయి. యూట్యూబ్ సబ్‌స్క్రిప్షన్ సేవల్లో భాగంగా కొత్త సర్వీస్‌లను ప్రారంభించనుంది. గత యేడాదిన్నర కాలంగా వీడియో స్ట్రీమింగ్ సేవలకు సంబంధించి వనులు జరుగుతున్నాయని, త్వరలోనే ఈ సేవలను యూజర్లకు పరిచయం చేస్తారని టెక్ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఎక్కువ మంది యూజర్లు కేబుల్, శాటిలైట్ టివి సర్వీసులకు బదులుగా సబ్‌స్క్రిప్షన్ ఆధారిత ఒటిటి, స్ట్రీమింగ్ సేవలపైపు మొగ్గుచూపుతున్నారు.

# ఒక్కరోజులోనే 5.25 లక్షల మందికి మహమ్మారి వైరస్

## ప్రపంచంలో 59.73 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 64.60 లక్షల మందికి చేరిన మృతులు

**జెనీవా, ఆగస్టు 17:** ప్రపంచదేశాల్లో కరోనా ఉధృతి కొనసాగుతోంది. ఒక్కరోజులోనే 5.25 లక్షలమందికికరోనాసోకింది. ప్రతి పదిలక్షల జనాభాలో 76,631 మందికి వైరస్ సోకుతుంటే 829 మంది చనిపోతున్నారు. ప్రపంచంలో బుధవారం నాటికి 59.73 కోట్లమందికి కరోనాసోకి వారిలో 64.60 లక్షలమంది చనిపోయారు. మరో 44,415 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 57.14 కోట్లమందివరకూ ఉంటే మరో 1.94 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 21.91 కోట్లమందికి కరోనాసోకి వారిలో 18.91 లక్షలమంది చనిపోయారు. మరో 9459 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 54.51 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.26 కోట్లకుపైగా కరోనాకేసులునమోదుకాగా 15.14 లక్షలమంది చనిపోయారు. మరో 9853 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.59 కోట్లకుపైగా నమోదుకాగా మరో 52.34 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 17.80 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 14.57 లక్షలమంది చనిపోయారు. మరో 13,384 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 16.94 కోట్లకుపైగా నమోదుకాగా మరో 71.09 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అఊవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.31 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.21 లక్షలమంది చనిపోయారు. మరో 10,581 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.08 కోట్లకుపైగా నమోదుకాగా మరో 9.20 లక్షలమంది పరిస్థితి ఆందోళనగా ఉంది.



# రాష్ట్రమంతా ఎన్‌టిఆర్ వైద్యసేవలు విస్తరిస్తాం

## హిందూపురంలో వైద్యసేవలు ప్రారంభించిన ఎమ్మెల్యే బాలకృష్ణ

**హిందూపురం టౌన్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** ఎన్‌టిఆర్ ఆరోగ్యరథం, ఎన్‌టిఆర్ సంజీవని ఉచిత వైద్యసేవలను హిందూపురం, మంగళగిరి నియోజకవర్గాల్లోనే కాకుండా దశల వారిగా రాష్ట్రమంతా విస్తరిస్తామని స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. అనంతపురం జిల్లా హిందూపురంలో రెండు రోజుల పర్యటన నిమిత్తం బాలయ్య సతీసమేతంగా బుధవారం ఇక్కడికి విచ్చేశారు. కోట్లాది రూపాయల వ్యయంతో ఎమ్మెల్యే బాలకృష్ణ, ఎన్‌టిఆర్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త సహకారంతో గ్రామాల్లో మొబైల్ ఆరోగ్య సేవలను లాంచనంగా ప్రారంభించారు. టిడిపి నాయకులు, బాలయ్య అభిమానులు పెద్దఎత్తున తరలిరాగా మండలంలోని చలివెందుల గ్రామంలో ప్రారంభించిన అనంతరం వేదికపై బాలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి వ్యక్తికి ఉచిత వైద్యం అందించాలన్నదే తమ లక్ష్యమన్నారు. అన్ని రకాల జబ్బులకు కూడా మొబైల్ వాహనంలో వైద్యులు చికిత్స అందిస్తారని వెల్లడించారు. ఎంతో విలువైన ఈ సేవలతో కూడిన వాహనాన్ని ఎవరైనా డ్యామేజ్ చేయాలని చూస్తే పరిణామాలు తీవ్రంగా వుంటాయని పరోక్షంగా ప్రత్యక్ష పార్టీ శ్రేణులను ఉద్దేశించి హెచ్చరించారు. కాగా ఈ కార్యక్రమానికి ముందు డిసిఎ ఫంక్షన్‌హాల్‌లో మడకశిర మాజీ ఎమ్మెల్యే ఈరన్న కుమారుడు వివాహ వేడుకకు సతీసమేతంగా బాలయ్య హాజరయ్యారు. అలాగే రాచపల్లి గ్రామంలో శ్రీఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కన్వీనర్ అశ్వర్థరెడ్డి స్వగ్రామం వెళ్లి ఇటీవలే గృహప్రవేశం జరిగిన నేపథ్యంలో కుటుంబసభ్యులను కలిసి అభినందనలు తెలిపారు. సాయంత్రం మండల కేంద్రమైన లేపాక్షిలో జరిగిన బాదుడే బాదుడు కార్యక్రమానికి హాజరయ్యారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడు తోందని విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిరిగల భారతదేశాన్ని తాకట్టు పెడుతున్న నరేంద్రమోడికి సహకరిస్తున్న జగన్‌ను గద్దె దించాలి

## - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జు ఓబులేసు డిమాండ్

**రాయచోటి, ఆగస్టు 17ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహాసభల సందర్భంగా రెండవ రోజు బుధవారం ప్రతినిధుల సభల ఈ సందర్భంగా మొదట భాతర కమ్యూనిస్టు పార్టీ జెండా ఆవిష్కరణ చేసి అమరుల అయినటువంటి కామ్రేడ్‌లకు నివాళుల ర్పించారు. అనంతరం ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, భారత కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ గుజ్జుల ఓబేలేసు నారాయణలు మాట్లాడుతూ సిరిగల్లా భారతదేశంని నరేంద్రమోడి తాకట్టు పెడుతున్నాడని దానికి సహకరిస్తున్న జగన్‌రెడ్డిలను గద్దె దించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ఇటువంటి ప్రజా వ్యతిరేక విధానాల పట్ల సమస్యలపైన పోరాటాలకు భారత కమ్యూనిస్టు పార్టీ శ్రీకారం చుట్టాలని పిలిచారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదలపైన ధరలపైన, ధరలు పెంచి పేదల నోట్లో మట్టి కొడుతున్నారి ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో నరేంద్రమోడి ఒంటెద్దు పోకడతో రకరకాల నల్ల చట్టాలను తీసుకుకొచ్చి రాష్ట్రంలో అనేక రకాల ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేసి తద్వారా దేశంలో ఉండేటువంటి అనిల్ అంబానీ, ముఖేష్ ఆదానీలకు ఈ దేశాన్ని అప్పనంగా అప్ప చూపుతున్నారని, సిరిగల్లా భారతదేశంని తాకట్టు పెడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. రాష్ట్రంలోని అనేక రకాల ప్రజా సమస్యలను విస్మరించి రాష్ట్రానికి రావాల్సినటువంటి వాటాను కూడా అడక్కుండా తమ స్వార్థపూరిత ప్రయోజనాల కోసం రాజకీయాల కోసం రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం దగ్గర తాకట్టు పెడుతున్నారని రాబోయే రోజుల్లో ప్రజా పోరాటాల లక్ష్యంగా ప్రభుత్వంపైన కర్షక, కార్మిక విద్యార్థి యువజన రైతాంగ పోరాటాలు చేసి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడైనా గాని ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలు చేస్తే పోలీసులు నిర్బంధం ఇస్తున్నారని ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న జగన్‌మోహన్‌రెడ్డికి గుర్తుకొచ్చిన ప్రజాస్వామ్యం ఈనాడు అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం కనబడలేదా అని అన్నారు. కర్షక కార్మిక లోకానికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని శ్రమదోపిడి నుండి పెత్తందారీ వ్యవస్థ నుండి రక్షించుకోవాలంటే ప్రపంచ కార్మికులారా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ పేదలకు అండగా అనునిత్యం ఎర్రజెండా భారత కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని ప్రజలు ఎదుర్కొంటున్న ఇటువంటి సమస్యల పట్ల అనునిత్యం ప్రజలకు తోడ్పాటు కమ్యూనిస్టు పార్టీ నిలుస్తుందని తెలిపారు. పాలకులు వ్యాపారులు అయితే ప్రజలు భిక్షగాళ్ల అవుతారంటూ ఇటీవలకాలంలో అటు పార్లమెంట్‌లో శాసనసభలో ఎన్నిక కాబడ్డ ప్రజాప్రతినిధులు తమ స్వార్థం కోసమే సమయం కేటాయించి ఒకరిపైన ఒకరు బురద చల్లుకుంటూ ప్రజా సమస్యలను విస్మరిస్తున్న రానీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా 45 కౌన్సిల్ మెంబర్‌లను 15 కార్యవర్గ సభ్యులను నూతనంగా ఏకగ్రీవంగా ఎను న్నకున్నట్లు గుజ్జుల ఓబులేసు తెలిపారు.




ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శిగా మహేష్‌ను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్. నరసింహులు, నియోజకవర్గ కార్యదర్శులు శ్రీనివాసులు, కృష్ణప్ప, జ్యోతి, చిన్నయ్య, మనోహర్‌రెడ్డి, సాంబ, వెంకటేష్, మురళీ, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు విశ్వనాధ నాయక్, అఃల భారత విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి, కోటేశ్వరరావు, జక్కుల వెంకటేష్, రంగారెడ్డి, సుధీర్, భాస్కర్, లవకుమార్, సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

### తెలుగు రాష్ట్రాల్లోని రిజర్వాయర్లలో నీటి మట్టం వివరాలు

| రిజర్వాయర్ పేరు | నిల్వసామర్థ్యం (టిఎంసి) | ప్రస్తుత నిల్వ (టిఎంసి) | ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు) | అవుట్‌ఫ్లో (క్యూసెక్కులు) |
|---|---|---|---|---|
| **కృష్ణా పరీవాహకం** | | | | |
| ఆలమట్టి | 129.72 | 115.91 | 2,15,278 | 1,32,000 |
| నారాయణపూర్ | 37.64 | 35.32 | 1,25,000 | 1,28,612 |
| ఉజ్జయిని | 117.24 | 117.24 | 49,908 | 62,201 |
| జూరాల | 9.66 | 8.38 | 2,47,000 | 2,46,714 |
| తుంగభద్ర | 100.86 | 105.79 | 51,292 | 51,639 |
| శ్రీశైలం | 215.81 | 210.03 | 3,75,689 | 3,56,218 |
| నాగార్జునసాగర్ | 312.05 | 298.59 | 2,70,596 | 3,50,735 |
| మూసీ | 4.46 | 2.95 | 1,001 | 1,304 |
| పులిచింతల | 45.77 | 39.27 | 3,42,942 | 2,91,804 |
| **గోదావరి పరీవాహకం** | | | | |
| జైక్వాడి | 102.73 | 99.31 | 58,372 | 66,624 |
| సింగూరు | 29.91 | 28.84 | 5,862 | 3,315 |
| నిజాంసాగర్ | 17.80 | 16.36 | 1,120 | 1,120 |
| శ్రీరామసాగర్ | 90.31 | 83.25 | 45,830 | 19,604 |
| మధ్యమానేరు | 27.50 | 20.39 | 1,368 | 153 |
| దిగువ మానేరు | 24.07 | 20.23 | 5,980 | 3,789 |
| కడెం | 7.60 | 5.82 | 3,064 | 0 |
| శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 15.66 | 57,187 | 71,215 |

# బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడిగా డా.లక్ష్మణ్ ఎంపిక పట్ల హర్షం

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త :** రాజ్యసభ సభ్యుడు డా.కె.లక్ష్మణ్‌ను బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యునిగా నియమించడం పట్ల ఓబీసీ మోర్చా నేష నల్ సోషల్ మీడియా ఇంచార్జ్ పెరిక సురేశ్ హర్షం వెలిబుచ్చారు. బుధవారం డా.లక్ష్మణ్‌ను కలసి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ పార్టీకి సేవ చేసిన వారికి గుర్తింపు ఇవ్వడం ఒక్క బీజేపీలోనే సాధ్యమైందన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహా 11 మంది కీలక నేతలు ఉండే బీజేపీ పార్లమెంటరీ బోర్డులో డా.లక్ష్మణ్‌కు చోటు కల్పించడం రాష్ట్రానికి పార్టీ అధిష్టానం ఇచ్చిన ప్రాధాన్యతను తెలుపుతోందన్నారు. ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షునిగా లక్ష్మణ్ చేసిన సేవలను గుర్తించి రాజ్యసభ సభ్యునిగా అవకాశం కల్పించారన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి చూసి చంద్రబాబు ఓర్వలేకపోతున్నారు

## మంత్రి గుడివాడ అమర్‌నాథ్

**విజయవాడ,ఆగస్టు 17,ప్రభాతవార్తప్రతినిధి:** పారిశ్రామికంగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుంటే ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు ఓర్వలేనితనంతో వ్యవహరిస్తున్నారని ఏపీ పరిశ్రమలశాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వ్యాఖ్యానించారు. అందుకే అభివృద్ధిని అడ్డుకునేందుకు ఇష్టానుసారంగా విమర్శలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపైనా, సీఎం జగన్‌పై విషం చీముతున్నారని ఆరోపించారు. బుధవారం ఉదయం తాడేపల్లిలోని వైకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునేందుకు చంద్రబాబు పలు ప్రయత్నాలు చేస్తూ బొక్కబోర్లా పడుతున్నారన్నారు. గతంలో ఆయనకు ప్రజలు అవకాశం ఇచ్చినా, రాష్ట్రంలో అభివృద్ధిని కుంటుపర్చారన్నారు. ఇప్పుడు అందుకు భిన్నంగా అన్ని దిశల్లో ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. తమ ప్రభుత్వం ప్రజాసంక్షేమం ,అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. గత ప్రభుత్వం హయంలో ఇచ్చిన మాటలకు, చేసిన ఎంవోయులకు పొంతనే లేదని విమర్శించారు. టీడీపీ ఒక డ్రామా కంపెనీ అన్నారు. నేపాల్ గుర్ఖాలకు సూటు, బూటు తగిలించి ఎంవోయులు చేసిన ఘనత చంద్ర బాబు దన్నారు. ఆయన ప్రభుత్వ హయంలో అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడ్డారన్నారు. ప్రతిదీ తామే చేసామని అధికారంలో లేకపోయిన ప్రగాల్బాలకు పోవడం చంద్రబాబు, నారా లోకేష్‌కు అలవాటుగా మారిందన్నారు. వారు అబద్దాలు మాను కోవాలన్నారు. వారి దుశ్చర్యలను, అసత్యాలను ప్రజలు గమనిస్తున్నారని గుర్తించా లన్నారు. రాష్ట్రంలో 972 కోస్తా తీరం ఉంటే పారిశ్రామీకరణ అభివృద్ధి దిశగా ఎందుకు చంద్రబాబు వినియోగించు కోలేదన్నారు. మోదీ దగ్గర వేషాలు వేసే తత్వం పవన్ కల్యాణ్‌దన్నారు. పవన్ కల్యాణ్‌కు దమ్ముంటే 175 స్థానాలకు తమ అభ్యర్దులను పోటీ పెట్టాలని సవాల్ చేసారు. రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. పెద్ద, పెద్ద కంపెనీలు రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టేందుకు ముందుకు వస్తున్నారన్నారు.



# గుండె నిండా దేశ భక్తిని నింపే సినిమా భారతీయన్

## - నిర్మాత శంకర్, ఎస్కేయూ మాజీ రిజిస్ట్రార్ ఆచార్య కె.సుధాకర్‌బాబు

**అనంతపురం, ఆగస్టు 17 ప్రభాతవార్త బ్యూరో:** ప్రతిభారతీయ గుండెల్లో దేశ భక్తిని నింపే భారతీయన్స్ చిత్రాన్ని ప్రతి ఒక్కరూ విశేషంగా ఆదరించాలని, ఇలాంటి జాతీయ భావాలతో కూడిన ఈ గొప్ప చిత్రాన్ని నిర్మించడం తన అదృష్టమని నిర్మాత డాక్టర్ అడుసుమిల్లి శంకర్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం అనంతపురం నగరంలోని హోటల్ సప్తగిరి బల్లాలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నిర్మాత శంకర్ ఎస్కేయూ మాజీ రిజిస్ట్రార్ ఆచార్య కె.సుధాకర్‌బాబుతో కలిసి భారతీయన్స్ సినిమా టీజర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. భారతీయుల్లో మరింత జాతీయవాద స్పూర్తిని రగిలించేలా అన్ని భారతీయ భాషల్లో ఈ చిత్రాన్ని త్వరలో విడుదల చేయబోతున్నామన్నారు. ప్రముఖ సినీ రచయిత దీన్‌రాజ్ ఈ సినిమాకు దర్శకత్వం వహించారని, అద్భుతమైన దేశభక్తి పూరిత సన్నివేశాలతో ఆయన ఈ చిత్రాన్ని తెలరకెక్కించామన్నారు. స్థానిక ఔత్సాహిక నటి నటులతోనే వినూత్నంగా రూపించామన్నారు. కొత్తవారైన ప్రతి ఒక్కరూ అద్భుతంగా నటించారని భారతీయన్స్ టీమ్‌ను డాక్టర్ శంకర్ అభినందించారు. తెలుగు చిత్ర పరిశ్రమకు గొప్ప గౌరవాన్ని తెచ్చేలా ఈ సినిమా నిలుస్తుందని ఆయన తెలిపారు. తెలుగు చిత్ర పరిశ్రమకు గొప్ప గౌరవాన్ని తెచ్చేలా ఈ సినిమా నిలుస్తుందని ఆయన తెలిపారు. అన్ని భాషల్లోనూ సినిమా విజయవంతం కావాలని ప్రముఖ కళాకారుడు, సంస్కార భారతి గౌరవాధ్యక్షుడు ప్రొ.సుధాకర్‌బాబు ఆకాంక్షించారు. చిత్ర నిర్మాత డాక్టర్ శంకర్, దర్శకుడు ధీన్‌రాజ్ ఇద్దరూ అనంతపురం జిల్లాకు చెందిన ఆణిముత్యాలని ప్రశంసించారు. డా.శంకర్



- నిర్మాత శంకర్, ఎస్కేయూ మాజీ రిజిస్ట్రార్ ఆచార్య కె.సుధాకర్‌బాబు

యుఎస్‌ఏలో వైద్య రంగంలోనూ విశేషమైన సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరూ సినిమాను ఆదరించాలని వారు కోరారు.

# మలేషియా దేశ టూరిజం ఆర్ట్స్ అండ్ కల్చరల్ మంత్రిని కలిసిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు



మలేషియా దేశ టూరిజం ఆర్ట్స్ అండ్ కల్చరల్ మంత్రిని కలిసిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు

**విశాఖపట (అల్లిపురం), ఆగస్టు 17, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ రాష్ట్ర అధ్యక్షుడు పైడా కృష్ణప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ములగడ సుధీర్‌లు బుధవారం ఉదయం మలేషియా దేశ టూరిజం ఆర్ట్స్ అండ్ కల్చర్ మంత్రి సంతరకుమార్, వారి బృందాన్ని కలిశారు. అనంతరం వారు విశాఖపట్నంకు మలేషియా నుంచి విమానాలు నడపవలసినదిగా కోరడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ మలేషియాల మధ్య ఏవిధంగా టూరిజం పెంచాలి అన్న విషయంపైన కూడా మాట్లాడటం జరిగింది. అంతేకాకుండా ఎక్కువ మంది టూరిస్టులు మలేషియా వెళ్ళడానికి వీలుగా వీసా ఆన్ ఎరైవల్‌ను ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. అనంతరం మలేషియా దేశ టూరిజం ఆర్ట్స్ అండ్ కల్చర్ మంత్రి సంతరకుమార్ మాట్లాడుతూ ఈ విషయంపై సానుకూలంగా స్పందించి పాజిటివ్ డెసిషన్ తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. అతి త్వరలోనే విశాఖపట్నం తప్పక వస్తామని చెప్పారు.

# ఎంప్లాయీస్ యూనియన్ల మద్దతు కోరిన వెన్నపూస రవీంద్రరెడ్డి

**అనంతపురం, ఆగస్టు 17 ప్రభాతవార్త బ్యూరో** విజయవాడలోని ఎపి ఎన్జీఓ రాష్ట్ర కార్యాలయంలో ఏపి ఎన్జీఓ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవి.శివారెడ్డిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఎపిజిఇఎ) రాష్ట్ర అధ్యక్షులు కె.సూర్యనారాయణ, రాష్ట్రప్రదాన కార్యదర్శి ఆస్కార్‌ని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వైసీపీ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి మద్దతుని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో రాష్ట్ర ఎన్జీఓ సంఘ అధ్యక్షుడిగా పనిచేసిన వెన్నపూస గోపాల్‌రెడ్డి మేము కలసి ఉద్యోగుపాధ్యాయ పెన్షనర్ల కోసం ఎన్నో ఉద్యమాలుచేశామని, వారి తనయుడు అయిన వెన్నపూస రవీంద్రారెడ్డికి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకలు, ఉద్యోగ సంఘం మాజీ నాయకులు ప్రస్తుత రజక కార్పోరేషన్ చైర్మన్ మీసాల రంగన్న తదితరులు పాల్గొన్నారు.

# పేద, మధ్యతరగతి ప్రజలకు బాబు చేసిందేమీ లేదు

## వైఎస్సార్‌సి జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త** ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు అమలుచేసిన సంస్కరణలతో రైతులు, నిరుపేదల జీవితాలు అతలాకుతలమయ్యాయని, అది ఇంకా తెలుగు జనం మర్చిపోలేదని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. చంద్రబాబు ఇప్పటికైనా మారాలని, సొంతడబ్బా కొట్టుకోవడం మానుకోవాలని హితవు పలికారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటనను సోషల్ మీడియాలో విడుదల చేశారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ రోజున కూడా తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు ధోరణి మారలేదని అన్నారు. పీవీ నరసింహారావు, అటల్ బిహారీ వాజపేయి గార్ల హయాంలో ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల అమలులో తనది కీలకపాత్ర అని చంద్రబాబు చెప్పుకోవడాన్ని ఆయనచ తప్పుబట్టారు. టెలికం రంగంలో సంస్కరణలు, పౌర విమానయాన రంగంలో ఓపెన్ స్కై పాలసీ, దేశవ్యాప్తంగా గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాల ఏర్పాటులో తెలుగుదేశం ముఖ్యపాత్ర పోషించిందంటూ ఆగస్టు 15న బాబు ఉపన్యాసం దంచిపొట్టారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన టెలికం పాలసీలో చంద్రబాబు పాత్ర లేనే లేదని, విమానయాన రంగంలోనూ ఆయన కృషి అంతంత మాత్రమేనని చెప్పుకొచ్చారు. చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా ఉండగా కేంద్రంలో జరిగిన అన్ని విధాన నిర్ణయాలకు, రాజకీయ పరిణామాలకూ తానే కారకుడననే ధోరణికి ఆయన ఇకనైనా స్వస్థి పలికితే మొదట టీడీపీ కార్యకర్తలు సంతోషిస్తారని చెప్పారు. ప్రపంచ బ్యాంకు చెప్పినట్టు వింటూ ప్రజలపై భారం మోపారని మండిపడ్డారు.

ముందూ వెనుకా ఆలోచించని చంద్రబాబు క్రియాశీలక పాత్ర రాష్ట్ర ప్రజలకు ఎప్పుడూ నష్టదాయకమేనని విభజిత ఏపీలో ఆయన ఐదేళ్ళ పాలన నిరూపించిందని తెలిపారు. ఇకనైనా చంద్రబాబు- అంతా నావల్లే- అనే ధోరణికి వీడ్కోలు చెప్పి వర్తమానంలో జీవిస్తే అందరికీ మంచిదని విజయసాయిరెడ్డి హితవు పలికారు. లోకేష్ వ్యాఖ్యాల్లో ఏమా త్రం సభ్యత లేదు మంగళగిరి పర్యటనలో 'టెన్త్ పాస్, డిగ్రీ ఫెయిల్ ఆయన తెలివితేటలు' అంటూ చంద్రబాబు 'సుపుత్రుడు' లోకేష్ చేసిన వ్యాఖ్యాలు చదువుకోలేకపోయిన యువకులను అవమానించే విధంగా వున్నాయని విజయసాయిరెడ్డి వివరించారు. ఎడాపెడా ఇలాంటి వ్యాఖ్యాలు చేయడం ఏమాత్రం సభ్యతగా లేదని మండిపడ్డారు.

అమెరికాలోని ప్రఖ్యాత యూనివర్సిటీలో డిగ్రీ చదవడానికి తనకు బిలియనీర్లు సాయపడినట్టుగా పేదలకు సంపన్నులు తోడ్పాటు అందించరనే విషయం లోకేష్ గ్రహిస్తే మంచిదని హితవు పలికారు. ఏపీ శాసనమండలిలో నారా లోకేష్ అత్యంత సంపన్నుడు అనే వార్త చంద్రబాబును గర్వపడేలా చేసిందన్నారు. లోకేష్ జీవతం...' ఉంటే హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని సొంత నివాసంలో.. లేకుంటే మంగళగిరి నియోజకవర్గం పర్యటనలో' అన్నట్టు నడుస్తోందని విజయసాయిరెడ్డి ఎద్దేవా చేశారు.

# 2023 ఆగస్టు నెలకు అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో రీ సర్వే పనులు పూర్తి చేసేందుకు చర్యలు

## - త్వరలో అర్బన్ ఏరియాల్లో కూడా రీ సర్వేని మొదలు పెడతాం

## - పాత్రికేయుల సమావేశంలో రాష్ట్రస్థాయి స్టీరింగ్ కమిటీ చైర్మన్ అజేయకల్లం

**అనంతపురం, ఆగస్టు 17 ప్రభాతవార్త బ్యూరో :** వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష పథకం కింద అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో రీ సర్వే పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం రాష్ట్ర స్థాయి స్టీరింగ్ కమిటీ చైర్మన్ అజేయ కల్లం పేర్కొన్నారు. బుధవారం అనంతపురం నగరంఓలని కలెక్టరేట్‌లో ఉన్న రెవెన్యూ భవనంలో వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం రాష్ట్రస్థాయి స్టీరింగ్ కమిటీ చైర్మన్ అజేయకల్లం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సర్వే అండ్ సెటిల్‌మెంట్ అడిషనరల్ డైరెక్టర్ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, పుట్టపర్తి జిల్లా జాయింట్ కలెక్టర్ చేతన్, డిఆర్ఓ గాయత్రిదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి స్టీరింగ్ కమిటీ చైర్మన్ అజేయకల్లం మాట్లాడుతూ.. వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రీ సర్వేక ఆర్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో రీ సర్వే పురోగతి ఎలా ఉందో అనే విషయంపై, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై ఈ రోజు సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. రెండు జిల్లాల్లోనూ సర్వే చాలా జాగ్రత్తగా, పురోగతిలో చేయడం జరుగుతోందన్నారు. అయితే విస్తీర్ణంలో పెద్ద జిల్లాలు కావడంతో రీ సర్వే కోసం అవసరమైన డ్రోన్లు, రోవర్స్ అందించలేకపోయామని, దీంతో చేయగలిగిన సర్వే చేయలేకపోయారని, అయితే అందుబాటులో ఉన్న పరికరాలతో చేయగలిగినంత సర్వే చేయడం జరిగిందన్నారు. 2023 ఆగస్టు నెలకు రెండు జిల్లాల్లోనూ రీ సర్వే పనులు పూర్తి చేసందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే గ్రామకంఠం భూములను సంబంధించికూడా సర్వే జరుగుతోందని, ఆ సర్వేను కూడా 2023లోగా త్వరగా పూర్తి చేసి అందరికీ హక్కు పత్రాలు ఇచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ అర్బన్ ఏరియాలో రీ సర్వేని మొదలు పెడుతున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన డ్రోన్ల టెండర్ ఫైనలైజ్ చేయడం నాటికి రాష్ట్రంలో దాదాపు 2వేల గ్రామాల్లో హక్కు పత్రాలు ఇవ్వాలని, ప్రయత ్నం చేయడం జరుగుతోందని, అప్పట్లోగా కనీసం 1,500 గ్రామాల్లో హక్కు పత్రాలు కచ్చితంగా తయారు చేయడం జరుగుతుందన్నారు. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలకు సంబంధించి డ్రోన్ ఫ్లయింగ్ 160 గ్రామాల్లో పూర్తికాగా ఒక్కొక్క జిల్లాలో 80 గ్రామాల్లో పూర్తి కావడం జరిగిందన్నారు. వాటిల్లో ఓఆర్ఐ ఇమేజ్ (ఆర్థోరెట్టిఫైడ్ ఇమేజ్)80 గ్రామల్లో



జరిగిందని, త్వరలో అర్బన్ ఏరియాలో కూడా రీ సర్వేని మొదలు పెడతామన్నారు. మొత్తంగా అర్బన్ ఏరియా, గ్రామ కంఠం భూములు, వ్యవసాయ భములకు సంబంధించి రీ సర్వేని 2023 నాటికి న్ోయతగా పూర్తి చేయాలని, భూ రికార్డులకు సంబంధించిన సమస్యలనుపరిష్కరించి వాటిని అప్డేట్ చేసి కొత్త రికార్డులను తయారు చేయాలని ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. పద్ధతి ప్రకారం రీ సర్వేని చేయాలని ఇప్పటికే ట్రైనింగ్ పూర్తి చేసి అధికారులను గాడిలో పెట్టామన్నారు. రాష్ట్రంలో 17500 గ్రామలు ఉండగా, వచ్చే అక్టోబర్ 2వ తేది రావడం జరిగిందని, ఓఆర్ఐ ఇమేజ్ వచ్చిన తర్వాత రెవెన్యూ, సెటిల్‌మెంట్ ప్రక్రియ మొదలవుతుందన్నారు. ఆయా గ్రామాల్లో అక్టోబర్ 2వ తేది నాటికి ప్రక్రియ పూర్తి చేసి హక్కు పత్రాలు పంపిణీ చేస్తామన్నారు. మిగిలిన 80 గ్రామాల్లో ఓఆర్ఐ ఇమేజ్ రాకపోవడంతో వాటికి సంబంధించి డ్రోన్ ఏజెన్సీలను పిలిచి మాట్లాడి సమస్య ఎక్కడుందో తెలుసుకుని పరిష్కరించేందుకుచర్యలు తీసుకోవడం జరుగుతుందని, కొన్ని చోట్ల ఇమేజ్ రాకపోతే మళ్లీ డ్రోన్ల ఫ్లైయింగ్ చేయాల్సి వస్తుందన్నారు.

# సిఎం కెసిఆర్ ప్రధాని మాటలను వక్రీకరించారు

## ఎనిమిది సంవత్సరాలలో ప్రజలకు చేసింది ఏమిటి?: డి.కె.అరుణ

**హైదరాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్య మంత్రి కెసిఆర్ ప్రధానమంత్రి నరేంద్రమోడి మాటలను కూడా వక్రీకరించారని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ మండి పడ్డారు. ప్రజలకు కెసిఆర్ అన్ని అబద్దాలే చెప్తున్నారన్నారు. బుధవారం జుబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆమె మాట్లడారు. దేశంలో తెలంగాణ తప్ప మరే రాష్ట్రం బాగుపడలేదని తండ్రికొడుకులు గప్పాలు కొడుతున్నారన్నారు. ఎనిమిది సంవత్సరాలలో ప్రజలకు చేసింది ఏమిటని ప్రశ్నించారు. 1200 మంది అమరుల త్యాగాల మీద గద్దెనెక్కారన్నారు. మీరు చేసిన మోసాలకు ప్రజలు గద్దె దించాలని చూస్తున్నారన్నారు. ఆ భయంతో నోటికి వచ్చినట్లు వాగుతున్నారన్నారు. కుర్చీ కాపాడుకునే యావ తప్పితే ఈ అయ్యా కొడుకులకు వేరే ధ్యాస లేదన్నారు. ఇంతకు ముందు ప్రధాని మోడి మిత్రువు, ఇప్పుడు శత్రువు ఎలా అయ్యారన్నారు. తెలంగాణ శత్రువు మోడి అని కామెంట్స్ చేస్తావా? అన్నారు. మీరు చేసే దోపిడికి అడ్డు చెప్పకుంటే మిత్రుడు, లేదంటే శత్రువా అన్నారు. కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా కోయిల్ సాగర్ అన్ని మీరే పూర్తిచేశారా అన్నారు. పాలమూరు, రంగారెడ్డి ఎందుకు పూర్తిచేయలేదన్నారు. కాళేశ్వరం పూర్తిచేస్తే, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఎందుకు పూర్తిచేయట్లేవన్నారు. కెసిఆర్ ఒక జూటాకోర్ అన్నారు. కాళేశ్వరం నీళ్లను కోటి ఎకరాలకు నీళ్లు ఇచ్చావా అన్నారు. నీకుటుంబ బంగారు మయం అయిందని, ప్రజలకు అప్పులు మిగిలాయన్నారు. ఎవరికోసం అప్పులు చేశావ్ కెసిఆర్ అంటూ డికె అరుణ ప్రశ్నించారు. లక్షల కోట్లు కమీషన్లు మింగాడు కెసిఆర్ అన్నారు. అవన్నీ కెసిఆర్ కట్టాలని, ప్రజలపై భారం వేస్తే ఊరుకోం అన్నారు. టిఆర్ఎస్‌కు ఆదరణ దక్కడం లేదని జీర్ణించుకోలేక బిజెపి గ్రాఫ్ పెరుగుతుందని మా నేతలపై దాడులు చేస్తున్నారన్నారు. పాలన చేతకాకపోతే దిగిపోవాలన్నారు. పాలమూరు రంగారెడ్డి విషయంలో జగన్‌తో ఏం ఒప్పందం చేసుకున్నారోచెప్పాలన్నారు. పక్క రాష్ట్రం వాళ్లు సంగమేశ్వరం ప్రాజెక్టులు ఎలా పూర్తిచేశారన్నారు. వాళ్లకు కేంద్రం అడ్డుచెప్పలేదని, కానీ పాలమూరు రంగారెడ్డికి కేంద్రం అడ్డు చెప్పిందా అంటూ



ప్రశ్నించారు. జగన్‌కు అమ్ముడుపోయావన్నారు. అసమర్థ, అవినీతి కుటుంబ పాలన చూసి ప్రజలకు ఇంటికి పంపించేందుకు సిద్ధమయ్యారన్నారు.

## సిఎం నిర్లక్ష్యం వల్లే దక్షిణ తెలంగాణ ఎడారిగా మారింది: మాజీ మంత్రి చంద్రశేఖర్

**హైదరాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ నీళ్లు తరలించుకుంటూ పోతుంటే సిఎం కెసిఆర్ ఎందుకు మౌనంగా ఉన్నారో అర్థం కావడం లేదని, కెసిఆర్ నిర్లక్ష్యంగా కారణంగానే దక్షిణ తెలంగాణ ఎడారిగా మారిందని మాజీ మంత్రి చంద్రశేఖర్ మండి పడ్డారు. బుధవారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సిఎం కెసిఆర్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాళేశ్వర ప్రాజెక్టు కమిషన్ పైసలు కెసిఆర్ ఎక్కడ దాచారో కేంద్రం వద్ద సమాచారం ఉందన్నారు. వికారాబాద్ ప్రాంతానికి ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా కెసిఆర్ అమలు చేయలేదన్నారు. ఉచిత ఎరువులు ఇవ్వటానికే పుట్టానన్న కెసిఆర్, రైతులను మోసం చేశారన్నారు. కెసిఆర్ కుటుంబం మాత్రమే ఉద్యమం చేస్తే తెలంగాణ రాలేదన్నారు. ఉద్యమ దొంగలను పక్కన పెట్టుకుని కెసిఆర్ రాజ్యాం ఏలుతున్నారన్నారు. బంగారు తెలంగాణ నటానికి కెసిఆర్‌కు సిగ్గుపడాలన్నారు. ఇళ్ల నిర్మాణం కోసం కేంద్రంన ఇచ్చిన నిధులను కెసిఆర్ కుటుంబం దాచుకుంటున్నారు. బిజెపి కార్యకర్తలపై టిఆర్ఎస్ చేస్తున్న దాడులను ఖచ్చితంగా బదులు తీర్చుకుంటామన్నారు. ప్రధాని మోడికి ముఖం చూపించే ధైర్యం లేకపోవడంతోనే కెసిఆర్ నీతి అయోగ్ సమావేశానికి వెళ్లలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో కెసిఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందన్నారు.

## నేను సోనియాకు ఏజెంట్‌ని..ఎవరికి కాదు

### మర్రిశశిధర్‌రెడ్డి వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన ఠాగూర్

**హైదరాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** కాంగ్రెస్ సీనియర్ మర్రిశశిధర్‌రెడ్డి ఆ పార్టీరాష్ట్రవ్యవహారాల ఇంచార్జ్ మణికం ఠాగూర్‌పై చేసిన వ్యాఖ్యలకు ఠాగూర్ కౌంటర్ ఇచ్చిగారు. రేవంత్‌రెడ్డికి ఠాగూర్ ఏజెంట్‌గా వ్యవహరి స్తున్నారంటూ మర్రి శశిధర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ఠాగూర్ స్పందిస్తూ తాను సోనియాగాంధీకి మాత్రమే ఏజెంట్‌నని, మరెవరికి కాదన్నారు. టిపిసిసిచీఫ్ కెప్టెన్ మాత్రమేనన్నారు. నేతల కంటే పార్టీయే ముఖ్యమన్నారు. తెలంగాణ పరిస్థితులను సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలు తెలుసుకుంటున్నారన్నారు. తాను కాంగ్రెస్ అధిష్టానానికి, రాష్ట్రానికి మధ్య వారధిలాంటి వాడినన్నారు. ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తనకు సన్నిహితుడని, తన నివాసానికి ఆహ్వానించి బిర్యానీతో విందు ఇచ్చా రన్నారు. బిజెపి లోకివెళ్లిన వారే తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్‌గా ప్రియాంకగాంధీ వస్తే సంతోషమేనన్నారు. కాళేశ్వరంప్రాజెక్టు పర్యటనకు వెళ్లిన సిఎల్‌పినేత భట్టి విక్రమార్కను అరెస్టు చేయడంపై మండిపడ్డారు. ప్రాజెక్టు సందర్శనకు వెళ్తే తప్పేమిటన్నారు.

## క్రమశిక్షణతోనే ఉత్తమ మార్కులు

### - ఎన్ఎన్‌టి డైరెక్టర్ కొలిపర్తి శివనాగేశ్వరరావు

**పొన్నూరు, ఆగస్టు 17,ప్రభాతవార్త:**

విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో, బాధ్యతలను తెలుసుకొని చదివితే ఉత్తమ మార్కులు సాధించవచ్చని ఎన్ఎన్‌టి పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ కొలిపర్తి శివనాగేశ్వరరావు అన్నారు. స్థానిక సాయినగర్‌లోని స్కూల్‌లో ఇటీవల పదో



తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన కత్తుల మౌనిక(588/600) కల్లేపల్లి సాయి శ్రీ ప్రణయ(587/600)మార్కులు సాధించిన సందర్భంగా విశ్రాంత తెలుగు పండిట్ కాట్రగడ్డ శివకుమారి విద్యార్థులను అభినందించి నగదు పారితోషికాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శివనాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, తోటివారికి సహాయం చేసే గుణాన్ని, దేశభక్తిని అలవరచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నైతిక విలువలు కలిగిన విద్యార్థులు అన్ని చోట్లా రాణిస్తారని చెప్పారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు శివకుమారి నగదు పారితోషికాలను అందించడం అభినందనీయమన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఎంచుకొని, లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం చెప్పినట్లు కలలు కనండి వాటిని సాకారం చేసే వరకు విశ్రమించకండి అన్న మాటలను ప్రతి విద్యార్థి గుర్తుంచుకొని ముందుకు సాగాలన్నారు. శివకుమారి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కూడా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందిస్తానని ప్రకటించారు. విద్యార్థుల్లో పోటీ తత్వం పెంచేందుకు, విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి వెలనాటి రామదాసు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన జాతీయస్థాయి హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్

**చేబ్రోలు(పొన్నూరు), ఆగస్టు 17,ప్రభాతవార్త:**

మండల పరిధి వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని బయోటెక్నాలజీ డిపార్టుమెంట్, డీఎస్టీ ఎస్‌టిఐ హబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయస్థాయి హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ వర్క్‌షాప్‌ను ప్రారంభించామని వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ మైక్రోబ్స్ అండ్ ప్లాంట్స్, బేసిక్ టు అప్లైడ్ ఆస్పెక్ట్స్ అనే అంశంపై ట్రైనింగ్ వర్క్‌షాప్‌ను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యూఢిల్లీలోని ఐసీఏఆర్-ఐఎఆర్ఐలోని డివిజన్ ఆఫ్ మైక్రో బయోలజీ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ ఓంకార్‌నాథ్ తివారి మాట్లాడుతూ సైనో బ్యాక్టీరియాలోని స్పిరులిన అనే రకాన్ని అభివృద్ధి చేసి ఆహారంగా తీసుకోవడం వల్ల మానవ శరీర ఎదుగుదలకు ఉపయోగపడే ప్రోటీన్లు తయారుచేయవచ్చన్నారు. వీటిని శాఖాహారులు కూడా తీసుకోవచ్చునని, ఇవి మాంసకృత్తులతో సమానంగా మానవాళికి ప్రోటీన్లు అందజేస్తాయని విద్యార్థులకు తెలియజేశారు. అంతేకాకుండా వీటి ద్వారా జీవ ఎరువులను కూడా ఉత్పత్తి చేయవచ్చునని పేర్కొన్నారు. సైనో బ్యాక్టీరియాలోని రకరకాల బ్యాక్టీరియాలను డెవలప్ చేయడం ద్వారా బయో ఇంధనాన్ని తయతారుచేయవచ్చునని వెల్లడించారు. వీటి ద్వారా కెమికల్స్‌ను ఉపయోగించకుండా సహజ వర్ణ రంగులను కూడా తయారుచేయవచ్చునన్నారు. కార్యక్రమంలో ఇండస్ట్రీ ప్రముఖులు, దేశంలోని ప్రముఖ ఎన్ఐటీ, సెంట్రల్ యూనివర్సిటీల ప్రముఖులు, యూనివర్సిటీలోని ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌కు పట్టుబడ్డ గోవా డ్రగ్స్ స్మగ్లర్

### పలురకాల మాదకద్రవ్యాల పట్టివేత

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో గోవాకు చెందిన మాదకద్రవ్యాల స్మగ్లర్



డ్రగ్స్ స్మగ్లర్ అరెస్టు వివరాలను వెల్లడిస్తూ, మాదకద్రవ్యాలను మీడియాకు చూపుతున్న తూర్పు మండల డిసిపి గుమ్మి చక్రవర్తి

పట్టుబడ్డాడు. ఇతనివద్ద నుంచి ఎస్‌టేసి, ఎల్ ఎస్‌డి, ఎండిఎంఎ రకాలకు చెందిన డ్రగ్స్‌ను, సెల్‌ఫోన్, నాలుగు వేల రూపాయల నగదును జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను తూర్పు మండల డిసిపి గుమ్మి చక్రవర్తి బుధవారం మీడియాకు వెల్లడించారు. గోవాకు చెందిన ప్రతీష్ నారాయణ్ బోర్కర్ అలియాస్ బాబు ఊరఫ్ ఖలి (36) ఓ డ్రగ్స్ స్మగ్లర్. ఎనిమిదేళ్లగా ఇతను మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌లో వున్నాడు. గోవాకు చెందిన తుకారం సాల్గావ్‌కర్, వికాస్ నాయక్, రమేష్ చౌహాన్, స్టీవ్, ఎడ్విన్ నునీస్, సంజా గోవేకర్ అనే వ్యక్తుల నుంచి ఇతను తక్కువ ధరకు అనేక రకాల మాదకద్రవ్యాలను తక్కువ ధరకు కొంటూ వాటిని గోవాలోనే బీచ్‌లకు వచ్చే వారికి ఎక్కువ ధరకు అమ్మేవాడు. దీంతో పాటు తెలుగు రాష్ట్రాల్లోనూ తనకు తెలిసిన వారికి ఇతను అమ్మసాగాడు. ఇతన్ని ఒకసారి గోవా పోలీసులు అరెస్టు చేశారు. కాగా ఇతను హైదరాబాద్‌లోని ఓయు పిఎస్ పరిధిలో తనకు నమ్మకంగా వుండే వారికి మాదకద్రవ్యాలు అమ్మేందుకు ఇటీవలే వచ్చాడు. ఓయు పరిధిలో గల హబ్సిగూడ వద్ద వుండగా బుధవారం ఉదయం నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌తో పాటు ఓయు పోలీసులు సంయుక్తంగా దాడిచేసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఇతని వద్ద నుంచి ఎస్‌టేసి, ఎల్ఎస్‌డి, ఎండిఎంఎ రకాలకు చెందిన డ్రగ్స్‌ను, సెల్‌ఫోన్, నాలుగు వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని విచారించగా ఇప్పటి వరకు 600 మందికి మాదకద్రవ్యాలు అమ్మినట్లు తేలింది. ఇందులో 166 మందిని గుర్తించినట్లు డిసిపి చక్రవర్తి తెలిపారు. మిగతా వారిని త్వరలోనే గుర్తిస్తా మని, వీరిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కాగా మాదకద్రవ్యాల వినియోగం ప్రమాదకరమని, ఈ విషయంలో యువత జాగ్రత్తగా వుండాలని ఆయన కోరారు. డ్రగ్స్ స్మగర్ల గురించి సమాచారం వుంటే వెంటనే పోలీసులకు తెలపాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం అధికారులతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గణేశ వేడుకల ఏర్పాట్లపై కొత్వాల్ సమీక్ష

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** ఈ నెల 31వ తేదీన మొదలుకానున్న గణేష్ వేడుకల ఏర్పాట్లపై సిటీ కొత్వాల్ సి.వి ఆనంద్ బుధవారం పోలీసు స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లతో సమీక్షించారు. బంజారాహిల్స్‌లోని పోలీసు కమాండ్ కంట్రోల్‌లో జరిగిన ఈ సమావేశంలో ఆనంద్ మాట్లాడుతూ ఈ ఏడాది ఇప్పటి వరకు అన్ని మతా లకు చెందిన అన్ని పండగలు, వేడుకలు, ఇతర కార్యక్రమాలు సాఫీగా సాగాయని తెలిపారు. ఇదే విధంగా గణేష్ వేడుకలను కూడా ఎక్కడా ఎలాంటి ఘటనలకు తావు లేకుండా నిర్వహించాలని ఆయన కోరారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో అందరు ఇన్‌స్పెక్టర్లు ముందుగానే సమావేశమై ఏర్పాట్లను సమీక్షించాలని, మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసేవిధంగా నిర్వాహకులకు నచ్చచెప్పాలని, పర్యావరణానికి నష్టం కలిగించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారయ్యే విగ్రహాలను ప్రతిష్ట చేయకుండా చూడాలని ఆయన కోరారు. గణేష్ వేడుకల్లో శాంతి భద్రతలకు





గణేష్ వేడుకల ఏర్పాట్లపై జరిగిన సమీక్షలో మాట్లాడుతున్న సిటీ కొత్వాల్ సి.వి ఆనంద్

ఎక్కడా సమస్య రానివ్వవద్దని, ఈ విషయంలో అందరు సమిష్టిగా కృషి చేయాలని ఆయన కోరారు. ఇప్పటి వరకు జరిగిన పండగల బందోబస్తు క్వార్టర్ ఫైనల్, సెమీ ఫైనల్ వంటివి కాగా గణేష్ వేడుకల బందోబస్తు ఫైనల్ అని ఆనంద్ క్రికెట్ పరిభాషలో తెలిపారు. ఈ ఫైనల్‌లో కచ్చితంగా పోలీసులు విజయం సాధించాలని ఆయన కోరారు. గణేష్ విగ్రహాల ఏర్పాటు మొదలుకొని, నిమజ్జనం వరకు అంతా ముందుగానే ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడా పొరపాట్లకు తావులేకుండా చూడాలని ఆయన కోరారు. ఇదే సమయంలో ఆయా ప్రాంతాలలోని పౌర విభాగాలతో సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో శాంతి భద్రతల అదనపు కమిషనర్ డిఎస్ చౌహాన్, క్రైం అండ్ సిట్ అదనపు కమిషనర్ ఏ. ఆర్ శ్రీనివాస్, ట్రాఫిక్ జాయింట్ సిపి రంగనాథ్, పరిపాలనా విభాగం జాయింట్ సిపి గజారావు భూపాల్, సాయుధ బలగం జాయింట్ సిపి కార్తికేయ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం

### సమస్యల పరిష్కారానికి మార్గం చూపేది కమ్యూనిస్టులే: చాడ వెంకటరెడ్డి



బుధవారం మీడియాతో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ సమస్యల పరిష్కారానికి మార్గం చూపేది కమ్యూనిస్టులేనని, ముందు ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై కార్యకర్తలు రాజీలేని పోరాటాలు చేయాలని సీపీఐ రాష్ట్రకార్యదర్శి చాడవెంకటరెడ్డి పిలుపు నిచ్చారు. జిల్లా కేంద్రంలోని శివానుభవ మండపంలో బుధవారం నిర్వహించిన సీపీఐ జిల్లా 3వ మహాసభలలో అయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వాలు అవలంభిస్తున్న వైఫల్యాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కేంద్రంలో బిజెపి సర్కారు, రాష్ట్రంలోని టిఆర్ఎస్ సర్కారు పేదలకు ఒరగబెట్టిందేమిలేదన్నారు. పార్టీని మరింత పటిష్టం చేయడానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ తదితరులు మాట్లాడారు. అంతకు ముందు సీపీఐ సీనియర్ నాయకులు ఈరి భూ మయ్య పార్టీ జెండాను అవిష్కరించగా చాడ వెంకటరెడ్డి, పార్టీ నాయకులు అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వేల్పుల బాలమల్లు, యెడల వనే కనకుంట్ల శంకర్, అందె అశోక్, పొతిరెడ్డి వెంకటరెడ్డి, ఏఐటియూసి, ఎఐఎస్ఎఫ్ నాయకులు అది రంగారెడ్డి, బెక్కంటి సంపత్, బన్సీ లాల్, సుదర్శన్, మన్నె కుమార్, జేరిపోతుల జనార్ధన్, కొమ్ముల భాస్కర్, ముంజ గోపి, మంద శ్రీనివాస్, వేల్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు ఉప ఎన్నికపై సీపీఐ కార్యవర్గ సమావేశాలల్లో చర్చించి నిర్ణయం తీసుకుంటాం**

మునుగోడు ఉప ఎన్నికపై సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలల్లో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని..ఎది ఎమైనా ఉపఎన్నికపై ఆచితూచి అడుగు వేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని సిద్దిపేటలో అయన విలేకరులతో మాట్లాడారు. సీపీఐకి ప్రధాన శత్రువు బిజెపేనని తెలిపారు. మునిగోడు నియోజకవర్గంలో పొత్తుల్లో భాగంగా 5 సార్లు సీపీఐ ఎమ్మెల్యేలు గెలిచారని గుర్తు చేశారు. మునుగోడు ఉప ఎన్నిక రాజగోపాల్‌రెడ్డి స్వార్థ ప్రయోజనాల కోసమే వచ్చిందన్నారు. 75 యేండ్ల స్వాతంత్ర భారతంలో నేటికీ గ్రామ స్వరాజ్యం సాధ్యం కాలేదన్నారు. కేంద్రంలో మోడీ సర్కారు నినాదాలకే పరిమితమైందని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మాత్రం అమలు చేయడం లేదన్నారు. మోడీ సర్కారు బడా బాబుల కొమ్ముకాస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మివేస్తుందన్నారు. మోడీ పాలనలో నిరుపేదలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. విభజన హామీలైన సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా, రైల్వే కోచ్ పరిశ్రమ తదితర హామీలను అమలు చేయ డం లేదన్నారు. తెలంగాణలో బిజెపి అధికారం లోకి రావడం పగటి కలే అన్నారు. బిజెపి పాలనలో మతోన్మాదం పెరిగిపోయిందన్నారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం చేసిందేమిలేదన్నారు. సిఎం కెసిఆర్ ప్రజలకు ఇచ్చిన హామీ లను వెంటనే అమలు చేయాలన్నారు. ధరణి తప్పుడు తడఖగా మారడంతో ఎన్నో ఇబ్బం దులు వస్తున్నాయన్నారు.

## అంకితభావంతో పనిచేస్తేనే ప్రత్యేకమైన గుర్తింపు

**పొన్నూరు, ఆగస్టు 17,ప్రభాతవార్త:** అంకితభావంతో పనిచేస్తే ప్రత్యేకమైన గుర్తింపు వస్తుందని, అందుకు నిదర్శనం మన్నవ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం అని జిల్లా మెడికల్ ఆఫీసర్ సుమయాఖాన్ అన్నారు. మన్నవ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉత్తమ సేవలు అందించడాన్ని కేంద్ర



ప్రభుత్వం గుర్తించింది. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో జిల్లా మెడికల్ ఆఫీసర్ సుమయాఖాన్ మాట్లాడుతూ కోవిడ్ సమయంలోనూ, ఇతర సమయాల్లో మన్నవ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది విశేషమైన సేవలు అందించారని , వారి సేవలకు ప్రతిఫలమే కేంద్ర ప్రభుత్వ గుర్తింపు అని చెప్పారు. 1993లో ఏర్పాటైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 14గ్రామాలున్నాయన్నారు. ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ కనపర్తి ఝాన్సీరాణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సిబ్బందితో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో విశేషమైన సేవలు అందించారని కొనియాడారు. మన్నవ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మునిపల్లె సబ్ సెంటర్‌కు కాయకల్ప స్కీములో ద్వితీయస్థానాన్ని పొందిందన్నారు. అభినందన కార్యక్రమంలో పాల్గొన్న దళిత వాయిస్ రాష్ట్ర అధ్యక్షుడు రేగులగడ్డ వాసు మాట్లాడుతూ మన్నవ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ కనపర్తి ఝాన్సీరాణి నేతృత్వంలో సిబ్బంది మొత్తం సమైక్యంగా పనిచేశారని, అందుకే గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఝాన్సీరాణి సేవలను కొనియాడుతున్నారని చెప్పారు. ఈ సందర్భంగా డాక్టర్ కనపర్తి ఝాన్సీరాణిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మెడికల్ ఆపీసర్ అన్నపూర్ణ, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి షూటింగ్‌లో మూడు సిల్వర్ మెడల్స్

**చేబ్రోలు(పొన్నూరు), ఆగస్టు 17,ప్రభాతవార్త:** మండల పరిధి వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకి చెందిన రెండో సంవత్సరం బీబీఏ విద్యార్థి డాకా యశ్వంత్‌రెడ్డికి రాష్ట్రస్థాయిలో మూడు సిల్వర్ మెడల్స్ సాధించినట్లు వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా సిల్వర్



మెడల్స్ సాధించిన విద్యార్థికి ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నిర్వహించిన 22వ ఆ ంధ్రప్రదేశ్ రాష్ట్ర షూటింగ్ చాంపియన్‌షిప్ కాంపిటీషన్స్ ఇన్ ఎయిర్, స్మాల్ బోర్, షాట్‌గన్ ఈవెంట్స్-2022లో తమ విద్యార్థి సత్తా చాటాడని తెలియజేశారు. ఈ షూటింగ్ పోటీలను హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీ నిర్వహించిందని పేర్కొన్నారు. తమ యూనినివర్సిటీకి చెందిన రెండో సంవత్సరం బీబీ విద్యార్థి డాకా యశ్వంత్‌రెడ్డి 10మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో 377పాయింట్లతో యూత్, జూనియర్, సీనియర్ విభాగాల్లో కలిపి మూడు సిల్వర్ మెడల్స్ సాధించాడని తెలిపారు. ఈ కాంపిటీషన్స్‌లో సిల్వర్ మెడల్స్ సాధించడం వల్ల వచ్చే నెలలో తమిళనాడులో జరగనున్న సౌత్‌జోన్ షూటింగ్ పోటీలకు ఎంపికయ్యాడు. మెడల్స్ సాధించిన విద్యార్థిని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్, పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు, యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్లు, విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు.

## తమ వార్డులో అభివృద్ధి పనులు ఎక్కడ!!

### - కమిషనర్‌ను ప్రశ్నించిన అక్కిదాసు జాషువా

**పొన్నూరు, ఆగస్టు 17,ప్రభాతవార్త:** పురపాలక సంఘ పరిధిలోని 23వ వార్డులో ఈ మూడేళ్ళలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని, ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇచ్చినా చేయడం లేదని వార్డుకు చెందిన అక్కిదాసు జాషువా మరికొంతమంది బుధవారం మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధకు వినతిపత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో



కమిషనర్ వినతిపత్రం తీసుకొని మీ వార్డులో ఎన్ని పనులు చేయాలంటూ చులకనగా మాట్లాడిందని అక్కిదాసు జాషువా చెప్పారు. ఈ సందర్భంలో కమిషనర్-అక్కిదాసు జాషువా మధ్య కొద్దిసేపు వాగ్వివాదం జరిగింది. జాషువా మాట్లాడుతూ మా వార్డులో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు ఎంత మేరకు ఖర్చు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మూడేళ్ళలో తమ 23వ వార్డులో ఒక్క కాలువ నిర్మాణం కానీ, రోడ్డు నిర్మాణం కానీ జరగలేదని, అధికారులకు, స్థానిక ఎమ్మెల్యేకి వినతిపత్రాలు ఇచ్చినా స్పందించలేదని జాషువా చెప్పారు. మునిసిపల్ కమిషనర్ రాధ మాట్లాడుతూ తాను విధులు చేపట్టాక ఎవరూ ఒక్క వినతిపత్రం కూడా ఇవ్వలేదని, అయితే ఆ వార్డులో చేపట్టాల్సిన పనులకు సంబంధించి పది పనులను గుర్తించి వాటికి ఎస్టిమేషన్ వేయించామన్నారు. సుమారు రూ.70లక్షలు ఖర్చవుతుందన్నారు. ఉన్నతాధికారులకు ప్రపోజల్స్ పంపించామని వారి అనుమతితో చేస్తామని చెప్పారు.

## టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన గంజాయి నూనె స్మగ్లర్లు

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో హాష్ ఆయిల్ (గంజాయి నూనె) స్మగ్లర్ల కార్యకలాపాలు ఆగడం లేదు. గంజాయి స్మగ్లింగ్ ఇదివరకటితో పోలి స్తే కొంత కష్టంగా మారడం, పోలీసులతో పాటు అనేక విభాగాల తనిఖీలు వుండడంతో దీనికి బదులుగా గంజాయి నూనెను అమ్ముతూ రెండు చేతులా సంపాదించడం మేలుగా భావించసాగారు. హాష్ ఆయిల్‌గా ప్రసిద్ది చెందిన గంజాయి నూనెకు తెలంగాణలో మంచి డిమాండ్ వుండడంతో కొందరు నేరగాళ్లు ఎపిలోని వైజాగ్ ఏజెన్సీ నుంచి దీనిని స్మగ్లింగ్ చేయసాగారు. జంట నగరాలు, శివార్లలో ఈ తరహా నేరగాళ్లు ఇటీవల పలువురు పట్టుబడగా తాజాగా ఉత్తర మండల టాస్క్ ఫోర్స్ పోలీసులకు మరో ఐదుగురు దొరికిపోయారు. ఇందులో ఒకడు మైనర్ కావడం గమనార్హం. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 80 బాక్సుల్లో (చిన్నపాటి డబ్బాలు)వున్న గంజాయి నూనెతో పాటు ఐదు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్‌రావు బుధవారం మీడియాకు వెల్లడించారు. నాగర్‌కర్నూలుకు చెందిన వంగా హేమంత్ గౌడ్ అలియాస్ కోమల్ (22) కొంత కాలంగా శివార్లలోని ఉప్పర్‌పల్లిలో వుంటూ గంజాయి నూనె స్మగ్లింగ్ చేయసాగాడు. ఇతనితో పాటు బంజారాహిల్స్‌కు చెందిన రౌడీషీటర్ మైనొల్ల సతీష్ (26), నస్కంటి అభిలాష్ కుమార్ (23), కోలుకుల భాను ప్రకాష్ (20) మరో బాలుడు కలిసి కొంత కాలంగా ఈ గోల్‌మాల్ వ్యాపారం చేయసాగారు. ఈ ఆరుగురు పనీపాట లేకుండా జులాయిలుగా తిరుగుతూ చెడు వ్యసనాలకు బానిసగా మారి గంజాయి నూనె స్మగ్లర్లుగా మారారు. వైజాగ్ ఏజెన్సీలోని దువ్వాడ ప్రాంతానికి చెందిన వెంకట్ నుంచి కోమల్ గత జూలై నెలలో 40 వేల రూపాయలు చెల్లించి ఒక లీటర్ గంజాయి నూనెను కొన్నాడు. అనంతరం దీనిని భద్రంగా హైదరాబాద్‌కు తీసుకువచ్చి బంజారాహిల్స్‌లోని పార్క్ హయత్ వెనుక భాగంలో గల నిర్జన ప్రాంతంలో చెట్ల పొదల మధ్య దాచి వుంచాడు. అనంతరం రెండు రోజుల క్రితం దీనిని అందరు కలిసి చూసి అంతా సవ్యంగా వుందని నిర్ధారించుకుని 80 చిన్నపాటి డబ్బాలలో ఐదు మిల్లీ లీటర్ల స్థాయిలో వుంచి చక్కగా ప్యాకింగ్ చేశారు. అనంతరం తమకు నమ్మకమైన వారికి 1500 రూపాయల నుంచి రెండు వేల రూపాయల వరకు అమ్మేందుకు పథక ం వేశారు. కాగా ఈ ముఠా కదలికలపై నిఘా వుంచిన ఉత్తర



టాస్క్‌ఫోర్స్‌కు పట్టుబడ్డ గంజాయి నూనె స్మగ్లర్లు. వారి వద్ద నుంచి జప్తు చేసిన హాష్ ఆయిల్

మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలోని పోలీసు బృందం, బంజారాహిల్స్ పోలీ సులతో కలిసి బుధవారం ఉదయం దాడిచేయగా మొత్తం ఐదుగురు దొరికిపోయారు. వీరి వద్ద నుంచి 80 హాష్ ఆయిల్ డబ్బాలను, ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ కోసం బంజారాహిల్స్ పోలీసులకు అప్పగించారు.



# నేటినుంచి భారత్ వర్సెస్ జింబాబ్వే

## అరుదైన రికార్డుకోసం దీపక్ హుడా తహతహ

**హరారే:** జింబాబ్వేతో మూడు వన్డేలసిరీస్ గురువారంనుంచి ప్రారంభం అవుతోంది. మొత్తం మూడు మ్యాచ్‌లను హరారే లోనే నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభం అయ్యే మొదటిమ్యాచ్‌కు సంబంధించి టీమిండియా జట్టుమొత్తం ఇపుడు హరారేలోనే మకాంచేసింది. నీటికొరత కారణంగా ఎక్కువ స్విమ్మింగ్ పూల్స్‌లో ఉండవద్దంటూ బిసిసిఐ కూడా క్రికెటర్లకు ఆదేశాలు జారీచేసింది. ఇదిలా ఉంటే మొదటి వన్డేలో విజయంసాధిస్తే దీపక్ హుడా అరుదైన రికార్డు సాధిస్తాడు. గత ఫిబ్రవరిలో జట్టులోకి అరంగేట్రంచేసిన దీపక్ హుడా ఇప్పటివరకూ 14 మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో తొమ్మిది టి20లు, ఐదు వన్డేలు ఉన్నాయి. ఈ 14 మ్యాచ్‌ల్లోనూ టీమిండియా విజయం సాధించింది. దాంతో దీపక్‌హుడా టీమ్‌లో ఉంటే టీమిండియా గెలుపు ఖాయమన్న ప్రచారం ముమ్మరం అయింది. హుడా కూడా విధ్వంసక హిట్టింగ్‌తో టీమ్‌స్కోరును పెంచుతున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఎంట్రీ అయ్యాక 14 మ్యాచ్‌ల్లో విజయాలను చవిచూసిన భారత ఆటగాడు ఎవరూ లేరు. ఓవరాల్‌గా మాత్రం ఈ రికార్డ్‌లో రొమేనియాకి చెందిన సాత్విక్ నదిగొట్ల 15 మ్యాచ్‌లతో టాప్‌లో ఉన్నాడు. సాత్విక్ దీపక్‌హుడా తర్వాత ఈరికార్డులో దక్షిణాఫ్రికా డేవిడ్‌మిల్లర్ 13 మ్యాచ్‌లతో ఉన్నాడు. ఇపుడు హరారేమ్యాచ్‌లతో దీపక్ హుడా మరో రికార్డుసాధించేపనిలో ఉన్నాడు. ప్రస్తుతం జట్టులో కెఎల్‌రాహుల్‌శిఖర్‌దావన్ రుతురాజ్‌గైక్వాడ్, శుభ్‌మన్‌గిల్, దీపక్‌హుడా, రాహుల్‌త్రిపాఠి, ఇషాన్‌కిషన్, సంజూశాంసన్‌వంటివారు జింబాబ్వే వన్డే సిరీస్‌లో ఎంపికయ్యారు. అయితే ఈ వన్డేసిరీస్‌లో జింబాబ్వే జట్టును తేలిగ్గా అంచనావేయవద్దని క్రికెట్ పండితులు చెపుతున్నారు. బంగ్లాదేశ్‌ను చిత్తుచేసి వన్డే, టి20 సిరీస్‌సొంతంచేసుకుంది. కోచ్‌గా లక్ష్మణ్ ఇప్పటికే జట్టుసభ్యులకు సూచనలిస్తున్నాడు. ఇప్పటివరకూ ముఖాముఖీ 673 వన్డేమ్యాచ్‌లు ఆడాయి. భారత్ 51 విజయాలుసాధిస్తే జింబాబ్వే 10మ్యాచ్‌ల్లో గెలిచింది. రెండుమ్యాచ్‌లు ఎటూ ఫలితం తేలలేదు. ఇరుజట్లు ఎనిమిది ద్వైపాక్షిక సిరీస్‌ల్లో ఢీకొనగా ఏడింటిని భారత్, ఒకసిరీస్‌ను జింబాబ్వే సొంతంచేసుకున్నాయి.

## నన్ను బలిపశువుచేసే కుట్రజరుగుతోంది

### విండీస్ మేనేజ్‌మెంట్‌పై ఆండ్రూ రస్సెల్ ధ్వజం



న్యూఢిల్లీ: వెస్టిండీస్ టీమ్‌మేనేజ్‌మెంట్‌పై ఆ దేశ ఆల్‌రౌండర్ ఆండ్రీ రస్సెల్ మండిపడ్డాడు. వెస్టిండీస్ క్రికెట్ జట్టులో తనను బలిపశువుచేసే ప్రయత్నాలుచేస్తున్నారని ఆరోపించాడు. జట్టుకోచ్ ఫిల్ సిమ్మన్స్ సీనియర్ ఆటగాడు ఆండ్రూ రస్సెల్‌మధ్య మాటలయుద్ధం కొనసాగుతోంది. సిమ్మన్స్ తన మాటల్లో జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించడంకంటేఫ్రాంచైజీ క్రికెట్ ఆడేందుకు చాలామంది ఇష్టపడుతున్నారని తెలిపాడు. అలాగే టీమ్‌కు ఆడాలని ఎవరినీ రిక్వెస్ట్‌చేయమని కూడా చెప్పాడు. ఈ వ్యాఖ్యలపై రస్సెల్ స్పందించాడు. ఇలాంటిపరిస్థితి వస్తుందని ముందే నాకు తెలుసని, ఇపుడు నిశ్శబ్దంగా ఉండటమే మేలని ట్వీట్‌చేసాడు. ఇంగ్లండ్ వేదికగా జరుగుతున్న ది హండ్రెడ్ టోర్నమెంట్ ఆడుతున్న రస్సెల్ మరోసారి కీలకంగా మాట్లాడాడు. తనను బలిపశువునుచేసేందుకు విండీస్ మేనేజ్‌మెంట్ ఇలాంటి ఆరోపణలుచేస్తోందనిముందే ఊహించానని చెప్పాడు. విండీస్ కోచ్ వ్యాఖ్యలపట్ల సైలెంట్‌గా ఉంటా. అంతకుముందు జరిగిన చర్చల్లో స్పష్టంగా మాట్లాడుకున్నాం. అందుకే ఇప్పుడు చెడ్డవాడిగాచేసి బలిపశువులా బస్సుకిందకు తోసేయాలనిచూస్తున్నారు. విండీస్‌జట్టుతో ఆడాలని, రెండుప్రపంచకప్‌లను గెలవాలని ఉంది. అయితే అలాంటి అవకాశం ఉందని మాత్రం చెప్పలేను. నిజాయితీగా చెప్పాలంటేఫ్రాంచైజీతరపున ఆడేటపుడు రెండు సెంచరీలుచేసానని చెప్పాడు. మాకు కూడా కుటుంబాలున్నాయని, కెరీర్‌లో వచ్చిన అవకాశాలు అందుకోవాల్సిన అవసరం ఉందని అన్నాడు. ఇపుడు తనకు 34 ఏళ్లు అని ఇప్పటికీ విండీస్‌కోసం ప్రపంచకప్‌లను గెలిపించాలనే లక్ష్యంతోఉన్నానని రస్సెల్ పేర్కొన్నాడు.

## తండ్రి కాబోతున్న యుజ్వేంద్రచాహల్?



**న్యూఢిల్లీ:** టీమిండియా వెటరన్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ తండ్రి కాబోతున్నాడు. ఆతని సతీమ ణికొరియోగ్రాఫర్ ధనశ్రీవర్మ గర్భిణీ అని తెలుస్తోంది. అందరితో సరదాగాను, విభిన్నపోస్టులతో ఫ్యాన్స్‌కు సైతం మతిపోగొట్టే చాహల్ ఇటీవల ఒక సీరియస్ పోస్టుతో అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఎన్నడూ లేనివిధంగా ఒక్రియేటివ్ పిక్చర్‌ను షేర్‌చేసాడు. దానిపై న్యూలైఫ్ లోడింగ్ అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. దాంతో ఆతని సతీమణి ప్రెగ్నెంట్ అయినట్లుందని ఫ్యాన్స్ కామెంట్‌చేస్తున్నారు. త్వరలోనే చాహల్ తండ్రి కానున్నట్లు ఆతడికి అభినందనలు చెపుతున్నారు. రెండురోజులక్రితమే చాహల్ సోషల్‌మీడియాలో జుగుప్సాకరమైన ట్రోలింగ్ చవిచూసాడు. ఆతని సతీమణి పై కొందరు ఆకతాయిలు హద్దులు దాటి విమర్శించారు. జాగ్రత్తగా ఉండాలనిసూచించారు. లేకుంటే వెటరన్ వికెట్‌కీపర్ దినేశ్ కార్తీక్‌కు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. సూర్య ఇచ్చిన పార్టీకి ధనశ్రీ చాహల్‌తోకాకుండా సూర్యకుమార్‌యాదవ్‌తో హాజరవడమే ఈ సందేహాలకు తావిచ్చింది. వీటన్నింటినీ కొట్టిపారేసిన చాహల్ తాజాగా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా చేసిన పోస్ట్ ఇపుడు తాను తండ్రి కాబోతున్నట్లు పరోక్షంగా చెప్పినట్లయింది.

## కెకెఆర్ హెడ్‌కోచ్‌గా చంద్రకాంత్ పండిట్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో కోల్‌కత్తా నైట్‌రైడర్స్ హెడ్‌కోచ్‌గా చంద్రకాంత్ పండిట్ ఎంపికయ్యాడు. ఐపిఎల్ 2022 సీజన్‌లో కోల్‌కత్తా హెడ్‌కోచ్‌గా న్యూజిలాండ్ మాజీ క్రికెటర్‌బ్రెండన్ మెక్‌కలమ్ వ్యవహరించాడు. కానీ ఈ ఏడాద ఐపిఎల్‌లో కోల్‌కత్తానైట్‌రైడర్స్ కనీసం ప్లే ఆఫ్స్‌కి కూడా అర్హత సాధించలేదు. మరోవైపు మెక్‌కల్లమ్ ఇటీవల ఇంగ్లండ్ టీమ్‌కి హెడ్‌కోచ్‌గా వెళ్లాడు. దాంతో ఆతని స్థానంలో కోల్‌కత్తా నైట్‌రైడర్స్ హెడ్‌కోచ్‌గా చంద్రకాంత్‌ని నియమించినట్లు కెకెఆర్ బుధవారం వెల్లడించింది. కోచ్‌గా రంజీల్లో చంద్రకాంత్‌కి తిరుగులేని రికార్డు ఉంది. ఆతని పర్యవేక్షణలో ముంబయి టీమ్ మూడుసార్లు రంజీ టైటిల్‌ని గెలవగా విదర్భ రరెండుసార్లు అదికూడా బ్యాక్‌టు బ్యాక్ విజేతగా నిలిచింది. అలాగే మధ్యప్రదేశ్‌కూడా ఒకసారి చంద్రకాంత్‌కోచింగ్‌లో రంజీటైటిల్ గెలిచింది.

## ఫ్యాన్స్‌తో రోహిత్ సెక్యూరిటీకి పాట్లు

**ముంబయి:** టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మని చూసేందుకు ముంబయిలో ఫ్యాన్స్ ఎగబడ్డారు. గురువారం నుంచి జింబాబ్వేతో మూడు వన్డేల సిరీస్‌ని భారత్‌జట్టు ఆడుతుండగా ఇప్పటికే కెఎల్‌రాహుల్ కెప్టెన్సీలోని టీమిండియా అక్కడికిచేరుకుంది. కానీ ఈ టూర్‌కి రోహిత్‌శర్మని ఎంపికచేయని భారత్ సెలక్టర్లు ఆతడికి రెస్ట్ ఇచ్చారు. ఈనెల 27 నుంచి ఆసియా కప్‌ప్రారంబం కానుండటంతో రోహితతోపాటు కోహ్లీ, రిషబ్‌పంత్, రవీంద్రజడేజా తదితరులకు రెస్ట్ ఇచ్చారు. ఈ విరామంలో రోహిత్ ఫ్యామిలితో ఎంజాయ్‌చేస్తున్నాడు. ముంబయిలోని ఒక రెస్టారెంట్‌లోభోజనానికి రోహిత్‌శర్మ వెళ్లాడు. కానీ అక్కడికి వచ్చిన సమాచారం తెలుసుకున్న అభిమానులు పెద్ద సంఖ్యలో రెస్టారెంట్‌కు చేరుకున్నారు. వారిని కట్టడిచేయడం సెక్యూరిటి సిబ్బందికి భారంగామారింది. అదేసమయంలో రోహిత్‌శర్మ తనభోజనంముగించుకుని రెస్టారెంట్ వెలుపలికి వచ్చాడు. కనిపించగానే ఫ్యాన్స్ గట్టిగా కేకలువేస్తూ ఆతని వద్దకు వచ్చేందుకు దూకుడుగా వచ్చారు. దాంతో సెక్యూరిటీ వారిని అదుపుచేయలేకపోయారు. వెంటనే రోహిత్ శర్మ వద్దకివెళ్లిన సెక్యూరిటీసిబ్బంది రెస్టారెంట్‌లోపలికి మళ్లీ వెళ్లాలని విజ్ఞప్తిచేసారు. దాంతో హిట్‌మాన్ మళ్లీ లోపలికి వెళ్లాడు. ఫ్యాన్స్‌ను అక్కడినుంచి పంపించేసిన తర్వాత రోహిత్ ఇంటికివెళ్లాడు. ఇపుడు ఈ విడియో నెట్‌లో చక్కర్లు కొడుతోంది.





## జీవనభృతికోసం వినోద్ కాంబ్లి తంటాలు

### పనిప్పించాలని ముంబయి క్రికెట్ అసోసియేషన్‌కు విజ్ఞప్తి

**ముంబయి:** భారత దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ ఒకప్పటి సహచర ఆటగాడు వినోద్ కాంబ్లి పనికోసం ఇపుడు ముంబయి క్రికెట్ అసోసియేషన్‌ను అభ్యర్థిస్తున్నాడు. సచిన్‌తోకలిసి స్కూల్‌డేస్‌లోనే ప్రపంచ రికార్డుస్థాపించిన కాంబ్లి అంతర్జాతీయ క్రికెట్‌లోను తన ఎంట్రీని ఘనంగా చాటుకున్నాడు. భారత్ తరపున ఆడిన మొదటి ఏడు టెస్టుల్లోనే 113.29 సగటుతో 793 పరుగులుచేసాడు. వీటిలో రెండు డబుల్ సెంచరీలున్నాయి. జట్టులోకి వచ్చిన కొత్తలోనే ఆతడు వ్యసనాల బారినపడ్డాడు. అతిగా మద్యంసేవించడం, గొడవలు ఆతడిని భారత్‌జట్టుకి క్రమంగా దూరంచేసాయి. 1993లో టెస్టుల్లోకి అరంగేట్రంచేసిన వినోద్ కాంబ్లి 1995 తర్వాత మళ్లీ ఐదురోజుల ఫార్మాట్‌లో ఆడలేకపోయాడు. అలాగే 2000 తర్వాత వన్డేలకీ దూరం అయ్యాడు. ఓవరాల్‌గా ఆతని కెరీర్‌కేవలం తొమ్మిదేళ్లలోనే ముగిసింది. మరోవైపు ఆతని సహచర క్రికెట్ సెచిన్ టెండూల్కర్ ఏకంగా 2 4ఏళ్లు అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడిన సంగతి తెలిసిందే. కాంబ్లి రిటైర్మెంట్ తర్వాత పూర్తిగా క్రికెట్‌కు దూరం అయ్యాడు. వినోద్‌కాంబ్లి కేవలం బిసిసిఐ అందిస్తున్న 30వేల పింఛన్‌తోనే జీవనం సాగిస్తున్నాడు. ఈ పింఛన్ ఎంతమాత్రం సరిపోవడంలేదని అందుకే కుటుంబాన్ని చూసుకునేందుకు తనకు క్రికెట్‌పరంగా కోచ్ లేదా ఏదైనా పని ఇప్పించాలని ముంబయి క్రికెట్ అసోసియేషన్‌కు విజ్ఞప్తిచేస్తున్నట్లు చెప్పాడు. కోచ్ లేదా మరేదైనా పనిలోచేరాలని నిర్ణయించుకున్నట్లు 50 ఏళ్ల కాంబ్లి చెప్పాడు. కోచ్‌గా పనిచేసేందుకు బరువు తగ్గిన కాంబ్లీ తెల్లగడ్డంతో గుర్తుపట్టలేనివిధంగా మారాడు. ఒకవైపు స్క్రీన్ దెబ్బతిన్న ఫోన్‌నే వాడుతున్నాడు. క్రికెట్ క్లబ్‌కు క్యాబ్‌లో వెళ్లలేని దుస్థితి. ఆతడి సన్నిహితుడు నదీమ్ మెమన్ తన కార్లో బాంద్రా వెస్ట్‌లోని ఆతడినివాసంలో పికప్‌చేసుకుంటాడు. ఇంటికెళ్లేందుకుకూడా డబ్బులకోసం మిత్రునివద్ద చేతులు చాచేపరిస్థితి వచ్చిందని కాంబ్లి వాపోతున్నాడు.

# వాణిజ్యం

## ఆర్‌బిఐ సావరిన్ గోల్డ్ బాండ్ల జారీ

**ముంబై, ఆగస్టు 17:** ఈ నెలాఖరులో కేంద్ర ప్రభుత్వం సావరిన్ గోల్డ్ బాండ్ స్కీమ్ రెండవ సిరీస్ ఆగస్టు 22 నుంచి ప్రారంభమవుతోంది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా సావరిన్ గోల్డ్ స్కీమ్ రెండవ సిరీస్ ఆగస్టు 22 నుంచి 26 వరకు తెరవబడుతుంది. అంటే ఈ ఐదు రోజుల పాటు తక్కువ ధరకే బంగారాన్ని కొనుగోలు చేయవచ్చు. అయితే సావరిన్ గోల్డ్ బాండ్ స్కీమ్ 2022-23 సిరీస్-2 కోసం బంగారం ధరను ప్రభుత్వం ఇంకా నిర్ణయించలేదు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సావరిన్ గోల్డ్ బాండ్ స్కీమ్ సిరీస్ జూన్ నెలలో ప్రారంభించబడింది. దీని కింద జూన్ 20 నుంచి 24 వరకు చౌకగా బంగారాన్ని కొనుగోలు చేసేందుకు ప్రజలకు అవకాశం కల్పించారు. మొదటి సిరీస్ సమయంలో బంగారం ధర గ్రాముకు 5,091 రూపాయలుగా ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి కస్టమర్ల నుంచి మంచి స్పందన వచ్చింది. ఫిజికల్ గోల్డ్ డిమాండ్‌ను తగ్గించాలనే ఉద్దేశ్యంతో మొదటగా ప్రభుత్వ గోల్డ్ బాండ్ పథకాన్ని నవంబర్ 2015లో దేశంలో ప్రవేశపెట్టింది. దీని కింద ఒక వ్యక్తి ఆర్థిక సంవత్సరంలో గరిష్ఠంగా 500 గ్రాముల బంగారు బాండ్లను కొనుగోలు చేయవచ్చు. కొనుగోలుదారులు కేవలం ఒక్క గ్రాము నుంచి తమ పెట్టుబడులను ప్రారంభించవచ్చు. ఈ బంగారు బాండ్ కోసం ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసి డిజిటల్ మార్గంలో చెల్లించే పెట్టుబడిదారులు కూడా తగ్గింపు పొందుతారు. దీనివల్ల గ్రాముకు రూ.50 తగ్గింపు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంకు నిర్ణయించింది. దీని వల్ల ఆన్‌లైన్‌లో కొనుగోలు చేయడం లాభదాయకమని చెప్పుకోవాలి.



## మిరే అసెట్ ఎంఎఫ్ నుంచి రెండు కొత్త ఫండ్స్


**ముంబై, ఆగస్టు 17:** మిరే అసెట్ మ్యూచువల్ ఫండ్, భారతదేశంలో అత్యంత వేగంగా ఎదుగుతున్న ఫండ్ సంస్థల్లో ఒకటి, తమ రెండు కొత్త ఫండ్స్ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. అవి మిరే అసెట్ గ్లోబల్ ఎలక్ట్రిక్ అండ్ అటానమస్ వెహికిల్స్ ఇటిఎఫ్సి ఫండ్ ఆఫ్ ఫండ్ మరియు మిరే అసెట్ గ్లోబల్ ఎక్స్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ టెక్నాలజీ ఇటిఎఫ్ ఫండ్ ఆఫ్ ఫండ్. భారతదేశంలోని మ్యూచువల్ ఫండ్ పరిశ్రమలో భవిష్యత్తు సాంకేతికతతో ప్రమేయం ఉన్న కంపెనీల ఆధారితమైన ఇటువంటి ఫండ్స్‌ను ప్రారభించడం ఇదే మొదటి సారి. మిరే అసెట్ గ్లోబల్ ఎలక్ట్రిక్ అండ్ అటానమస్ వెహికిల్స్ ఇటిఎఫ్సి ఫండ్




అండ్ ఫండ్ వివిధ భౌగోళిక ప్రదేశాల్లో ఎలక్ట్రిక్ మరియు అటానమస్ వాహనాలను, వాటికి సంబంధించిన సాంకేతికత, విడిభాగాలు, మెటీరియల్స్ అభివృద్ధి కోసం పనిచేసే కంపెనీల ఆధారితమైన విదేశీ ఇటిఎఫ్‌లలో మదుపు చేస్తుంది. మిరే అసెట్ గ్లోబల్ ఎక్స్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ టెక్నాలజీ ఇటిఎఫ్ ఫండ్ అండ్ ఫండ్ గ్లోబల్ ఎక్స్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ టెక్నాలజీ ఇటిఎఫ్ యూనిట్లలో మదుపు చేస్తుంది. కనీస మొత్తం ఐదువేలుగా మదుపుచేయాల్సి ఉంటుంది. తర్వాత రూ.1తో పెంచుకోవచ్చు. ఈ రెండు వైవిధ్యభరితమైన పోర్టుఫోలియోతో సంబంధిత ఫండ్స్‌లోని విద్యుత్, మరియు ఆటానమస్ వాహణాలు, కృత్రిమ మేధ టెక్నాలజీల్లో వివిధ దేశాలకు, పర్యావరణ వ్యవస్థకు చెందిన కంపెనీలపై అవగాహాతో మదుపుచేస్తుందని సంస్థ మేనేజర్ సిద్ధార్థ్ శ్రీవాస్తవ వెల్లడించారు. గడచిన ఏడేళ్లలో 20.4శాతం రాబడిని ఎఐక్యూ సూచి అందించిందని సిద్ధార్థ్ వెల్లడించారు.

## గూగుల్ ఉద్యోగులకు షాక్ !

**వాషింగ్టన్, ఆగస్టు 17:** ఆర్థిక మాంద్యం ప్రపంచ దేశాల్ని ఆందోళనకు గురి చేస్తుంది. దీంతో అన్నీ రంగాలకు చెందిన జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఖర్చుల్ని తగ్గించుకుంటున్నాయి. నియామకాల్ని నిలిపివేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రముఖ టెక్ దిగ్గజం గూగుల్ కూడా భారీ ఎత్తున ఉద్యోగుల్ని తొలిగించనున్నట్లు తాజా పరిణామాలు చెబుతున్నాయి. గూగుల్ ఇటీవల రెండవ త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. ఆదాయాలు, రాబడుల పరంగా అంచనాల కంటే బలహీనంగా ఉండడంపై గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉద్యోగుల పనితీరును ప్రశ్నించారు. ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్నా, వారిలో పనిచేసేది కొంతమందేనంటూ టాప్ ఎగ్జిక్యూటివ్‌లతో జరిగిన ఇంటర్నల్ మీటింగ్‌లో పిచాయ్ అన్నట్లు తెలుస్తోంది. పిచాయ్ వ్యాఖ్యలతో గూగుల్ త్వరలో ఉద్యోగుల్ని తొలగించనుంది అంటూ పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. ఈ తరుణంలో ఉద్యోగుల్ని తొలగించేందుకు గూగుల్ సిద్ధమైంది. వచ్చే వార్షిక ఫలితాల విడుదల సమయానికి ఉద్యోగుల సేల్స్, ప్రొడక్టివిటీ విభాగాల్లో పర్‌పార్మెన్స్ బాగుంటే సరేసరి. లేదంటే వేటు తప్పదని గూగుల్ క్లౌడ్ సేల్స్ విభాగానికి చెందిన ఉద్యోగులతో తెలిపారు. ది న్యూయార్క్ పోస్ట్ కూడా గూగుల్ ఉద్యోగాల నియామకాన్ని నిలిపివేయడం, అదే సమయంలో తొలగింపుపై ఉద్యోగులు ఆందోళక వ్యక్తం చేస్తున్నారని తెలిపింది.





## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 105 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 127 |
| విత్ స్కిన్ | (with skin) | 184 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 210 |

## చక్కెర సంస్థపై ఎస్‌బిఐ దివాలా పిటిషన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** దేశీయంగా అతి పెద్ద చక్కెర, ఇథనాల్ తయారీ సంస్థ బజాజ్ హిందుస్థాన్ షుగర్‌పై దివాలా చట్టం కింద చర్యలు తీసుకోవాలంటూ ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎస్‌బిఐ పిటీషన్ వేసింది. నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ అలహాబాద్ బెంచ్‌లో ఈ మేరకు అభ్యర్థన దాఖలు చేసింది. ఈ ఆర్థిక సంవత్సరం జూన్ త్రైమాసికంలో రుణ వాయిదా, కూపన్ రేటు వడ్డీ చెల్లింపుల్లో జాప్యం చేయడంతో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం కంపెనీ ఖాతాను మొండి పద్దు కింద వర్గీకరించినట్లు ఎస్‌బిఐ పేర్కొంది. కంపెనీ గత ఆర్థిక సంవత్సరంలో 5,607 కోట్ల రూపాయల టర్నోవర్‌పై 268 కోట్ల రూపాయల నికర నష్టం ప్రకటించింది. బజాజ్ హిందుస్థాన్ షుగర్‌కు ఉత్తరప్రదేశ్‌లో 14 ప్లాంట్లు ఉన్నాయి.




## స్టాక్ సూచీలకు కొనుగోళ్ల మద్దతు!

### లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, ఆగస్టు 17:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు తగ్గడంతో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపారు. దీంతో వరుసగా నాలుగో రోజూ లాభపడ్డాయి. విదేశీ ఇన్వెస్టర్లు కూడా కొనుగోళ్లకు దిగడం మార్కెట్లలో కొనుగోళ్ల సందడి నెలకొంది. దీంతో సెన్సెక్స్, నిఫ్టీలు ఫుల్ జోష్‌లో ఉన్నాయి. బుధవారం ట్రేడింగ్ ప్రారంభంలో సెన్సెక్స్ 59,938 పాయింట్ల వద్ద ప్రారంభమై ఇంట్రాడేలో 60,323 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి 417.92 పాయింట్లు పెరిగి 60,260.13 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 119 పాయింట్లు పెరిగి 17,944.25 పాయింట్ల వద్ద స్థిరపడింది. బజాజ్



ఫిన్‌సర్వ్, భారతీ ఎయిర్ టెల్, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టపోయాయి.

## ఫుల్‌బాల్ క్లబ్‌పై ఎలాన్ మస్క్ ఫోకస్

**వాషింగ్టన్, ఆగస్టు 17:** సోషల్ మీడియా దిగ్గజం ట్విట్టర్‌ను కొనుగోలు చేయాలన్న డీల్ నుంచి అర్థాంతంగా వైదొలగి న్యాయ పోరాటంలో చిక్కుకున్న ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఇప్పుడు ఇంగ్లిష్ ఫుల్ బాల్ క్లబ్ మాంచెస్టర్ యునైటెడ్ జట్టుపై కన్నేశారు. ఈ ప్రముఖ ఫుట్ బాల్ క్లబ్‌ను కొనుగోలు చేయాలని చూస్తున్నారు. ఈ విషయాన్ని ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. 'నిజం చెప్పాలంటే నేను రిపబ్లికన్ పార్టీ ఎడమ భాగాన్ని, డెమెక్రాటిక్ పార్టీ కుడి భాగాన్ని సపోర్ట్ చేస్తా' అని ట్వీట్ చేసిన ఎలాన్ మస్క్ ఆ వెంటనే 'నేను మాంచెస్టర్ యునైటెడ్‌ను కూడా కొంటున్నా. మీ అందరికీ స్వాగతం' అని మరో ట్వీట్ చేశారు. అయితే ఇలాంటి ట్వీట్ల విషయంలో మస్క్ వైఖరి ఏమిటో స్పష్టంగా తెలియనప్పటికీ, ఈ వార్త ఫుల్‌బాల్ వర్గాల్లో సర్వత్రా ఆసక్తి రేకెత్తించింది. ప్రస్తుతం అమెరికాకు చెందిన గ్లేజర్ కుటుంబం ఆధ్వర్యంలో ఉన్న మాంచెస్టర్ క్లబ్ కొన్నేళ్లుగా నిరాశపరుస్తోంది. దాంతో క్లబ్ బాధ్యతలు గ్లేజర్ నుంచి మరొకరు తీసుకోవాలని మాంచెస్టర్ అభిమానులు కోరుకుంటున్నారు. క్లబ్‌ను మస్క్ కొనుగోలు చేయాలని కొందరు బావిస్తున్నారు. అయితే ట్విట్టర్ కొనుగోలు నిర్ణయం నుంచి అర్థాంతరంగా తప్పుకున్న నేపథ్యంలో టెస్లా అధినేత ఎలాన్‌మస్క్ మాంచెస్టర్ క్లబ్ విషయంలో కూడా అదే చేస్తారని, అందుకే మస్క్ ట్వీట్లను అంత సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదని మరికొందరు అంటున్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14